

సూర్య
నేటి దినపత్రిక



visit us @ http://epaper.suryaa.com
www.suryaa.com
సంపుటి 12 | సంచిక 73
శుక్రవారం | 11 జనవరి 2019 | హైదరాబాద్ | పేజీలు 12+16+16 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, శుక్ల పక్ష తిథి : పంచమి మ.3.59 నక్షత్రం. పూర్వాభాద్ర తె.5.23 వర్జ్యం ఉ.10.07 నుంచి 11.51 వరకు
రాహుకాలం: ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు తిరిగి మ.12.44 నుంచి 1.12 వరకు, సూర్యోదయం : ఉ.6.37 గం; సూర్యాస్తమయం: సా.5.45

అలోక్ వర్మకు ఉద్వాసన


6లో

ఫైర్ సర్వీసెస్ డీజీగా నియామకం

• సిబిఐ డైరెక్టర్ అలోక్ వర్మకు ఎదురుదెబ్బ • ఆయనపై ఆరోపణలను సమర్థించిన సెలెక్షన్ కమిటీ • 24 గంటల్లో రెండు సార్లు సమావేశమైన కమిటీ • నాగేశ్వరరావుకు తాత్కాలికంగా చీఫ్ బాధ్యతలు • పలు బదలీలను రద్దు చేసిన సీబీఐ డైరెక్టర్ అలోక్ వర్మ • కీలక నిర్ణయాలు తీసుకున్న అలోక్ వర్మ

8 వరకూ హిందీ తప్పనిసరి


6లో

కస్తూరి రంగన్ కమిటీ సిఫార్సు


• నూతన విద్యా విధానం • పలు కీలక సిఫార్సులు చేసిన 9 మంది నిపుణుల కమిటీ • ప్రాంతీయ భాషతో పాటు ఇంగ్లీష్, హిందీ చదవాల్సిందే • రాష్ట్రాలు ఈ నిర్ణయాన్ని అమలు చేయక తప్పదు • మిగతా సబ్జెక్టులకు ఏకరూప సిలబస్ • ఏపీ సహా తమిళనాడు, కర్నాటక, తెలంగాణ తదితరాల్లో తప్పనిసరి కాని హిందీ



సుప్రీం కోర్టులోనైనా న్యాయం జరగాలి. న్యాయవ్యవస్థ పట్ల ప్రజలకు గౌరవం పెరగాలి. గత 71ఏళ్లుగా 80 శాతం పదవులను అనుభవించింది అగ్రవర్ణాలే. సుప్రీం కోర్టులో బీసీలకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం.
– బీసీ నేత ఆర్.కృష్ణయ్య



కేంద్రం దుర్మార్గంగా వ్యవహరించింది. దేశంలో అత్యధిక జనాభా గల బీసీలకు అన్యాయం చేశారు. వచ్చే ఎన్నికలల్లో లబ్ధిపొందేందుకే ఈబీసీలకు రిజర్వేషన్లు. మోడీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తప్పదు.
– కాంగ్రెస్ సీనియర్ నేత. విహెచ్



ఈబీసీలకు 10శాతం రిజర్వేషన్ల వల్ల అగ్రవర్ణ పేదలకు న్యాయం జరుగుతుంది. ప్రధాని నరేంద్రమోడీ అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నారు. బీసీల అభివృద్ధికి బీజేపీ వ్యతిరేకం కాదు.
– బీజేపీ నేత కే.లక్ష్మణ్

తారల మధ్య తళుక్కుమన్న మోడీ


6లో

10% కోటాపై సుప్రీంలో పిటిషన్

కోర్టును ఆశ్రయించిన యూత్ ఫర్ ఈక్విటీ సంస్థ



• ఈబీసీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో పిల్ దాఖలు • రాజ్యాంగ విరుద్ధమంటూ పిటిషన్ దాఖలు • కేంద్రప్రభుత్వ నిర్ణయంపై భగ్గుమంటున్న బీసీ సంఘాలు • గత 71ఏళ్లుగా 80శాతం పదవులను అనుభవిస్తోంది అగ్రవర్ణాలే • దేశజనాభాలో 56శాతం జనాభా బీసీలు • చట్ట సభలలో 14శాతం దాటని ప్రాతినిధ్యం • విద్యా, ఉద్యోగ రంగాలల్లోనూ అన్యాయమే • ఒకే రోజు ఈబీసీ బిల్లు పాస్ చేయడం కుట్రే • సామాజిక వివక్షకు గురవుతున్న కులాలకు సామాజిక హోదా పెంచాలన్నదే రిజర్వేషన్ల లక్ష్యం • రాజకీయ నేతల చేతుల్లో గురితప్పుతున్న వైనం • ఓట్ల కోసమే విలువలకు తిలోదకాలిచ్చి వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న నేతలు • దేశవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమవుతున్న బీసీలు • పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ • జనాభా ప్రకారం చట్ట సభలలో రిజర్వేషన్లు పెంచాలి • నేడు బషీర్‌బాగ్‌లో 112 బీసీ కులాల సమావేశం • భవిష్యత్ కార్యాచరణ వెల్లడిస్తామన్న బీసీ నేతలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఈబీసీలకు రిజర్వేషన్ల బిల్లుపై సుప్రీం కోర్టులో పిల్ దాఖలైంది. ఈబీసీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన రాజ్యాంగ సవరణను సవాల్ చేస్తూ యూత్ ఫర్ ఈక్విటీ సంస్థ ఈ పిల్ ను దాఖలు చేసింది. ఈ బిల్లు ద్వారా దేశంలో రిజర్వేషన్లు 50 శాతం దాటాయని, ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆ పిటిషన్ లో పేర్కొంది. కాగా, ఈబీసీలకు పది శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఉద్దేశించిన 124వ రాజ్యాంగ సవరణ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభలూ ఆమోదం తెలిపాయి. ఈబీసీ రిజర్వేషన్ వల్ల బ్రాహ్మణులు, వైశ్య, కమ్మ, కావు, రెడ్డి, క్షత్రియ, రాజ్ పుత్‌లు, జాట్స్, మరాఠాలు, భూమిహార్ వంటి సామాజిక వర్గాల పేద

మిగతా 6లో

హైదరాబాద్ మెట్రో రెండో దశ

శంషాబాద్ టు రాయదుర్గం ఓకే

• సర్కారుకు డీపీఆర్ అందజేసిన ఢిల్లీ మెట్రో
• ప్రాజెక్టుకు ఏయిర్ ఎక్స్‌వే పేరు
• మొత్తం 31 కిలోమీటర్లకు అనుమతులు


6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

సీఎల్పీ రేసులో భట్టి X శ్రీధర్‌బాబు

• అతి త్వరలో శాసనసభాపక్ష నేత ఎంపిక
• ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పర్యవేక్షణ





హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: శాసనసభ కాంగ్రెస్ పక్ష నేత పదవికి ముఖ్యంగా ఇద్దరు నేతల మధ్య పోటీ నెలకొంది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పార్టీ ఘోరంగా ఓడిపోయి, ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కించుకుంది. ఫలితాలు వచ్చి దాదాపు నెలరోజులకు పైగా అవుతున్న ఇప్పటి వరకు సీఎల్పీ భేటీ

మిగతా 6లో

18న కేబినెట్ విస్తరణ?







• మంత్రివర్గ కూర్పుపై కేసీఆర్ దృష్టి • ముందుగా 10 మందికి ఛాన్స్ • పలువురు పాత మంత్రులకు లభించనున్న మరో అవకాశం • కేటీఆర్, హరీశ్‌రావు మంత్రివర్గంలోకి • తలసానికి కూడా చాన్స్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రెండోసారి అధికారం చేపట్టిన గులాబిదళపతి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గత నెలరోజులుగా ఒక్క మంత్రితో పాలన కొనసాగించారు. రాష్ట్ర శాసనసభ సమావేశాలు ఈనెల 17 నుంచి జరుగుతున్న నేపథ్యంలో మంత్రివర్గాన్ని విస్తరించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈనెల 18న ఉదయం ఇందుకుగాను ముహూర్తం కూడా ఖరారైనట్లు టీఆర్ఎస్‌వర్గాలు పేర్కొంటున్నాయి. 17న ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించన వెంటనే కూడా కేబినెట్ విస్తరణ ఉండొచ్చన వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే హోంమంత్రిగా మహ మూద్‌అలీని నియమించారు. అయితే కేబినెట్‌లో ఇంకా 16మందికి మాత్రమే అవకాశం ఉంది. అయితే మంత్రి పదవులకోసం పార్టీలోని సీనియర్ నేతలు, రెండోసారి ఎన్నికైన ఎమ్మెల్యేలు కూడా ఎదురుచూస్తున్నారు. పోటీ తీవ్రతను గమనించిన ముఖ్యమంత్రి కేసీఆర్ పార్లమెంట్ కార్యదర్శులను నియమించాలని నిర్ణయించారు. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి పకడ్బందీగా, న్యాయస్థానంలో ఎలాంటి అవరోధాలు కలుగకుండా ఉండేందుకు వీలుగా పార్లమెంట్ కార్యదర్శుల నియామకం చేపట్టాలని ఇందుకుగాను నిబంధనలు పరిశీలించాలని ఇప్పటికే న్యాయశాఖను ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే ఈనెల 18న ఉదయం కేబినెట్ విస్తరణలో 10మందికి ఛాన్స్ లభిస్తుందన్న సమాచారం. ఇందులో ముఖ్యంగా గతంలో డిప్యూటీ స్పీకర్‌గా చేసిన కడియం శ్రీహరి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, వనపర్తి ఎమ్మెల్యే నిరంజన్‌రెడ్డి, మహిళా ఎమ్మెల్యే రేఖానాయక్, జగదీశ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్

మిగతా 6లో



అంత ఇంతే!



నీకిది చాలు...

సామాన్యుడిలా వెంకన్న దర్శనం

• జగన్‌కు చూసేందుకు తరలివచ్చిన జనం • కిక్కిరిసిన రేణిగుంట స్టేషన్ • అలిపిరి పాదాల మండపం నుంచి కాలినడక • సామాన్యుడిలా కాలినడకతో తిరుమల చేరుకున్న జగన్ • దారిపొడుగునా భక్తులకు అభివాదం చేస్తూ సామాన్య భక్తుడిలా ముందుకుసాగిన జగన్ • శ్రీవారి దర్శనం పట్టువస్త్రాలు ధరించిన జగన్ • శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి ఆశీస్సులు • నేడు పులివెందులకు జగన్



తిరుపతి, సూర్యబ్యూరో: వైఎస్ జగన్ గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో రేణిగుంట చేరుకున్నారు. దురంతో ఎక్స్‌ప్రెస్ రైలులో ఇక్కడికి వచ్చిన జగన్‌కు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. తమ అభిమాన నాయకుడిని చూసేందుకు తరలివచ్చిన జనంతో రేణిగుంట రైల్వే స్టేషన్ కిక్కిరిసింది. వారందరికీ అభివాదం చేస్తూ ఆయన ముందుకు సాగారు. జై జగన్ నినాదాలతో రైల్వే స్టేషన్ ప్రాంగణం మార్మోగింది. సీఎం జగన్ అంటూ రైల్వేస్టేషన్‌లో ఉన్న వారితో పాటు, రైలులో ఉన్న ప్రయాణికులు నినదించడం విశేషం. సుదీర్ఘమైన ప్రజాసంకల్పయాత్రను పూర్తిచేసి చరిత్ర సృష్టించిన ఏపీ ప్రతిపక్ష నేత, వై సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ గురువారం ఉదయం తిరుపతికి చేరుకున్న సంగతి తెలిసిందే. పద్మావతి

మిగతా 6లో

అయోధ్య కేసు విచారణ తప్పుకున్న జస్టిస్ లలిత్

• 29కి విచారణ వాయిదా
• ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో జస్టిస్ లలిత్ • గతంలో న్యాయవాదిగా కేసు వాదనల్లో లలిత్
• ప్రస్తుత న్యాయవాదుల అభ్యంతరం


6లో


3లో

గురువారం ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన గవర్నర్ నరసింహన్

జగన్ పాదయాత్ర విజయవంతమైంది

అమరావతి,సూర్యబ్యూరో: జగన్ పాదయాత్ర విజయవంతమైందని ప్రముఖ రాజకీయవేత్త, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు.గురువారం ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పాదయాత్రతో జగన్ కు ఎక్కువ మైలేజ్ వచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబులు చేసిన పాదయాత్రల కన్నా జగన్ ప్రజా సంకల్పయాత్రకు ప్రజల్లో ఎక్కువ స్పందన వచ్చిందని అభిప్రాయపడ్డారు. 2014లో మోదీ, పవన్ ప్రభావాలు చంద్రబాబుకు బాగా కలిసొచ్చాయని అన్నారు. ఏపీకి ప్రత్యేక ప్యాకేజ్ కు చంద్రబాబు ఒప్పుకుంటారని అనుకోలేదని, ప్యాకేజ్ ఇచ్చినందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి అభినందించారని, ఇప్పుడేమో, ప్రత్యేక హోదా ఇవ్వాలని అడుగుతున్నారని విమర్శించారు. చంద్రబాబు తానేమీ చేయలేని చోట మోదీని విలన్ గా చూపించడంలో సక్సెస్ అయ్యారని ఎద్దేవా చేశారు. జగన్ పై విమర్శలు చేసేందుకు చంద్రబాబు వద్ద ఉన్న ఒకే ఒక్క ఆయుధం ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణల కేసులు, కోర్టు చుట్టూ తిరగడమేనని ప్రముఖ రాజకీయవేత్త ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. జగన్ ప్రతి శుక్రవారం కోర్టుకెళుతున్నారని చంద్రబాబు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఏదేమైనప్పటికీ, జగన్ పై ఉన్న అవినీతి ఆరోపణల కేసులు, కోర్టు చుట్టూ తిరగడం వంటివన్నీకూడా ఆయనకు మైనస్ పాయింట్లేనని అన్నారు. అయితే, జగన్ పై ఆరోపించిన అవినీతి కేసుల్లో సత్తా లేదని, ఈ ఆరోపణలన్నీ చాలా పేలవమైనవని, మన దేశంలో క్విడ్ ప్రో కోకు సంబంధించి నిలబడ్డ కేసులు లేవని అన్నారు. జగన్ ఫలానా వ్యక్తితో, ఐఏఎస్ అధికారితో మాట్లాడారన్న విషయాలను ఛార్జిషీట్ లో ఎక్కడా పెట్టలేదని, తన ఉద్దేశంలో అయితే ఈ కేసులేవీ నిలబడేవి కాదని అన్నారు.



పంచాయతీల
ఏకగ్రీవాలపై టీఆర్ఎస్ నేతల దృష్టి

- రంగంలోకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కీలక నేతలు
- తమ, తమ గ్రామాలను ఏకగ్రీవం చేసేందుకు యత్నం
- పంచాయతీలను ఏకగ్రీవం చేసుకోవాలని కేటీఆర్ పిలుపు
- ప్రభుత్వం నజరానాతో పాటు ఎమ్మెల్యే, ఎంపీలు నిధులిచ్చే ఛాన్స్
- ఏకగ్రీవానికి మొగ్గు చూపుతున్న చిన్న పంచాయతీల ప్రజలు
- మేజర్ పంచాయతీలను కైవసం చేసుకునేందుకు ప్రధాన పార్టీలు పోటీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః పంచాయతీ ఎన్నికల తొలివిడుత నామినేషన్ ప్రక్రియ నేటితో ముగిసింది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే పంచాయితీలను ఏకగ్రీవం చేసేందుకు అధికారపార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు. పంచాయితీలను ఏకగ్రీవం చేసే లా చర్యలు తీసుకోవాలంటూ టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీరామారావు పిలుపునివడంతో, పార్టీలోని కీలకనేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ, తమ గ్రామాలను ఏకగ్రీవం చేయడంపై దృష్టిసారించారు. ఏకగ్రీవ పంచాయతీల కు ప్రభుత్వం ప్రోత్సాహం పెంచనుండడంతో పాటు, ఎంపీ, ఎమ్మెల్యేలు తమ నిధుల నుంచి నజరానాలు ఇస్తామని ప్రకటించడంతో పలు గ్రామాలు ఏకగ్రీవమయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

గతంలో కంటే ఈసారి రెట్టింపు నిధులు

గ్రామపంచాయతీలకు గతంలో ఏకగ్రీవంగా ఎన్నుకునేంటే రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ.5లక్షల ప్రోత్సాహక నిధులు ఇవ్వగా, ఈసారి మాత్రం ఆ సొమ్ము రెట్టింపు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. చిన్న పంచాయతీలకు రూ.10లక్షలు, మేజర్ పంచాయతీలకు రూ.15లక్షల ప్రోత్సాహకాన్ని అందజేయాలని భావిస్తోంది. ఏకగ్రీవ పంచాయతీలకు ఇచ్చే ప్రోత్సాహకంపై ఇంకా ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడకపోయినప్పటికీ, ప్రభుత్వం రూ.10లక్షలు ఇస్తుందని మాజీ మంత్రి, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. స్థానిక అధికారులు ప్రభుత్వం రూ.10లక్షలు ఇస్తుందని చెబుతున్నారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఇటీవల భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌ను కలిసి ఏకగ్రీవ పంచాయతీలకు ఆయన నిధుల నుంచి రూ.10 లక్షలు ఇవ్వాలని కోరగా 1500ఓట్లు పైబడిన గ్రామపంచాయతీలు ఏకగ్రీవమైతే తన నిధుల నుంచి రూ.10లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 1500 ఓట్ల పైబడిన గ్రామపంచాయతీలను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే తన నిధుల నుంచి రూ.10 లక్షలు, 1500 ఓట్లలోపు ఉన్న గ్రామపంచాయతీలకు రూ.5లక్షలు ఇస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ప్రకటించారు. ప్రభుత్వం, ఎంపీ, ఎమ్మెల్యే ఇచ్చే నిధులకు తో డు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే సర్పంచ్‌కు ఎన్నికల ఖర్చు తప్పుతున్నందున ఆయన అంతో ఇంతో ఇస్తే సుమారు రూ.35,40లక్షలు అవుతాయని, ఆ నిధులతో రాజకీయాలక తీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని పలు గ్రామాల ప్రజలు భావిస్తున్నారు. పంచాయతీ ఎన్నికలు ఖర్చుతో కూడుకున్నవే అయినందున రిజర్వుడ్, తక్కువ ఓట్లు ఉన్న గ్రామపంచాయతీలను ఏకగ్రీవానికి పలుచోట్ల నాయకులు కసరత్తు చేస్తున్నారు. దీంతో ఏకగ్రీవానికి పలు చిన్న పంచాయితీల ప్రజలు ఆసక్తి ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది.

గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సందడి

గ్రామాల్లో పంచాయతీ సందడి నెలకొంది. రిజర్వేషన్‌కు అనుకూలంగా పంచాయతీ బరిలోకి తమ పార్టీ నాయకులను దింపేందుకు ఓవైపు టీఆర్ఎస్ నాయకులు సిద్ధమవుతూనే మరోవైపు వీలైనన్ని ఎక్కువ పంచాయతీలను ఏకగ్రీవానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. పంచాయితీ ఎన్నికలు రాజకీయాలకతీతంగా జరగనుండడంతో, పార్టీల గుర్తు లు ఉండకపోవడంతో ఓటర్లు ఒకింత గందరగోళానికి గురయ్యే అవకాశాలున్నాయని భావిస్తున్న టీఆర్ఎస్‌నేతలు, తమ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థుల గుర్తులను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నిర్ణయించింది.

మేజర్ పంచాయితీల్లో ఖర్చు అధికమే

మేజర్ పంచాయతీల ఏకగ్రీవానికి రాజకీయపార్టీల నేతలు సుముఖంగా కనిపించడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. మేజర్ పంచాయితీల్లో ప్రధాన రాజకీయపార్టీలన్నీ తాము బలపర్చే అభ్యర్థులను బరిలోకి దించేందుకు ఆసక్తిని ప్రదర్శిస్తున్నాయి. మేజర్ పంచాయితీల్లో పాగా వేయడం ద్వారా, రాజకీయంగా తమ ఉనికిని చాటుకోవచ్చునని భావిస్తున్నాయి. దీంతో పంచాయితీ ఎన్నికల్లో కూడా అభ్యర్థులకు ఖర్చు తడిసి మోపెడయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకొక్క అభ్యర్థి కోటి నుంచి రెండు కోట్ల వరకు ఖర్చు చేసే అవకాశాలు లేకపోలేదని మేజర్ పంచాయితీల్లోని స్థానిక నేతలు అంచనా వేస్తున్నారు. చిన్న పంచాయతీల్లో రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఖర్చు చేసేందుకు అభ్యర్థులుగా బరిలోకి దిగాలనుకుంటున్న వారు సన్నద్ధమవుతున్నారు.

వృద్ధ దంపతుల సేవాదృక్పథం అభినందనీయం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలో నిర్మించిన మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి, జానకమ్మ వానప్రస్థాశ్రమాన్ని ప్రభుత్వానికి డొనేట్ చేసేందుకు ఆశ్రమ నిర్మాతలు మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి,జానకమ్మ దంపతులు ముందుకు వచ్చారు. ఈ మేరకు తెలంగాణ భవన్లో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి రామారావు ని కలిసి పూర్తి వివరాలు అందజేశారు. ఎకరంన్నర భూమిలో దాదాపు ఆరు వేల చదరపు అడుగుల భవనాన్ని సొంత ఖర్చులతో నిర్మించామని, అనారోగ్యం రీత్యా భవనంతో పాటు పూర్తి ఆశ్రమాన్ని ప్రభుత్వానికి విరాళం ఇవ్వడం ద్వారా వృద్ధులకు సేవలు కొనసాగేలా చూడాలని వారు, కేటీఆర్ ని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి యాదాద్రి జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్ తో మాట్లాడతారని, మీరు ప్రారంభించిన ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగించేలా ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందేలా చూస్తామని వృద్ధ దంపతులకు కేటీఆర్ హామీ ఇచ్చారు.

ఈ మేరకు జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్ తో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా దంపతుల సేవా ధృక్పథాన్ని, దాతృత్వాన్ని కేటీఆర్ కొనియాడారు.

నేడు పులివెందులకు వైఎస్ జగన్ రాక



కడప,సూర్యబ్యూరో: వైసీపీ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రను ముగించుకుని శుక్రవారం పులివెందులకు చేరుకుంటారని కడప మాజీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం తిరుమలలో శ్రీవారినిదర్శించుకున్నఅనంతరంఅక్కడేబసచేసి..శుక్రవారంతిరుమలనుంచిప ులివెందులకుబయలదేరుతారన్నారు.11న కడప పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలునిర్వహిస్తారన్నారు. అనంతరం పులివెందులకు చేరుకుని స్థానిక సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తారన్నారు. తర్వాత ఇడుపులపాయకు చేరుకుని తన తండ్రి, వైఎస్సార్ ఘాట్ వద్ద ఘన నివాళులర్పిస్తారన్నారు. 12, 13 తేదీల్లో భాకరాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో పార్టీ నేతలకు, కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.

హెచ్‌ఎండీఏ కమిషనర్ మరో జనార్ధన్‌రెడ్డికి అరుదైన గౌరవం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః హెచ్‌ఎండీఏ కమిషనర్ డాక్టర్ బి. జనార్దన్ రెడ్డికి మరో అరుదైన గౌరవం దక్కింది. ఇప్పటికే ప్రధానమంత్రి ఎక్సలెన్స్ అవార్డు ను అందుకున్న జనార్దన్‌రెడ్డి మరో అరుదైన గౌరవాన్ని దక్కించుకుంటున్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ నోబెల్ బహుమతి గ్రహీతలతో జనార్దన్‌రెడ్డి సమావేశమవ్వనున్నారు. ఈ నెల 14 నుంచి 18 వరకు అమెరికా నార్త్ కరోలినాలోని డ్యూక్ వర్సిటీలో జరిగే సదస్సుకు దేశ వ్యాప్తంగా ఎంపికైన ఐఏఎస్ అధికారుల బృందంలో హెచ్‌ఎండీఏ కమిషనర్ జనార్దన్‌రెడ్డి ఉన్నారు. జనార్దన్‌రెడ్డి చేపట్టిన పలు కార్యక్రమాలపై కేంద్ర ప్రభు త్వం ప్రశంసించి ప్రధానమంత్రి ఎక్సలెన్సీ అవార్డు అందించిన విషయం విదితమే.

ఇన్‌చార్జి కమిషనర్‌గా చిరంజీవులు: నోబెల్ బహుమతి గ్రహీతలతో ఐదు రోజుల పాటు జరిగే సమావేశాలకు హెచ్‌ఎండీఏ కమిషనర్ డాక్టర్ బి.జనార్దన్‌రెడ్డి ఈ నెల 14 నుంచి 19 వరకు అమెరికాకు వెళ్తున్నారు. ఈ ఆరు రోజులు హెచ్‌ఎండీఏ ఇన్‌చార్జి కమిషనర్‌గా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ టి.చిరంజీవులుకు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఏ విమర్శ చేసినా ఆదర్శవంతమైన భాషనే ఉపయోగించా



- జగన్ భాష బాగోలేదు
- మార్పు కోసమే నేను జనసేనను స్థాపించా
- ఆధిపత్యం కోసం కాకుండా మార్పుల కోసం జనసైనికులు పనిచేయాలి
- ఏపీకి దిశా నిర్దేశం చేసేందుకు మూడో పక్షంగా జనసేనను స్థాపించా
- యువతను రాజకీయ శక్తిగా మార్చే బాధ్యత తీసుకుంటా
- ప్రజారాజ్యం కంటే ముందు కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టాను జనసేన అధినేత పవన్ కల్యాణ్
- జనసేన అధినేత కడప జిల్లా నేతలతో సమీక్ష

అమరావతి,సూర్యబ్యూరో: ప్రతిపక్ష నేత జగన్ తీరును జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ తప్పుపట్టారు. జగన్‌లా చంపేయండి, చింపేయండని తానెప్పుడూ మాట్లాడలేదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు.నేను ఏ విమర్శ చేసినా ఆదర్శవంతమైన భాషనే ఉపయోగించానని స్పష్టం చేశారు. కడప జిల్లా నేతలతో పవన్ కళ్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏపీకి దిశానిర్దేశం చేసేందుకే మూడో పక్షంగా జనసేనను స్థాపించానని వివరించారు చేయాలని పిలుపునిచ్చారు. యువతను రాజకీయ శక్తిగామార్చేబాధ్యతతీసుకుంటాననివెల్లడించారు.ఐడియాలజీ,ప్రాక్టికాలిటీతోవ ముందుకెళ్తానని ప్రకటించారు.ప్రజారాజ్యం పార్టీ కంటే ముందే కామన్‌మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టినట్లు తెలిపారు. 2003లోనే రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నానని వెల్లడించారు. కానీ రాజకీయాలు తనకు వ్యాపారం కాదని పేర్కొన్నారు. అధికారం కోసం చూసేవారికి ప్రజాసంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉండదని వ్యాఖ్యానించారు. తెలుగు రాష్ట్రాల్లో డబ్బు ప్రభావిత రాజకీయాలు పెరిగాయన్నారు. ఏపీకి మేలు జరుగుతుందనే మోదీని సపోర్ట్ చేశానని వివరించారు. మార్పు కోసమే తాను జనసేనను స్థాపించానని పవన్ చెప్పారు. పీఆర్పీ కంటే ముందే కామన్‌మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ పెట్టానని, 2003లోనే రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. అధికారం కోసం చూసేవారికి ప్రజాసంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉండదని విమర్శించారు. రాజకీయాలు తనకు వ్యాపారం కాదన్నారు. తెలుగు రాష్ట్రాల్లో డబ్బు ప్రభావిత రాజకీయాలు పెరిగాయని, ఏపీకి మేలు జరుగుతుందనే ప్రధాని మోదీని సపోర్ట్ చేశానని పవన్ చెప్పారు. టీడీపీ, వైసీపీ తమ స్వార్థం కోసం రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మండిపడ్డారు. సీఎం చంద్రబాబు, ప్రతిపక్ష నేత జగన్‌కు అధికారం కోసం ఆరాటమే తప్ప ప్రజాసంక్షేమం పట్టదని విమర్శించారు. తన విమర్శలు సిద్ధాంతపరమైనవే కానీ వ్యక్తిగతంగా కాదని స్పష్టంచేశారు. సంక్రాంతి పండుగ తర్వాత జనసేన సంస్థాగత కమిటీల ఏర్పాటు ఉంటుందని తెలిపారు. జనసేనకు యువత, మహిళలే ప్రధాన బలమని, యువశక్తి రాజకీయ శక్తిగా మారడానికి కొంత సమయం పడుతుందని పవన్ చెప్పారు.

తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తాం : దత్తన్న

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఈబీసీ బిల్లు రాజ్యాంగ సవరణ చరిత్రాత్మక మైన దని బీజేపీ నేత, సికింద్రాబాద్ ఎంపీ బండారు దత్తాత్రేయ అన్నారు. గురు వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోదీ సాహసోపేత నిర్ణయం తీసుకు న్నారని, న్యాయపరమైన చిక్కులు లేకుండా బిల్లును రూపొందించారని తెలిపా రు. రాజ్యసభలో విధిలేని పరిస్థితుల్లో కాంగ్రెస్, టీడీపీ బిల్లుకు మద్దతి చ్చాయ న్నారు. తెలంగాణకు గ్రాంట్ల రూపంలో రూ.2లక్షల కోట్లు కేంద్రం ఇచ్చిందని, తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తామని దత్తాత్రేయ చెప్పారు.

ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న కార్పొరేట్ స్కూళ్లు


- జూన్‌లో ప్రారంభం కానున్న నూతన విద్యా సంవత్సరం
- నిబంధనలకు విరుద్ధంగా అప్పుడే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం
- అయినా స్కూళ్లు, కాలేజీలపై చర్యలు శూన్యం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కార్పొరేట్ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల ప్రక్రియ అప్పుడే ప్రారంభమయింది. వచ్చే విద్యాసంవత్సరానికిగాను జూన్‌లో పాఠశాలలన్నీ తమ అడ్మిషన్లు ప్రారంభించాల్సి ఉంటుంది. కానీ కార్పొరేట్ విద్యాసంస్థలు మాత్రం ముందస్తు అడ్మిషన్లు నిర్వహించి, అడ్మిషన్ల ప్రక్రియ చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నాయి. అడ్మిషన్లకు ఇంకా ఆరు నెలల సమయం ఉండగానే, కార్పొరేటర్ విద్యాసంస్థలు ఇప్పటికే అడ్మిషన్లు చేపట్టడం పట్ల విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో మొత్తం 12వేల ప్రైవేటు స్కూల్స్ ఉండగా, కొన్ని కార్పొరేట్ స్కూల్స్ లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించి నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయి. వచ్చే విద్యాసంవత్సరానికిగాను జూన్‌లో అడ్మిషన్లు చేపట్టాల్సి ఉన్నప్పటికీ, కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలను పక్కనపెట్టి అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించడం పట్ల విద్యార్థి సంఘాల నేతలు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్ల పేరిట తల్లిదండ్రుల బలహీనతను సొమ్ము చేసుకోవాలని చూస్తున్నాయని విద్యారంగ నిపుణులు పేర్కొంటున్నారు. నవంబర్, డిసెంబర్ మాసాల్లో అడ్మిషన్లు ప్రారంభించడం నిబంధనలకు విరుద్ధమని తెలిసిన, తమను ఎవరు ఏమి చేయలేరన్న ధీమాతోనే వారు యథేచ్ఛగా వ్యవహరిస్తున్నారంటున్నారు. పాఠశాల, ఇంటర్ విద్యాశాఖలు నోటిఫికేషన్లు విడుదల చేసేంత వరకు అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించడానికి వీలు లేదని, కాని యథేచ్ఛగా కార్పొరేట్ స్కూల్స్ కాలేజీలు అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించాయంటున్నారు. కొన్ని కార్పొరేట్

స్కూళ్ల బయట ఫస్ట్ ఆన్ ఫస్ట్ పేరుతో బోర్డులు పెట్టడంతో, విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కడ తమ పిల్లలకు అడ్మిషన్లు దొరకవోనని మరింత మోసపోతున్నారు. ముందస్తు అడ్మిషన్ల పేరిట పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ స్కూళ్లపై విద్యాశాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాలని తెలంగాణ స్కూల్ పేరెంట్స్ సంఘాలు కోరుతున్నాయి. స్కూళ్ల ఫీజుల నియంత్రణపై తిరుపతి రావు కమిటీ ఇప్పటికే నివేదిక అందజేసిన అమలుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. తిరుపతి రావు కమిటీ నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తిరుపతి రావు కమిటీ నివేదికను ప్రభుత్వం అమలు చేయాలని భావిస్తే, ఇప్పటికే అడ్మిషన్లు పూర్తి చేసిన స్కూళ్ల యాజమాన్యం బ్యాలెన్స్ తిరిగి వెనక్కి ఇస్తారా అంటూ ప్రశ్నించారు. .నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు నిర్వహించిన స్కూల్స్ పై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'మోడీ నిర్ణయం అగ్రవర్ణ పేదలకు వరం'



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఈబీసీలకు రిజర్వేషన్ తీసుకొచ్చేందుకు కృషిచేసిన ప్రధాని నరేంద్ర మోడీకి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎన్.ఇంద్రసేనారెడ్డి అభినందనలు తెలిపారు. గురువారం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ విద్యా, ఉద్యోగాల్లో పోటీపడలేని అగ్రవర్ణ పేద కుటుంబాలు అంధకారంలో మగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లోని సోన్ గ్రామంలో బ్రాహ్మణులు పెట్టిన పిండాలను సైతం ఆహారంగా తిని బతికిన జీవితాలను కూడా చూసాను అని చెప్పారు. రాజ్యాంగం ప్రకారం సమభావం, సమానత్వం మోదీ పాలనలో నిజమవుతోందని ఆనందం వ్యక్తం చేశారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్.. అనే నినాదం రుజువు చేసి చూపించారని కొనియాడారు. మోడీ పాలనలో ఎస్సీ రిజర్వేషన్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు అమలు, బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా, ఇప్పుడు ఈబీసీ రిజర్వేషన్ ఇలా.. అన్ని వర్గాల కోసం.. మోడీ పనిచేస్తున్నారని వెల్లడించారు.

కులంతో ఆర్థిక పరిస్థితి పెరగదు. బ్రాహ్మణుల స్థితిగతులపైన నేను అధ్యయనం చేయడం జరిగింది. దానికి సంబంధించిన వివరాలను ఆర్టికల్స్ రూపంలో పత్రికాముఖంగా పంచుకోవడం జరిగింది. బ్రాహ్మణ సమాజం పై ఒక కమిషన్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తెలుగు రెండు రాష్ట్రాలలో బ్రాహ్మణ కార్పొరేషన్ కమిషన్ కోరడం ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ఒక సర్జికల్ స్ట్రైక్ కావచ్చు, జీఎస్టీ కావచ్చు ,అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్ కావచ్చు, దేశ అభివృద్ధిని కాంక్షించే నోట్ల రద్దు కావచ్చు, నిర్ణయాత్మకమైన నిర్ణయాలు తీసుకోవడంలో సత్వరమే అమలు చేయడం లో నరేంద్రమోడీ ప్రముఖులు. సముచితమైన నిర్ణయాలు తీసుకోవడంలో సరైన వ్యక్తి. ఓట్ల కోసం కాకుండా దేశహితం కోసం సత్వర నిర్ణయాలు తీసుకోవడంలో మోడీ ప్రముఖమైన వ్యక్తి. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సూచించిన అంత్యోదయ నిరుపేదల లోని పేదలను పై తీసుకురావాలన్న సిద్ధాంతాన్ని అక్షరాలా అమలు చేస్తోంది మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమేనని నల్లు ఇంద్రసేనా రెడ్డి చెప్పారు.

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సర్టిఫికెట్ కోర్సులకు అంతర్జాతీయ ఖ్యాతి



విజయవాడ, సూర్య బ్యూరో : భారతదేశం లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తే అవకాశాలను అంది పుచ్చుకుంటారని సింగపూర్ మంత్రి ఈశ్వ రన్ తెలిపారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్, సింగపూర్‌కు చెందిన సింక్రో సెర్వ్‌లు సంయుక్తంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ సెర్మనీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సింగపూర్ మంత్రి ఈశ్వరన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగపూర్ మంత్రి ఈశ్వరన్ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ సెర్మనీ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సింగపూర్ సింక్రో సెర్వ్‌లు, సింగపూర్ సింక్రో స్కిల్స్ అంతర్జాతీయ స్థాయి సర్టిఫికెట్ కోర్సులను యువతకు అందించడంతో వారు ఉపాధి అవకాశాలు పొందే వీలు ఏర్పడిందన్నారు. ఎనేబుల్ కోర్సు పూర్తిచేసిన బీటెక్ విద్యార్థులకు ప్రముఖ ఐటీ సంస్థల్లో నియామక పత్రాలను అందించారు.

శిక్షణపొందిన యువత వివిధ రాష్ట్రాలలో బ్రైడల్ మేకప్ పద్ధతులను, ఫ్యాషన్ షో, కూచిపూడి నృత్యం ప్రదర్శించి ఆహుతులను అలరించారు. గ్రాడ్యుయేషన్ సెర్మనీ కార్యక్రమంలో మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి.నారాయణ, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఈడీ బాలసుబ్రహ్మణ్యం, సింగపూర్ సింక్రోనస్ సిఈవో రాజా సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి పాస్‌పై కసరత్తు

- ఆర్టీసీ దుకాణాలపై 10 శాతం కిరాయి పెరపు
- సంస్థ స్థలాల్లో మల్టీపెక్స్‌ల నిర్మాణం
- ఆర్టీసీ ఎండి సునీల్ శర్మ సమీక్ష



హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్‌ఆర్‌టిసి) ఎండీ, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి సునీల్ శర్మ గురువారం ఆర్టీసీ భవన్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్రో, ఆర్టీసీ, ఎంఎంటీఎస్ ఉమ్మడి పాస్‌పై విధానంపై, తదితర అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మీడియా సమావేశంలో సునీల్ మాట్లాడారు. ఆర్టీసీ లాభాల బాట పట్టేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. అదే విధంగా నష్టాలను తగ్గించే అంశాలను పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఆర్టీసీ స్థలాల్లోని షాపులపై పది శాతం రెంట్ పెంచాలని, అదేవిధంగా ఖాళీ స్థలాల్లో మల్టీప్లెక్స్‌లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. 40 ఎలక్ట్రిక్ బస్సు సర్వీసులు వారం రోజుల్లో ప్రారంభం కానున్నాయని తెలిపారు. కొత్తగా వెయ్యి బస్సులను కొనుగోలు చేస్తామన్నారు. 15 రోజుల్లో ఆర్‌ఎం, డీఎంలతో మరో సమీక్ష నిర్వహిస్తామని సునీల్ తెలిపారు. కాగా, టిఎస్‌ఆర్‌టిసి ఆర్థిక పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలను కల్పించాలన్నదే తమ లక్ష్యమని సునీల్ శర్మ తెలిపారు. గత ఏడాది నవంబర్ వరకు లాభాల్లో ఉన్న డిపోలు, డివిజన్లు, రీజియన్ల వివరాలతో పాటు డిసెంబర్ వరకు నిర్దేశించుకున్న టార్గెట్లు, నెలవారి ఆదాయం 2019 జనవరి నుంచి మార్చి వరకు ఆదాయం పెంపు కోసం ఎలాంటి వ్యూహాలను అనుసరించాలన్న అంశాలపై దృష్టి సారించినట్లు చెప్పారు. సంస్థ పరిపుష్టి కోసం తీసుకోవాల్సిన అంశాలపై అధికారలతో ఆయన చర్చించారు. ప్రయాణికులకు మరింత సురక్షిత ప్రయాణం అందించడం కోసం సంస్థ ఇప్పటికే నిర్దిష్ట, నిర్మాణాత్మక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. బస్ స్టాండ్‌లోనూ ప్రయాణికుల సదుపాయాలు, వసతి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఖర్చును తగ్గించుకుని ఆదాయాన్ని పెంచుకోవడానికి ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నట్లు సునీల్ శర్మ చెప్పారు. ఈ సమావేశంలో ఎం. రవీందర్, పురుషోత్తం, కొమురయ్య, వినోద్ తదితర అధికారులు పాల్గొన్నారు.



ప్రధానితో గవర్నర్ భేటీ

తెలుగు రాష్ట్రాల్లో తాజా పరిస్థితులపై నివేదికలు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ మరోసారి హస్తిన బాట పట్టారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో ఏం జరిగింది ? ఏం జరుగుతోంది ? తదితర విషయాలను కేంద్రంలోని పెద్దలకు విన్నవించారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో తాజా రాజకీయపరిస్థితులపై ఆయన వివరించినట్లు సమాచారం. అలాగే తెలంగాణాలో పార్టీ ఘోర పరాజయానికి, టీఆర్ఎస్ పార్టీ గెలువడానికి గల కారణాలపై ఆయన నివేదించినట్లు తెలుస్తోంది. ప్రతి నెలా అన్ని రాష్ట్రాల గవర్నర్లు ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులను కలవడం ఆనవాయితీగా వస్తోంది.

తెలంగాణ రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గవర్నర్ ఢిల్లీ వెళ్లడం మొదటిసారి. దానికంటే ముందుగా గత కొద్ది రోజుల కిందట సీఎం కేసీఆర్ ఢిల్లీ పర్యటన చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ ఢిల్లీకి వచ్చిన తరువాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య విభజన హామీలపై ఉన్న విబేధాలు...తదితర అంశాలు చర్చకు వచ్చినట్లు టాక్.

సాయంత్రం హోం మంత్రి రాజ్ నాథ్ సింగ్‌తో గవర్నర్ భేటీ అయ్యారు. విభజన సమస్యలు...హైకోర్టు విభజన తరువాత ఆయా రాష్ట్రాల్లో ఎలాంటి పరిస్థితుతులున్నాయి ? సమర్పించిన నివేదికలో గవర్నర్ పేర్కొన్నట్లు తెల్సుతోంది. జనవరి 11వ తేదీ కూడా ఆయన ఢిల్లీలోనే మకాం వేయనున్నారని తెలుస్తోంది.

అయితే...దీనిపై అధికారికంగా షెడ్యూల్ ప్రకటన వెలువడాల్సి ఉంది.

తొలి విడతలో భారీగా నామినేషన్లు

- వేలంపై ప్రత్యేక దృష్టి
- చర్యలు తీసుకోవాలంటూ డీజీపీ మహేందర్‌రెడ్డికి ఎస్ఈసీ లేఖ
- ఏకగ్రీవ గ్రామాల్లో ఉప సర్పంచ్ ఎన్నిక
- మొదటి విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి
- నామినేషన్ల పరిశీలన పూర్తి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు తొలిదశలో భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొదటి విడతలో ఎన్నికలు జరుగుతున్న 4479 సర్పంచ్ పదవులకు 27,940 నామినేషన్లు, 39,822 వార్డులకు 97,690 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల స్వీకరణకు చివరి రోజైన బుధవారం పెద్ద సంఖ్యలో నామినేషన్లు వచ్చాయి. బుధవారం ఒక్కరోజే ఏకంగా సర్పంచ్ పదవులకు 19,416 నామినేషన్లు, వార్డులకు 76,789 నామినేషన్లు దాఖలయ్యాయి. గురువారం నామినేషన్ల పరిశీలన పూర్తి కాగా, తిరస్కరణపై ఎవరైనా శుక్రవారంనాడు ఆర్డీవోకు ఫిర్యాదు చేయవచ్చు. అప్పీళ్లను ఆర్డీవోలు శనివారం పరిష్కరి ంచాల్సి ఉటుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 13వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు గడువు ఉంది. ఆ తరువాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుదిజాబితా ప్రకటిస్తారు. ఎక్కడైనా పోటీ లేకపోతే ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ప్రకటిస్తారు. సర్పంచ్ పదవితో పాటు వార్డు సభ్యుల పదవులన్నీ ఏకగ్రీవమైతే ఆదివారం రోజే ఉప సర్పంచ్ ఎన్నిక చేపడతారు. మిగతాచోట్ల ఈ నెల 21న పోలింగ్ జరగనుంది.

వేలంపై ప్రత్యేక దృష్టి...

మరోవైపు పంచాయతీ ఎన్నికల్లో పదవుల వేలంపై కఠిన చర్యలు తీసుకునే దిశగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ చర్యలు చేపడుతోంది. పదవులు వేలం వేసినా, అక్రమాలకు పాల్పడినా, ప్రభావితం చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. అలాంటి ఘటనలపై చర్యలు తీసుకోవాలని డీజీపీ మహేందర్‌రెడ్డికి ఎస్ఈసీ లేఖ రాసింది. వికారాబాద్ జిల్లా బోజ్యానాయక్ తండాలో సర్పంచ్ పదవిని వేలం వేసిన ఉదంతాన్ని ఈసీ లేఖలో పేర్కొంది. ఇతర జిల్లాల్లోనూ ఇదే తరహా ఉదంతాలు చోటు చేసుకుంటున్నాయని ఎన్నికల సంఘం తెలిపింది. అన్ని జిల్లాల పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని డీజీపీని ఎన్నికల సంఘం కోరింది.

ఏకగ్రీవ గ్రామాల్లో...ఉప సర్పంచ్ ఎన్నిక...

మొదటి విడత పంచాయితీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం పూర్తి ఏర్పాట్లు చేస్తోంది. ముందుగా ఏకగ్రీవ గ్రామాల్లో సర్పంచ్ పాటు వార్డు సభ్యుల ఎన్నిక ఏకగ్రీవమైన చోట అదే రోజు ఉపసర్పంచి ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) స్పష్టంచేసింది. ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం అభ్యర్థుల తుది జాబితా వెల్లడిస్తారు. ఒక పదవికి కేవలం ఒకరు మాత్రమే పోటీలో ఉంటే ఎన్నిక ఏకగ్రీమైనట్లు ప్రకటిస్తారు. సర్పంచి పదవితోపాటు వార్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికైతే వెంటనే ఉప సర్పంచి ఎన్నిక చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. ఈ మేరకు ఎస్ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఏకగ్రీవ ఎన్నికను ప్రకటించిన వెంటనే స్టేజ్-1 రిటర్నింగ్ అధికారి ఉపసర్పంచి ఎన్నిక చేపట్టాలని సూచించింది. ఒకవేళ స్టేజ్-1 రిటర్నింగ్ అధికారి క్లస్టర్ పరిధిలో ఒకటి కంటే ఎక్కువ పంచాయతీల్లో ఎన్నికలు ఏకగ్రీవమైతే మిగతా చోట్ల స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులు ఉప సర్పంచి ఎన్నికలు నిర్వహించాలని తెలిపింది. ఒకవేళ ఏకగ్రీవం కాకుండా సదరు పంచాయతీల్లో ఒకటి లేదా రెండు పదవులకు ఎన్నికలు జరగాల్సి ఉంటే పోలింగ్, ఓట్ల లెక్కింపు అనంతరమే ఉపసర్పంచి ఎన్నిక జరపాలని ఎస్ఈసీ సూచించింది.

తొలి విడత పంచాయితీకి సర్వం సిద్ధం...

తెలంగాణ రాష్ట్రంలోని మరో ఎన్నికల సమరానికి సమయం దగ్గర పడుతోంది. గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఈసీ సర్వం సిద్ధం చేస్తోంది. మూడు విడతలుగా ఎన్నికలు జరుగనున్నాయి. తొలి విడతగా జనవరి 21వ తేదీన పోలింగ్ జరగనుంది. నామినేషన్ విత్ డ్రా చేసుకోవడానికి జనవరి 13వ తేదీ ఆఖరి గడువుగా ఉంది.

మొత్తం 12 వేల 785 గ్రామాలకు మొదటి విడతగా 4వేల 479 పంచాయతీలకు పోలింగ్‌కు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 27 వేల 940 మంది సర్పంచ్‌లు బరిలో నిలిచారు. నామినేషన్‌లు ఉపసంహరించుకోవడానికి జనవరి 13వ తేదీ ఆఖరి తేదీగా ఉంది. ఎంతమంది నామినేషన్‌లు ఉపసంహరించుకుంటారనేది ఆ రోజున తెలియనుంది. మరోవైపు పలు గ్రామాల్లో ఏకగ్రీవానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సర్పంచ్ పదవికి వేలం వేసినట్లు వార్తలు రావడంతో ఈసీ సీరియస్ అయ్యింది. వేలం వేయడం ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధమని..చట్ట విరుద్ధమని..సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది.

ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి ఏపీని అగ్రస్థానంలో ఉంచుతా

అమరావతి,సూర్యబ్యూరో:ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడండి ఏపీని అగ్రస్థానంలో ఉంచుతానని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. గురువారం ఆయన విజయ వాడలో మీడియాతో మాట్లాడుతూ నరేంద్రమోదీ మరోసారి ప్రధాని కావడం కల్ల అని తేల్చి చెప్పారు.

'మహిళా బిల్లును అంతే వేగంగా ఆమోదించాలి'



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల వారికి పది శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రవేశపెట్టిన ఈబీసీ బిల్లును పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందేలా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ చర్యలు తీసుకుంది. ఎన్డీఏ ప్రభుత్వ చొరవ వల్ల ఈబీసీ బిల్లును ప్రవేశపెట్టిన రోజే అన్ని అడ్డంకులను అధిగమిస్తూ లోక్‌సభ, రాజ్యసభలోనూ ఈ బిల్లు చాలా వేగంగా ఆమోదం పొందింది. ఈబీసీ బిల్లుకు పలు సవరణలు చేయాలని సూచిస్తూనే, టీఆర్ఎస్ ఎంపీలు కూడా స్వాగతించారు. ఈబీసీ బిల్లు ఆమోదించినంత వేగంగానే మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా పార్లమెంట్ ఆమోదించాలంటూ టీఆర్ఎస్ ఎంపీ కల్వకుంట్ల కవిత అభిప్రాయపడ్డారు. ఈబీసీ బిల్లును ఎంత వేగంగా పాస్ చేశారో, అంతే స్పీడ్‌తో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదిస్తే దేశం నిజంగానే ప్రగతి సాధిస్తుందని ఆమె అన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంట్‌లో ఆమోదం దక్కాలంటే, దానికి బలమైన రాజకీయ సంకల్పం ఉండాలని ఎంపీ కవిత పేర్కొన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో గతంలో పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. అయితే ఆ బిల్లు రాజ్యసభలో ఇంకా పెండింగ్‌లోనే ఉన్న విషయం తెలిసిందే.

'కాంగ్రెస్ పార్టీకి ఉత్తమ్ శని'



న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డిపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత సర్వే సత్యనారాయణ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్‌కు ఉత్తమ్ శనిగా దాపురించారని ఘాటుగా విమర్శించారు. ఉత్తమ్, ఖుంతియాపై చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ క్రమశిక్షణా సంఘం ఛైర్మన్ ఆంటోనీకి సర్వే వివరణ ఇచ్చారు. టిక్కెట్ల కేటాయింపులోనే ఉత్తమ్ డబ్బులు దండుకున్నారని ఆయన ఆరోపించారు. ఉత్తమ్ వల్ల చంద్రబాబు, కోదండరాం అబాసుపాలయ్యారని అన్నారు. తెలంగాణలో పార్టీ ఓటమికి ఉత్తమ్ నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేయాలని సర్వే డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్‌కు గురైన సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ ఏఐసీసీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ ఏకే ఆంటోనిని కలిశారు. గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు కుంతియాపై చేసిన వ్యాఖ్యలకు ఆంటోనీ వివరణ కోరారని, తనని సస్పెండ్ చేయడం ఏమిటంటూ ఆయన ఆశ్చర్యపోయారని సర్వే మీడియాతో చెప్పారు. ఉత్తమ్, కుంతియా తప్పిదాలను ఆంటోనీకి వివరించానన్నారు. ఏఐసీసీ సభ్యుడిగా ఉన్న తనపై క్రమశిక్షణ చర్య తీసుకునే అధికారం ఉత్తమ్‌కు లేదన్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి చర్యలతో టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు, టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం అభాసుపాలయ్యారని దుయ్యబట్టారు. ఇబ్రహీంపట్నంలాంటి స్థానాల్లో సమర్థులకు టికెట్ కేటాయించకుండా పార్టీకి నష్టం చేశారన్నారు. పార్టీకి నష్టం చేసిన ఉత్తమ్‌పైనే చర్యలు తీసుకోవాలని ఆంటోనీని కోరినట్లు సర్వే సత్యనారాయణ తెలిపారు. ఆరోపణలన్నీ రాతపూర్వకంగా ఇవ్వాలని ఆంటోనీ చెప్పారని సర్వే మీడియాకు తెలిపారు.

టీడీపీ ఖాళీ


టీఆర్ఎస్‌లోకి ఎమ్మెల్యే సండ్ర



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణాలో తెలుగు దేశంపార్టీని ఖాళీ అవుతుందని, ఆంధ్రపార్టీకి ఇక్కడేం పని అంటూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో గులాబిదళపతితో పాటు టీఆర్ఎస్‌నేతలు అన్న మాటలు నిజం అవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో 13స్థానాలకు పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లాలోనే మాత్రం రెండు నియోజకవర్గాలలో గెలిచిన విషయం తెలిసిందే!. రాష్ట్రంలో తమ పార్టీ తరపున ప్రజా సమస్యలుప్రస్తావించేందుకు ఇద్దరేసి ఎమ్మెల్యేలున్నారంటూ తెలుగు దేశం పార్టీ భావించింది. ఇంతలోనే ఆ పార్టీ నేతల ఆశలపై ఇద్దరు ఎమ్మెల్యేలు నీళ్లుచల్లబోతున్నారంటూ వార్తలు వినిపిస్తున్నాయి. ఇద్దరిలో ఒకరు ఇప్పటికే టీఆర్ఎస్‌తీర్థం పుచ్చుకునేందుకు ప్రయత్నం ప్రారంభించగా మరో ఎమ్మెల్యేను సైతం పార్టీలోకి ఆహ్వానించేందుకు టీఆర్ఎస్‌పార్టీ ముఖ్యనేతలకుబాధ్యత అప్పగించినట్లు సమాచారం. ఖమ్మం జిల్లా సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు విజయం సాధించారు. కానీ రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో వారిద్దరు కూడా అధికార పార్టీలో చేరతారని ప్రచారం జరిగింది. అయితే మెచ్చా తాను టీడీపీని వీడే ప్రసక్తే లేదని పలు సందర్భాల్లో స్పష్టం చేయగా తాను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సండ్ర ఇటీవల వివరణ ఇచ్చారు. అయితే రెండు రోజులుగా ఆయన హైదరాబాద్‌లో టీఆర్ఎస్ అగ్ర నాయకులతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

ఈ క్రమంలో టీఆర్ఎస్‌లో సండ్ర చేరిక దాదాపు ఖాయమంటూ మళ్లీ జోరుగా ప్రచారం సాగుతోంది. టీఆర్ఎస్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు, మరో నాయకుడు కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు. దీనిపై సండ్రను ఆరా చేసేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

పంచాయతీ ఎన్నికల్లో టోపీ గుర్తు మాయం



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల గుర్తు కారును పోలినట్లుగా ఉన్న సమాజ్‌వాదీ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ట్రక్ గుర్తు వల్ల తాము తీవ్రంగా నష్టపో యామని ఆపార్టీ నేతలు ఎన్నికల అనంతరం పేర్కొన్నారు. పోటీలో ఉన్న ప్రత్యర్థి అభ్యర్థుల గుర్తును పోలిన గుర్తులు సునాయసంగా గెలవగలిగే నేతలను సహితం మట్టికరిపించి వారి రాజకీయ భవితవ్యాన్ని తారుమారు చేశాయి. పలు చోట్ల టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ఓటమికి ట్రక్ గుర్తే కారణమని ఆపార్టీ నేతలు గణాంకాలతో సహా వివరించారు. తాండూర్, నకిరేకల్, హుజూరాబాద్‌లలోతమ పార్టీ అభ్యర్థుల ఓటమికి ట్రక్ గుర్తు కారణమైందన్న టీఆర్ఎస్ నేతలు, ఎన్నికల్లో కారు గుర్తును పోలినట్లుగా ఉండే ట్రక్, ఐరన్‌బాక్స్‌లను నిషేధించాలని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఇదే విషయాన్ని ఎన్నికల కమిషన్ ప్రధాన అధికారితో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా కలిసి ట్రక్కు గుర్తును ఎత్తివేయాలని కోరడాన్ని పరిశీలిస్తే, ఎన్నికల్లో గెలుపోటములపై గుర్తులు ఎంత ప్రభావం చూపిస్తాయో ఇట్టే అర్థమవుతుంది. ప్ర స్తుతం పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం సర్పంచ్ అభ్యర్థులకు ప్రకటించిన గుర్తుల్లో ఈ పర్యాయం టోపీ గుర్తును చేర్చలేదు. దీంతో సర్పంచ్‌గా పోటీచేసే అభ్యర్థు లు కొంత మేరకు ఊపిరి పీల్చుకున్నట్లయింది. 2006లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం అప్పటి సర్పంచ్ అభ్యర్థులకు కేటాయించిన గుర్తుల్లో టోపీని చేర్చింది. ఐతే ఆంగ్ల అక్షరమాల ప్రకా రం ఈ గుర్తు వచ్చిన అభ్యర్థులు తీవ్ర పోటీ ఎదుర్కొ న్నారు.

సెంటిమెంట్‌గా అచ్చిరాని టోపీ గుర్తు

టోపీ గుర్తు సెంటిమెంట్‌గా అచ్చిరాదన్న వాదనలున్నాయి. దానికి ప్రధాన కారణం మీడియాలో పలు సందర్భాల్లో వచ్చే కథనాలే కారణమని పలువురు పేర్కొంటున్నారు. ఆర్థిక నేరగాళ్లు, చీటీల పేరిట ప్రజలను మోసం చేసిన వారి గురించి వార్తకథనాలు రాసేసమయంలో కుచ్చు టోపీ పెట్టిన ఘనులంటూ హెడ్డింగ్‌లు పెట్టడం జరుగుతుందని, దీంతో టోపీ గుర్తు వచ్చిన అభ్యర్థిపైన ప్రత్యర్థిపార్టీల నాయకులు సరదాగా ఈతరహా సెటైర్లు వేస్తూ ప్రచారాన్ని నిర్వహించడం వల్ల అభ్యర్థులు ఇబ్బందులు పడ్డ సందర్భాలు అనేకం ఉన్నాయంటున్నారు. ఈసారి ఎన్నికల్లో టోపీ గుర్తుకు ఎన్నికల సంఘం చోటు కల్పించకపోవడంతో, పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకుంటున్న స్థానిక నాయకులంతా అమ్మయ్యా అని తెలికగా ఊపిరి తీసుకుంటున్నారు.

శ్రీవారి సేవలో ఎమ్మెల్యే రోజా



తిరుమల,సూర్యబ్యూరో: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర ముగింపు సందర్భంగా బుధవారం ఇచ్ఛాపురంలో ఇసుకేస్తే రాలనంత జనం వచ్చారని ఎమ్మెల్యే ఆర్కే రోజా అన్నారు. కానీ, అక్కడ జనమే లేరని తెలుగు దేశం పార్టీ నాయకుడు సోమిరెడ్డి అంటున్నారు. ఆయన గనుక నిన్నటి సభకు వచ్చి ఉంటే జనాలు తొక్కి నలిపేసే వారని రోజా వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి, చంద్రబాబు పాలనను ఎండగట్టడానికి మరో ప్రస్థానంలా ప్రజా సంకల్ప పాదయాత్ర సాగిందని అన్నారు. గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రజా సంకల్పయాత్ర దిగ్విజయంగా పూర్తిచేసుకున్న వైఎస్ జగన్ స్వామివారి దర్శనం కోసం తిరుమల వస్తున్నారని తెలిపారు.

మరోవైపు తిరుపతికి వస్తున్న జననేతకు ఘన స్వాగతం పలికేందుకు వైఎస్సార్ సీపీ నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రాజన్న వారసుడికి ఆత్మీయ స్వాగతం కోసం ఎదురు చూస్తున్నారు

పదవుల పంపకంతో టీఆర్ఎస్ నేతల్లో కొత్త జోష్

- త్వరలో నామినేటెడ్ పదవులన్నీ భర్తీ
- ఇప్పటికే సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్ నియామకం
- సంక్రాంతి పండుగ తరువాత పదువుల పందేరానికి ఛాన్స్
- రెండు నెలల వ్యవధిలో రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీ
- ఎమ్మెల్యేలకు కాకుండా పార్టీ కోసం పని చేసిన నేతలకు అవకాశం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవుల నియామకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభిచడంతో టీఆర్ఎస్ నేతల్లో కొత్త జోష్ కనిపిస్తోంది. ఈసారి నామినేటెడ్ పదవులు ఎమ్మెల్యేలకు కాకుండా, పార్టీ పటిష్టతకు పనిచేస్తోన్న నాయకులకు కట్టబెట్టాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న నాయకులను గుర్తించి, ఈసారివీలైనంత త్వరగా నామినేటెడ్ పదవులను కట్టబెట్టాలని ఆయన యోచిస్తున్నారు. నామినేటెడ్ పదవుల నియామకాన్ని ముఖ్యమంత్రి ఇప్పటికే ప్రారంభించినపటికీ, సంక్రాంతి పండుగ తరువాత మరిన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేసే అవకాశం వున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికలకు ముందు టికెట్ల కేటాయింపు సందర్భంగా పలువురు పార్టీ నేతలకు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నామినేటెడ్ పదవులను కట్టబెడుతానని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని అమలు చేసేందుకు కేసీఆర్ చర్యలు ప్రారంభించారంటున్నారు. రానున్నా రెండు నెలల వ్యవధిలో రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులన్నీ భర్తీ చేసే అవకాశాలున్నాయని పేర్కొంటున్నారు. గతంలో పలు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల ఛైరన్లుగా వ్యవహరించిన నాయకులు, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ఎమ్మెల్యేలుగా ఎన్నిక కావడంతో, వారి స్థానాలు ఖాళీ అయ్యాయి. దీంతో ఆయా కార్పొరేషన్లకు కొత్త ఛైర్మన్ల నియామకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వంలో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్‌గా వ్యవహరించిన పెద్ది సుదర్శన్ రెడ్డి, ఇటీవల జరిగిన ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దీంతో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్‌గా టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మారెడ్డి శ్రీనివాస్ రెడ్డిని కేసీఆర్ నియమించిన విషయం తెలిసిందే. అలాగే గత ప్రభుత్వంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేసిన నిరంజన్ రెడ్డి వనపర్తి నుంచి శాసనసభ్యుడిగా ఎన్నిక కావడంతో ఆ స్థానాన్ని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతో భర్తీ చేసే అవకాశం లేకపోలేదని ఆపార్టీ నేతలు భావిస్తున్నారు. మిషన్ భగీరథ ఛైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి రెండో సారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఈసారి మిషన్ భగీరథకు కొత్త ఛైర్మన్‌గా కొత్తవారిని నియమించే చాన్స్ ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఆర్టీసీ ఛైర్మన్‌గా ఈసారి కొత్త వారికి అవకాశం ఇస్తారా? లేకపోతే మరోసారి సోమారపు సత్యనారాయణకు అవకాశం కల్పిస్తారా? అన్నదిప్పుడు హాట్ టాఫిక్‌గా మారింది. గత ప్రభుత్వంలో ఆర్టీసి ఛైర్మన్‌గా సోమారపు సత్యనారాయణ వ్యవహరించిన విషయం తెలిసిందే. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో రామగుండం నుంచి పోటీ చేసి ఆయన స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసిన చందర్ చేతిలో ఓటమి పాలయ్యారు. నామినేటెడ్ పదవులతో పాటు ఎమ్మెల్సీ స్థానాలు కూడా ఖాళీ కానున్ననేపథ్యంలో రాబోయే రోజుల్లో టీఆర్ఎస్ పార్టీ నేతలకు పెద్ద ఎత్తున పదవులు దక్కనున్నాయి.

పదవులే ... పదవులు

ప్రస్తుతం పార్టీలో మొదలైన పదవుల పండుగ లోక్‌సభ ఎన్నికలు ముగిశాక కూడా కొనసాగుతుందని టీఆర్ఎస్ నేత లు అభిప్రాయపడుతున్నారు. ఈ నెల 17 నుంచి తెలంగాణ రాష్ట్ర రెండవ అసెంబ్లీ తొలి సమావేశాలు ప్రారంభం కానున్న దృష్ట్యా స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులు భర్తీ చేయాల్సి ఉంది. అలాగే ప్రభుత్వ చీఫ్ విప్, విప్‌ల నియామకం జరగనుంది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత గత నెల 13న సీఎంగా కేసీఆర్, మంత్రిగా మహమూద్‌అలీ మాత్రమే ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రివర్గంలోకి మరో 16 మందిని తీసుకునే వెసులుబాటు ఎలాగో ఉండనే ఉంది. తొలివిడత ఆరు నుంచి మందితో మంత్రివర్గాన్ని విస్తరించి లోక్‌సభ ఎన్నికల తర్వాత పూర్తిస్థాయి కేబినెట్ కూర్పునకు సీఎం కేసీఆర్ మొగ్గు చూపుతున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల్లో కొంత వెనుకా ముందు 16 మందిని మంత్రి పదవులు వరించటం ఖాయమే. రాబోయే ఒకటి, రెండు నెలల్లో 14 ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అవుతున్నాయి. ఇవన్నీ పార్టీ నేతలను వరించనున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల్లో ఉన్న శేరి సుభాష్‌రెడ్డి, బాలమల్లు వంటి నేతలకు ఎమ్మెల్సీ పదవులు వరిస్తే, వారి స్థానాల్లో కొత్తవారికి నామినేటెడ్ పదవుల్లో దక్కే అవకాశాలు లేకపోలేదు.

సంపాదకీయం

editpage@suryaa.com

హిందీ రాని తమిళుడికి ఏమి జరిగిందో చూడండి

చెన్నై : ముంబయి విమానాశ్రయంలో తనకు అవమానం జరిగిందని తమిళుడు ఒకరు ఆరోపించారు. తనకు హిందీ రాకపోవడంతో విమానాశ్రయం అధికారి ఒకరు మొదట తన ఇమ్మిగ్రేషన్ ను క్లియర్ చేయలేదని, కాసేపటి తరువాత అనుమతించడంతో తాను విమానం ఎక్కగలిగానని చెప్పారు. బుధవారం రాత్రి 1 గంట సమయంలో ఆయన ట్విటర్ వేదికగా తన ఆవేదన వెల్లడించారు. అబ్రహాం శామ్యూల్ బుధవారం రాత్రి 1 గంటకు విమానం ఎక్కవలసి ఉంది. అందుకు ఆయన కౌంటర్ నం. 33 వద్దకు ఇమ్మిగ్రేషన్ కోసం వెళ్లారు. అక్కడ జరిగిన విషయాలను ఆయన వరుస ట్వీట్లలో తెలిపారు. వీటిని ప్రధాని నరేంద్ర మోడీ, విదేశాంగ శాఖ మంత్రి సుష్మా స్వరాజ్, డీఎంకే నేత ఎంకె స్టాలిన్‌లకు ట్యాగ్ చేశారు. 'ముంబయి సీఎస్‌టీ విమానాశ్రయంలో కౌంటర్ నం. 33లో ఇమ్మిగ్రేషన్ అధికారి నాకు ఇమ్మిగ్రేషన్‌ను నాకు కేవలం హిందీ రానందుకు, తమిళం, ఇంగ్లీష్ మాత్రమే తెలిసినందుకు తిరస్కరించారు. ఏమిటీ విపత్తు! అధికారులకు తెలియజేశాను, వాళ్లు చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను' అని ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు.

రామ జన్మభూమికి మరో అడ్డంకి!

రామజన్మభూమిపై విచారణకు మరొక మారు అడ్డంకి తగిలింది. ఈసారి న్యాయపరమైన అడ్డంకి. అయిదుగురు సభ్యుల ధర్మాసనంలో ఒకరైన జస్టిస్ లలిత్ విచారణ నుంచి తప్పుకోవడమే దీనికి కారణమైంది. జస్టిస్ రంజన్ గొగొయ్ ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న సమయంలో రామ జన్మభూమిపై విచారణ ప్రాధాన్యతాంశమేమీ కాదని సుప్రీం కోర్టు పక్కన పెట్టింది. తదుపరి మూడు నెలలకు ఈ ధర్మాసనం ఏర్పాటైంది. గతంలో కల్యాణ్ సింగ్‌పై దాఖలైన కోర్టు ధిక్కారం కేసును సభ్యులలో ఒకరైన యు.యు. లలిత్ విచారించారట. ఈ కారణంగా తాను రామ జన్మభూమి కేసును విచారించే ధర్మాసనం నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. రాజీవ్ ధావన్ అనే పిటిషనర్ దీనిని ఎత్తిచూపడమే కాకుండా లలిత్ కొనసాగడానికి తకు అభ్యంతరం లేదని పేర్కొన్నారు. అయినప్పటికీ లలిత్ స్థిర చిత్తంతో ధర్మాసనం నుంచి తప్పుకోవాలన్న తన నిర్ణయానికే కట్టుబడి ఉన్నారు. ఆయన నిర్ణయం న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠను మరింత పెరిగేలా చేసింది. ఈ క్రమంలో మరొక కొత్త ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడింది. జనవరి 26న ఆ ధర్మాసనం వాదనలను వింటుంది. భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అమిత్ షాకు సంబంధించిన రెండు క్రిమినల్ కేసులలో ఆయన వాదించారు. కోర్టులలో సిసి టీవీలు ఏర్పాటుచేయాలన్న కీలక నిర్ణయాన్ని ఆయన ప్రాతినిధ్యం వహించిన ధర్మాసనమే తీసుకుని ఉండడం విశేషం.

1992 డిసెంబర్ 5న కరసేవకులు బాబ్రీ మసీదును ధ్వంసం చేశారు. అప్పుడే భూవివదానికి సంబంధించి కేసును అలహాబాద్ హైకోర్టులో దాఖలు చేశారు. సెప్టెంబర్ 30, 2010న దీనికి సంబంధించిన తీర్పును వెలువరించారు. ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం వివాదంలో ఉన్న 2.77 ఎకరాల భూమిని మూడు భాగాలుగా విభజించాలని సూచించింది. ఒక భాగం రామాలయాన్ని నిర్మించాలనే ధ్యేయంతో ఏర్పడిన హిందూ మహాజన సభకు, మరో భాగాన్ని ఇస్లామిక్ సున్నీ వక్ఫ్ బోర్డుకూ, మూడో భాగాన్ని నిర్మోహి అఖరా అనే హిందూ సంస్థకూ ఇవ్వాలని నిర్ణయించారు. ఆలయాన్ని కూలగొట్టి వివాదాస్పద కట్టడాన్ని నిర్మించారన్న వాదనపై ధర్మాసనం ఏకాభిప్రాయానికి రాలేకపోయింది. అదే సమయంలో మసీదుకు ముందు ఒక ఆలయం ఉండేదని మాత్రం అంగీకరించింది. పురావస్తు శాఖ పరిశీలనలను కోర్టు ఇందులో సాక్ష్యాలుగా తీసుకుంది.

అయోధ్య రామాలయం అంశంపై మొట్టమొదటిసారి హింస చోటుచేసుకున్నది 1850 సంవత్సరంలో. హనుమాన్ గర్హి దేవాలయం దగ్గరలో ఉన్న మసీదుకు సంబంధించి అప్పట్లో హింస చెలరేగింది. అదే సమయంలో హిందూ సంస్థలు బాబ్రీ మసీదుపై దాడికి దిగాయి. అప్పటి నుంచి స్థానిక హిందూ సంస్థలు అయోధ్యలోని బాబ్రీ మసీదు స్థలంపై తమకు యాజమాన్య హక్కు కావాలని డిమాండ్ చేస్తూ వచ్చాయి. రామాలయాన్ని నిర్మించేందుకు అనుమతించాలనీ పట్టుపట్టాయి. అప్పటి ప్రభుత్వాలు ఆ డిమాండ్‌ను తిరస్కరిస్తూ వచ్చాయి. 1946లో అఖిల భారతీయ రామాయణ మహాసభ ఆ స్థలాన్ని తమకు అప్పగించాలని కోరుతూ, ఉద్యమాన్ని ప్రారంభించింది. గోరఖ్‌నాథ్ మఠ్‌కు చెందిన సంత్ దిగ్విజయనాథ్ ఈ ఉద్యమంలో చేరారు. ఆ సమయంలో హిందూ సంస్థల కార్యకర్తలు మసీదులోకి దూసుకెళ్ళి, రాముడు, సీత విగ్రహాలను అక్కడ ఉంచారు. అవి ఆశ్చర్యకరంగా అక్కడ ప్రత్యక్షమయ్యాయనీ, ఇది దేవుని మహిమనీ స్థానిక ప్రజలు విశ్వసించారు. ఈ సంఘటన జరిగింది 1949 డిసెంబర్ 22న. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మాత్రం ఆ విగ్రహాలను అక్కడి నుంచి తొలగించాల్సిందేనని పట్టుబట్టారు. ఆయన ఆదేశాలను పాటించడానికి అక్కడి స్థానిక అధికారి కె.కె.కె. నాయర్ తిరస్కరించారు. అలా చేస్తే మత ఘర్షణలు చెలరేగుతాయని ఆయన తెలియచేశారు. అప్పుడే బాబ్రీ మసీదు గేట్లకు పోలీసులు తాళాలు వేశారు. పూజారులను మాత్రం అర్చనల నిమిత్తం లోపలికి అనుమతించేవారు. ఈ భూమిపై హక్కులు తమవంటే తమవనీ, సున్నీ వక్ఫ్ బోర్డు, ఏబీఆర్ఎమ్ స్థానిక న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఆ ప్రాంతాన్ని వివాదాస్పదంగా ప్రకటించారు. గేట్లకు తాళాలు వేశారు.

1964లో ఆవిర్భవించిన విశ్వ హిందూ పరిషత్ ఆ స్థలం కోసం ఉద్యమించింది. 1980లో తాజా ఆందోళనలను ప్రారంభించింది. విశ్వ హిందూ పరిషత్‌కు సంఘ్ పరివార్ తోడయ్యింది. అప్పుడే ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ సైతం దీనికి మద్దతు పలికింది. 1986లో అక్కడి న్యాయమూర్తి గేట్లను తెరిచి, పూజల నిమిత్తం హిందువులను అనుమతించాల్సిందిగా ఆదేశించారు. ఇది రామ జన్మభూమి ఉద్యమానికి పెద్ద మద్దతుగా నిలిచింది. 1990 సెప్టెంబర్‌లో ఎల్.కె. అద్వానీ రథ యాత్రను ప్రారంభించారు. రామజన్మభూమికి మద్దతు కూడగట్టేందుకు దీనికి పూనుకున్నారు. యాత్ర కారణంగా మత ఘర్షణలు తలెత్తడంతో బీహార్ ప్రభుత్వం అద్వానీని అరెస్టు చేసింది. 1992 డిసెంబర్ 6న విహెచ్‌పి అనుబంధ సంస్థలు లక్షా యాభై వేల మందితో బాబ్రీ మసీదుకు ర్యాలీ నిర్వహించింది. అధునాతన పనిముట్లతో కరసేవకులు బాబ్రీ మసీదుపై దాడి చేసి, దానిని కూల్చి వేశారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా అల్లర్లు, హింస చెలరేగాయి. 1992 డిసెంబర్ 16న లిబర్హాన్ కమిషన్ ఏర్పాటైంది. దేశ చరిత్రలో అత్యంత ఎక్కువ కాలం కొనసాగిన కమిషన్ ఇదే. 2005 జూలైలో తీవ్రవాదులు తాత్కాలిక ఆలయంపై దాడికి దిగారు. 2014లో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరవాత విచారణ వేగవంతమైనప్పటికీ పురోగతి మాత్రం అంతంత మాత్రమే.

సూర్య లేఖ

అసిఫా మరణించి ఏడాది

- మానవత్వం చనిపోయిన రోజు
- న్యాయం కోసం ఎదురు చూస్తోంది దేశం

జనవరి 10 మనిషిలో మానవత్వం చచ్చిపోయిన రోజు. భారతదేశం సిగ్గుతో తలదించుకున్న రోజు. మహిళలకే కాదు, చిన్నపిల్లలకు కూడా రక్షణ లేదు అని నిరూపించిన రోజు. మహిళలను దేవతలుగా పూజించే దేశం మనది. ఇది చిన్న పిల్లపై జరిగిన అత్యాచారం కాదు. దేవతలపై జరిగిన అత్యాచారం. జమ్మూకాశ్మీర్‌లో ఈ సంఘటన జరిగి సరిగ్గా సంవత్సరం అవుతుంది. తనకు న్యాయం జరుగుతుందా అని మనందరి మధ్య 'ఆత్మలా' తిరుగుతుంది అసిఫా.

నమస్కారం..! నా పేరు అసిఫా. మరిచిపోయారనుకుంటా అందరు నన్ను..అదేనండీ నలుగురు మనుషులు కలిసి నన్ను అత్యాచారం చేసి చంపారు. క్షమించాలి వాళ్లని మనుషులతో పోల్చినందుకు. నాకు చిన్నప్పటి నుంచి అన్ని కష్టాలే!. ఎవరికి పుట్టానో తెలియదు. పెద్దమనస్సుతో ఇద్దరు దత్తత తీసుకొని పెంచుకున్నారు. అందరి చిన్నపిల్లలా నేను కూడా బడికి వెళ్దామనుకున్నాను. కాని స్తోమత లేక బర్రెలు, గొర్రెలు కాచుకుంటూ బతికాను. ఎప్పటిలాగే పనికి వెళ్తే నన్ను నలుగురు బంధించి దేవాలయంలో ఏడు రోజుల పాటు అఘాయిత్యం చేశారు. ఆ దేవుడికి కూడా నాపై జాలి కలుగలేదు. బహుశ ఈ మనుషులని చూసి దేవుడు కూడా మారిపోయాడు అనుకున్నా. ఇంకా స్వర్గంలోకి వెళ్తానా, నరకంలోకి వెళ్తానా అన్న భయం లేదు. ఎందుకంటే చూడాల్సిన నరకమంతా భూమిమీద చూసేశాను. వచ్చే జన్మలో అయినా, నేను కాపు కాసుకునే గొర్రెలుగా పుట్టాలని అనుకుంటున్నా. నేను నిజంగా పేద దాన్నే చనిపోయేటప్పుడు కూడా ఖాళీ కడుపుతో చనిపోయా.. వాళ్లు అనుభవించింది నా నూరేళ్ల జీవితాన్ని. నాకు జరిగిన అన్యాయం దేశంలో ఏ అమ్మాయికి జరగకూడదు.

ఇదే అసిఫా సందేశం..!

ఏ వేలితో వోటు వేశారని గర్వంగా చూపిస్తున్నారో, రేపు దేశంలో తప్పు జరిగితే అదే వేలుతో ప్రశ్నిస్తారని ఆశిస్తున్నా.



భరత్ మహదేవ్
గాంధీనగర్,షాద్‌నగర్
సెల్. 6305610450

ప్రతిష్ఠాత్మకంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం

జ్వాలాంతరంగం




వనం జ్వాలా నరసింహారావు

- కోటి ఎకరాలకు నీరందించేందుకు రీడిజైనింగ్
- గొలుసు కట్టు చెరువుల పునరుద్దరణ
- ఏటా 25వేల కోట్ల రూపాయలు కేటాయింపు
- గోదావరిపై బ్యారేజిల నిర్మాణానికి మార్గం సుగమం

ఉమ్మడి అంధ్రప్రదేశ్ ప్రభుత్వ పుణ్యమా అని, రాష్ట్రం ఏర్పడేనాటికి తెలంగాణలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని, కరవుని, వలసలను నివారించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి ఎకరాలకు పైగా సాగునీటి సౌకర్యం కల్పించాలని కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా పెండింగ్‌లో వున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసుకోవడం, వాటిలో కొన్నింటిని తెలంగాణ అవసరాలకనుగుణంగా రీ-ఇంజనీరింగ్ చేసుకొని పూర్తి చేసుకోవడం, అప్పటి ప్రభుత్వాలు ఆమోదించి అసంపూర్తిగా మిగిల్చిన ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసి నిర్దేశిత ఆయకట్టుకు సాగునీతితో పాటు అవసరాలకనుగుణంగా తాగునీరందించడం, గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో శిథిలమైపోయిన పాత సాగునీటి ప్రాజెక్టులను ఆధునికీకరించి పూర్తి ఆయకట్టుకు సాగునీరు అందించడం, తెలంగాణ కు అనాదిగా జీవనాధారంగా ఉన్న గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి తెలంగాణ గ్రామీణ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక వికాసానికి దోహదం చేయడం జరుగుతోంది. ఈ లక్ష్యాల సాధనలో భాగంగా తెలంగాణలో ప్రారంభించి వదిలేసిన 23 భారీ ప్రాజెక్టులని, 13 మధ్యతరహా ప్రాజెక్టులని పూర్తిచేయడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. ప్రతిష్టాత్మకంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగుతోంది. కోటి ఎకరాల సాగు లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన జల సంకల్పం రాష్ట్రంలోని అనేక సాగునీటి ప్రాజెక్టులకు ప్రాణం పోసింది. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు ఈరోజు దేశానికే మార్గ నిర్దేశం చేస్తున్నాయి. ప్రాజెక్టుల నిర్మాణానికి, మిషన్ కాకతీయ పనుల కోసం ప్రభుత్వం ఏటా 25 వేల కోట్ల రూపాయల చొప్పున కేటాయించి వ్యయం చేయడం జరుగుతున్నది. దేశ చరిత్రలో నభూతో అనే విధంగా ఇంత పెద్ద మొత్తంలో సాగునీటి కోసం ఖర్చు చేస్తున్న రాష్ట్రం మరోటి లేదు. బడ్జెట్లో నిధులు కేటాయించడంతో పాటు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి కూడా రుణాలు పొంది, త్వరితగతిన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేస్తోంది.

నదుల్లో మన వాటా మన ప్రజలకు పూర్తిగా ఉపయోగపడేలా సాగునీటి ప్రాజెక్టుల రీ డిజైనింగ్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా రూపకల్పన చేశారు. రాష్ట్ర విభజనకు ముందు నదీ జలాల్లో మన వాటా ప్రకారం మనం నీళ్లు వాడుకోలేకపోయాం. గోదావరి, కృష్ణా నదుల్లో తెలంగాణ వాటా 1,250 టిఎంసీలు. మరో 150 టిఎంసీలకు పైగా మిగులు జలాల్లో తెలంగాణ వాటా ఉంది. కానీ, ఈ నీటిని వాడుకోవడానికి కావాల్సిన ప్రాజెక్టుల నిర్మాణం కాలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వం ప్రాజెక్టుల రీ-డిజైనింగ్‌ని చేపట్టింది. కోటి ఎకరాలను సాగునీరు అందించడానికి సరైన ప్రణాళికలు రూపొందించింది.



నీరు పుష్కలంగా లభ్యమయ్యే ప్రాణహిత, ఇంద్రావతి నదుల నీళ్లను ఒడిసిపట్టుకుని పంట పొలాలకు అందివ్వాలన్నదే ప్రాజెక్టుల రీ-డిజైన్ లక్ష్యం. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన వ్యాప్కోస్ ద్వారా ప్రభుత్వం కూలంకశంగా సర్వే చేయించింది. లైడార్ సర్వేలు చేయించి, సరైన ప్రణాళికలతో ప్రాజెక్టులు కట్టాలని నిర్ణయించింది ప్రభుత్వం. దక్షిణ తెలంగాణకు పాలమూరు, డిండి ఎత్తిపోతల పథకాల ద్వారా, ఉత్తర తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లివ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అటు ప్రాణహిత ప్రాజెక్టు, చనాకా కోరాట ప్రాజెక్టుల ద్వారా ఆదిలాబాద్ జిల్లాకు, సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లాకు సాగునీరు అందిస్తారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తున్నారు. గోదావరి, ప్రాణహిత, పెన్ గంగ నదులపై నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టుల విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరిస్తున్నది. 2016 మార్చి 8న మహారాష్ట్రతో అంతర్రాష్ట్ర ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి కేసీఆర్ చారిత్రక అవగాహన కుదుర్చుకుని వచ్చారు. రెండు రాష్ట్రాల్లోని ఉమ్మడి సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై వచ్చే సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకునేందుకు అంగీకారం కుదిరింది. ఫలితంగా ఉమ్మడి అంతర్ రాష్ట్రీయ బోర్డు ఏర్పాటయింది. గోదావరిపై మేడిగడ్డ, ప్రాణహితపై తమ్మిడిహట్టి, పెన్ గంగపై రాజాపేట, చనఖా- కొరాటా, పింపరాడ్ బ్యారేజీల నిర్మాణానికి మార్గం సుగమం అయింది. గోదావరి నదిపై మూడు బ్యారేజీల నిర్మాణానికి తెలంగాణ,మహారాష్ట్ర ముఖ్యమంత్రులు కేసీఆర్, దేవేంద్ర ఫడ్నవీస్ మధ్య తాజా ఒప్పందాలతో గోదావరిలో హక్కుగా ఉన్న 954 టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకునే అవకాశం లభించింది.

తెలంగాణ రైతులకు జీవధారగా మారే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే దాదావు 235 టీఎంసీల నీళ్లు అందుబాటులోకి వస్తాయి. గోదావరి నది నుంచి 90 రోజులపాటు రోజూ రెండు టీఎంసీల నీరు చొప్పున 195 టీఎంసీల నీటిని మళ్లించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ ప్రాజెక్టు నీటితో రాష్ట్రంలో 40 లక్షల ఎకరాలకు పైగా సాగునీరందనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు పనులు రాత్రంబవళ్లూ యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయి. బ్యారేజీ, రిజర్వాయర్ నిర్మాణానికంటే ముందే పంప్ హౌస్‌లు నిర్మించి, గోదావరి జలాలను ఎత్తిపోయడంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఒకవైపు పంప్ హౌస్‌లు, బ్యారేజీల స్థలాల పరిశీలనపై కసరత్తు చేయడంతో పాటు మరో వైపు పంపులు, మోటర్ల తయారీ నిర్ణీత సమయంలోనే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి 80 వేల ఎకరాల భూమిని సేకరించగా, ఇందులో 7,828 ఎకరాల అటవీభూమి ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో మొత్తం 141 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో 3 బ్యారేజీలు, 16 రిజర్వాయర్లు, 20 లిఫ్టులను నిర్మిస్తున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన 12 బ్లాకుల్లో1531 కిలోమీటర్ల మేర ప్రధాన కాల్వలు, 203 కిలోమీటర్ల మేర సొరంగాల పనులు రాత్రింబవళ్లూ సాగుతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో సుమారు 4 వేల మందికి పైగా కార్మికులు షిఫ్టులలో పనిచేస్తున్నారు. ఖమ్మం జిల్లా ఇల్లెందు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి మండలం రోళ్ల పాడు గ్రామం వద్ద శ్రీ సీతారామ సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు, పాల్వంచ, కొత్తగూడెం డివిజన్లు, ఖమ్మం జిల్లా సత్తుపల్లి, ఖమ్మం డివిజన్లలోని అటవీప్రాంతాలలో సీతారామ ప్రాజెక్టులో భాగంగా కాల్వలు, సొరంగ మార్గాలు, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు అటవీ సంరక్షణ చట్టం కింద అనుమతులనిచ్చింది.

తెలంగాణ ప్రభుత్వం 11 నెలల రికార్డు సమయంలో పూర్తి చేసిన సాగునీటి పథకం, భక్త రామదాసు పథకం. ఖమ్మం జిల్లా పాలేరులో భక్త రామదాసు ఎత్తిపోతల పథకానికి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. భూసేకరణలో జాప్యం కాకుండా చర్యలు చేపట్టారు. పైపులైన్లు, పంప్ హౌస్, అప్రోచ్ ఛానల్, సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని సమాంతరంగా చేపట్టారు. సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని కేవలం 100 రోజుల్లోనే పూర్తి చేశారు. మంత్రులు, అధికారులు, ఇంజినీర్లు, వర్కింగ్ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేసి కేవలం 11 నెలల కాలంలోనే పథకాన్ని పూర్తి చేసి దేశ చరిత్రలో రికార్డు సృష్టించారు. నిర్దేశించుకున్న లక్ష్యాని కంటే 2 నెలల ముందుగానే ప్రాజెక్టు పూర్తి చేశారు. 2017 జనవరి 23వ తేదీన ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించారు. భక్త రామదాసు పేరిట నిర్మించిన ఈ ప్రాజెక్టును 2017 జనవరి 31న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ పథకం ద్వారా తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం రూరల్, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలాలకు సాగునీరు అందనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 60 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు వరప్రదాయని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 35 వేల కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ పథకం పనులు శరవేగంగా సాగుతున్నాయి. పాలమూరు ప్రాజెక్ట్ పూర్తయితే మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో 12.5 లక్షల ఎకరాలకు సాగునీరు, 1100 గ్రామాలకు, హైదరాబాద్ కు తాగునీరు అందుతుంది. ఐదు దశల్లో నీటిని ఎత్తిపోసి సాగు, తాగు అవసరాలు తీర్చేలా ప్రాజెక్ట్ ను డిజైన్ చేశారు. మొదటి దశ ఎత్తిపోతలతో నార్లాపూర్ జలాశయానికి, అక్కడి నుంచి రెండో దశలో ఏదుల రిజర్వాయర్ కు ఆరున్నర టీఎంసీల నీటిని మళ్లిస్తారు. మూడోదశలో వట్టెం ప్రాజెక్టుకు, అక్కడి నుంచి గ్రావిటీతో కరివెన జలాశయానికి నీటిని పంపేలా ఇంజనీర్లు డిజైన్ చేశారు. నాలుగో దశలో 5 లక్షల 42 వేల ఎకరాలకు సాగునీటితోపాటు హైదరాబాద్ కు తాగునీరు అందించనున్నారు. ఐదో దశలో ఉదండాపూర్ జలాశయం నుంచి నీటిని మళ్లించి లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్ట్ నింపుతారు. దీంతో 4 లక్షల 13వేల ఎకరాలకు సాగునీరందుతుంది.

ఎన్నో ఏళ్లుగా ఫ్లోరైడ్ తో బాధపడుతున్న నల్లగొండ జిల్లా ప్రజల కోసం డిండి ప్రాజెక్టు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు ద్వారా 3.41 లక్షల ఎకరాలకు సాగునీరందుతుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో 2 జిల్లాలకు ప్రయోజనం చేకూరనుంది. ఉమ్మడి రాష్ట్రంలో మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న నాగర్ కర్నూల్ జిల్లా, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, స్వరాష్ట్రంలో మూడేళ్ళలోనే కార్యరూపం దాల్చింది. తెలంగాణలో కోటి ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. మన రాష్ట్రానికున్న నీటి కేటాయింపులకు అనుగుణంగా కాళేశ్వరం, పాలమూరు, డిండి, శ్రీ సీతారామ ఎత్తిపోతల పథకాలను త్వరితగతిన నిర్మించడానికి ప్రభుత్వం అహర్నిశలూ కృషి చేస్తున్నది. ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు, నిర్మాణంలో ఉండి నత్తనడకన నడుస్తున్న ప్రాజెక్టుల పనులను ప్రభుత్వం వేగవంతం చేసి, నిధులు కేటాయించింది.

రాష్ట్రంలో నిర్మిస్తున్న నీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై రెండో పర్యాయం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తక్షణమే కేసీఆర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం, ఎస్ఆర్ఎస్పి పునరుజ్జీవన పథకంలో భాగంగా చేపట్టిన నిర్మాణాలపై కూలంకశంగా చర్చించారు. అధికారులకు తగు సూచనలు చేశారు. కాళేశ్వరం పనుల్లో జాప్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని ఆయన హెచ్చరించారు. పనులను ప్రత్యక్షంగా చూసేందుకు ప్రాజెక్టు పరిధిలోని బ్యారేజిలు, పంప్ హౌస్‌ల నిర్మాణ ప్రాంతాలను సందర్శించారు సీఎం.

రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ శ్యాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రిటైర్డు ఇంజనీర్ల బృందం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు, పంప్ హౌస్‌ల నిర్మాణ పనులను పరిశీలించింది. ముఖ్యమంత్రి సందర్శన అనంతరం, కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని బ్యారేజిలు, పంప్ హౌస్‌ల నిర్మాణాలన్నీ మార్చి చివరి నాటికే పూర్తిచేయాలని ఆయన ఇరిగేషన్ అధికారులను, వర్క్ ఏజెన్సీలను ఆదేశించారు. గోదావరిలో కాఫర్ డ్యామ్ ఏర్పాటు చేసుకుని ఏప్రిల్ నెలలో ట్రయల్ రన్ నిర్వహించాలని చెప్పారు. ఈ వర్షాకాలంలోనే గోదావరి నీటిని మిడ్ మానేరు వరకు ఎత్తిపోసేలా ప్రణాళిక వేసుకుని, అమలు చేయాలని సూచించారు. రైతులు సాగునీటి కోసం ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాళేశ్వరం ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాల్సిన అవసరాన్ని గుర్తించాలని అధికారులకు సూచించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌ల నిర్మాణంతో పాటు పంప్ హౌస్‌ల నిర్మాణం పనులు, మోటార్ల ఏర్పాటు పనులన్నీ సమాంతరంగా పూర్తి కావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మార్చి 31 వరకు ప్రధానమైన పనులన్ని పూర్తిచేసి ఏప్రిల్, మే నెలల్లో ఇతర సమస్యలన్నింటిని పరిష్కరించుకుని ఎట్టి పరిస్థితుల్లోను జూన్ లో సాగునీరు అందించడానికి సిద్ధం కావాలని సీఎం సూచించారు.

బలీయమైన మత విశ్వాసాలు



శిరందాసు నాగార్జున,
9440222914

- హక్కులను వదులుకోవడానికి సిద్ధపడిన మహిళలు
- శబరిమలలో ఆరని నిరసన జ్వాలలు
- మరో పక్క తలాక్‌పై సుప్రీం తీర్పు
- ఆదేశాల అనంతరమూ తలాక్ చెప్పిన 45 మంది

మత విశ్వాసాలు చాలా బలీయమైనవి. మత విశ్వాసాలను నమ్మేవారు హక్కులను వదులుకొని బానిసలుగా బతకడానికి సిద్ధపడతారు. మతం మత్తు మందు అని కమ్యూనిస్టు సిద్ధాంత కర్త కారల్ మార్క్స్ అన్నారు. మతం ఒక భ్రమ, అశాస్త్రీయమైనది అని ఏంగెల్స్ అన్నారు. వారు అధ్యయనం చేసింది క్రైస్తవ, ఇస్లాం, యూదు మతాలనైనప్పటికీ మత విశ్వాసాలన్నీ ఆశాస్త్రీయమేనవే. ప్రపంచంలో ఏ మతం మనుషులను మనుషులుగా చూడలేదు. మతాల పెద్దలు ప్రజాస్వామ్య, సామ్యవాద ఉద్యమాలను తొక్కేశారు. విజ్ఞాన పరిశోధనలను వెలుగులోనికి రానివ్వలేదు. కొన్ని మతాలు మనుషులను జాతులుగా విడగొట్టి హీనంగా చూస్తే, హిందూ మతం కులాల పేరుతో అంటరానితనం పాటించి అత్యంత దారుణంగా హింసించింది. ఇక్కడ చాలా కాలం మనువాద సిద్ధాంతం రాజ్యమేలింది. ప్రపంచంలోని దాదాపు అన్ని మతాలు మహిళలను తక్కువగానే చూశాయి. చూస్తున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తలు కోపర్నికస్, గెలీలియో, జాన్ కెప్లర్, బ్రూనో వంటి వారు క్రైస్తవులైనప్పటికీ ఆ మత పెద్దలే వారిని చిత్రహింసలకు గురిచేసి ప్రాణాలు తీశారు. వారి పరిశోధనా పత్రాలు, గ్రంథాలపై నిషేధం విధించారు. వాటిని తగులబెట్టారు. మత విశ్వాసాలు ప్రపంచ అభివృద్ధిని వందల ఏళ్లు వెనక్కు నెట్టేశాయి. మన దేశం ఇప్పుడు రెండు మతాలకు సంబంధించి రెండు ప్రధాన సమస్యలను ఎదుర్కొంటోంది. ఆ సమస్యలు రెండూ మహిళల సమానత్వానికి సంబంధించినవే. 21వ శతాబ్దంలో భారత్ వంటి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం ఇటువంటి సమస్యలను ఎదుర్కోవడం అత్యంత దారుణం. ఈ మత విశ్వాసాలు రాజకీయాలను కూడా ప్రభావితం చేసే స్థాయికి ఎదగడం బాధాకరం. దేశంలో న్యాయంపై మతం, రాజకీయాలు పైచేయి సాధించడానికి ప్రయత్నించడం దురదృష్టకరం.

కేరళ రాష్ట్రంలోని శబరిమల అయ్యప్ప ఆలయంలోకి మహిళలకు ప్రవేశం కల్పిస్తూ 2018 సెప్టెంబర్ 28న ఐదుగురు జడ్జిలతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం కీలక తీర్పు ఇచ్చింది. చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా తీర్పును చదివారు. చట్టాలు, సమాజం అందరినీ గౌరవించాలి. దైవత్వం లింగ విబేధాలు చూపించదు. అన్ని వయస్సుల మహిళలు శబరిమల ఆలయంలోకి వెళ్లవచ్చు. భారత దేశంలో మహిళలను దేవతలతో కొలుస్తారు. అలాంటప్పుడు లింగ బేధం చూపలేం. మహిళను తక్కువగా చేసి చూడలేం. మతం అనేది ప్రాథమిక జీవన విధానంలో భాగం. మతం విషయంలో మహిళలకు సమాన హక్కులు ఉండాల్సిందే. శారీరకమైన మార్పులను సాకుగా చూపి మహిళలపై వివక్ష చూపించడం సరికాదు. మహిళలను శబరిమల ఆలయంలోకి ప్రవేశించడాన్ని నిరాకరించడం అంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 25లను ఉల్లంఘించినట్లే అని ఆ తీర్పులో పేర్కొన్నారు. ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో నలుగురు ఈ తీర్పుతో అంగీకరించగా, ఏకైక మహిళా జడ్జి జస్టిస్ ఇందూ మల్హోత్రా భిన్నమైన అభిప్రాయాన్ని వెల్లడించడం విశేషం. సతీసహగమనం లాంటి సామాజిక రుగ్మతలు మినహా మతపరమైన విధానాలను తొలగించే దానిపై నిర్ణయం తీసుకునే అంశం కోర్టుకు సంబంధించినది కాదన్నారు. దేశంలో లౌకిక వాతావరణాన్ని కల్పించేందుకు బలంగా నాటుకుపోయిన మతపరమైన ఆచారాల్లో మార్పు చేయవద్దన్నారు. సుప్రీం కోర్టు తీర్పుని దేవస్థానం బోర్డు స్వాగతించింది. తీర్పుపై బోర్డు రివ్యూ పిటిషన్ కూడా వేయదలుచుకోలేదు.

అయితే అయ్యప్ప భక్తులు ఈ తీర్పుని వ్యతిరేకించారు. కేరళ రాష్ట్రంలో నిరసన ప్రదర్శనలు చేశారు. మహిళల చేత కూడా చేయించారు. ఆందోళనలు చేశారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆలయంలో ప్రవేశించడానికి ప్రయత్నించిన మహిళలను అడ్డుకున్నారు. వారిపై దాడులు కూడా చేశారు. దాంతో వారు వెనుదిరిగి వెళ్లిపోయారు. ఎవరి హక్కులనైతే కాపాడటానికి అత్యున్నత న్యాయస్థానం ప్రయత్నిస్తోందో వారు కూడా ఆ హక్కులు వద్దనడం మత మౌఢ్యానికి నిదర్శనం. ఈ నేపథ్యంలో స్త్రీ-పురుష సమానత్వం, సామాజిక సంస్కరణలపై ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకునేందుకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వనితా మతిల్ పేరుతో భారీ మానవహారాన్ని ఏర్పాటు చేశారు. 2019 జనవరి 1వ తేదీ సాయంత్రం సముద్ర తీరం వెంబడి రహదారులపై ఉత్తరాన కాసర్‌గాడ్ నుంచి దక్షిణాన తిరువనంతపురం వరకు 620 కిలోమీటర్ల పొడవున దాదాపు 40 లక్షల మందికి పైగా మహిళలు భారీ మానవహారంలో పాల్గొన్నారు. మహిళా శక్తి ప్రదర్శనలో కేరళ ప్రభుత్వం చూపిన చొరవ అభినందనీయం.


చివరకు జనవరి 2వ తేదీ తెల్లవారుజామున 3.45 గంటలకు కొందరి రక్షణతో 50 ఏళ్ల లోపు వయసున్న ఇద్దరు మహిళలు బిందు అమ్మిని(40) కనకదుర్గ(39) తొలిసారిగా ఆలయం లోపలకు ప్రవేశించారు. దీంతో రెచ్చిపోయిన హిందూ మత సంస్థలు, అయ్యప్ప భక్తులు ఆందోళనకు దిగారు. ఈ నెల 3వ తేదీ కేరళ బంద్ కు పిలుపు ఇచ్చారు. ఆ రాష్ట్రంలో ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సంఘటలకు రాజకీయ రంగు పులుముకున్నది.

ఇక రెండవది ముస్లింలకు చెందిన ట్రిపుల్ తలాక్ అంశం. ఇది కూడా స్త్రీ-పురుష సమానత్వానికి చెందినదే. ముస్లింలలో భర్తలు భార్యలకు విడాకులు ఇవ్వడం అత్యంత సులభమైన పని. ఏకపక్షమైనది. న్యాయస్థానంతో సంబంధం లేకుండా ఎలాంటి కారణం చెప్పకుండా ఏకపక్షంగా భర్త మూడుసార్లు తలాక్ చెప్పి ఇచ్చే విడాకులను తలాక్ అంటారు. మరో మూడు రకాలుగా కూడా భార్యాభర్తలు విడిపోతారు. ఈ తలాక్ పద్ధతే అత్యంత దారుణమైనది. భార్యను నిరాశ్రయురాలిని చేస్తుంది. భర్తకు భార్య తలాక్ పద్ధతిలో విడాకులు ఇచ్చే అవకాశం లేదు. ట్రిపుల్ తలాక్‌ను సుప్రీంకోర్టు 2017లో రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. అయినా ఈ సంప్రదాయం ఇంకా కొనసాగుతోంది. ఈ తీర్పు వెలువడిన తరువాత కూడా దేశవ్యాప్తంగా దాదాపు 45 మంది భర్తలు తమ భార్యలకు తలాక్ చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు వారికి అండగా నిలవలేకపోయింది. తలాక్ చెప్పిన భర్త మరో పెళ్లి చేసుకుంటున్నాడు. సరైన చట్టాల రూపకల్పన ద్వారా స్త్రీ-పురుషులిద్దరికీ సమాన న్యాయం అందించవలసిన బాధ్యత పార్లమెంటుపై ఉంది. ముస్లిం పర్సనల్ లా తప్ప అన్నివర్గాల పర్సనల్ లాలను పార్లమెంటు సంస్కరించింది. ముస్లిం పర్సనల్ లా సంస్కరణ కోసం ముస్లిం మహిళలే దశాబ్ద కాలంగా ప్రయత్నాలు చేశారు.



వారు సంఘటితమై సమాన న్యాయం కోసం ఖురాన్ బోధనలు, రాజ్యాంగ నిబంధనలపై అవగాహనను పెంచేందుకు ప్రయత్నించారు. ప్రభుత్వానికి వినతి పత్రాలు కూడా అందజేశారు. సంప్రదాయ ముస్లిం మతపెద్దలు ముస్లిం మహిళల డిమాండ్లను అసలు పట్టించుకోలేదు. హిందూ, క్రైస్తవ, జైన్ మహిళలతో సమానంగా ముస్లిం మహిళలకు కూడా న్యాయం అందించాలన్న అంశంపై దేశంలోని రాజకీయ పార్టీలలో ఏకాభిప్రాయంలేదు. ఈ నేపథ్యంలో ముస్లిం మహిళలకు న్యాయం చేసే తలాక్ బిల్లు (ముస్లిం మహిళల వివాహ హక్కుల పరిరక్షణ బిల్లు) 2018 డిసెంబర్ 27న లోక్‌సభలో 245 ఓట్లతో ఆమోదం పొందింది. అయితే పలు విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. ఈ బిల్లుని డిసెంబర్ 31న కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ప్రవేశ పెట్టింది. అయితే విపక్ష పార్టీల సభ్యులు బిల్లును అడ్డుకున్నారు. దీనిపై సభలో గందరగోళం నెలకొనడంతో చైర్మన్ సభను జనవరి 2కు వాయిదా వేశారు. రాజ్యసభలో ఈ బిల్లు భవితవ్యం అనిశ్చితిలో పడింది. ఈ బిల్లుకు యథాతథంగా మద్దతు ఇవ్వం అని కాంగ్రెస్ ప్రకటించింది. బిల్లుని జాయింట్ సెలక్షన్ కమిటీకి పంపాలని డిమాండ్ చేస్తోంది. వివిధ కారణాల రీత్యా విపక్షాలు ఈ బిల్లుకు మద్దతు తెలుపడంలేదు. పూర్తిగా వ్యతిరేకించడంలేదు. బిల్లులో మార్పులు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. కొందరు ముస్లిం మహిళలు కూడా దీనిని వ్యతిరేకించి నిరసన ప్రదర్శనలు చేయడం శోచనీయం.

ఈ బిల్లుపై తలెత్తిన వివాదం రాజకీయ రంగు పులుముకుంటోంది. ఆ కారణంగా ముస్లిం బాధిత మహిళలు నష్టపోతారు. మత విశ్వాసాలు ఎంత బలీయంగా ఉంటాయో, ప్రభుత్వాలను కూడా ఎలా ఇరుకున పెడతాయో, రాజకీయాలను కూడా ఎలా శాసిస్తాయో ఈ సంఘటనల ద్వారా స్పష్టమవుతోంది.



అమెరికా లైట్‌హౌస్‌లో ఉద్యోగం; రూ. 91.6 లక్షల ఆఫర్

వాషింగ్టన్: అమెరికాలోని ద్వీపం ఒకటి బ్రహ్మాండమైన ఉద్యోగం ఆఫర్ చేస్తోంది. శాన్‌ఫ్రాన్సిస్కో సముద్ర తీరంలో ఉన్న చారిత్రక లైట్ హౌస్‌ను చూసుకోగలిగే ఉద్యోగం కోసం ఏకంగా 91.6 లక్షలను వేతనంగా ఆఫర్ చేస్తోంది. ఈ వేతనం ఇద్దరు ఉద్యోగుల కోసం ఉద్దేశించినది. దీనిని ఇద్దరికీ సమానంగా పంచుతారు. లైట్‌హౌస్ నిర్వహణ, ఆహార సరఫరా, అతిథులను మెయిన్‌ల్యాండ్ నుంచి ఐలాండ్‌కు తీసుకెళ్లడం, తీసుకురావడం వంటి పనులు చూసుకోవాల్సి ఉంటుంది. ఈ లైట్‌హౌస్‌ను 1874లో నిర్మించారు. 1960లలో ఆధునికీకరించారు. ఉద్యోగార్థులు భార్యాభర్తలైతే మరింత బాగుంటుందని ఈస్ట్ బ్రదర్ లైట్ స్టేషన్ తన ప్రకటనలో పేర్కొంది. రెండు ఖాళీలు మాత్రమే ఉన్నాయని, జంటలకే తమ మొదటి ప్రాధాన్యం అని వివరించింది. ఇద్దరి కోసం కేటాయించే గది చిన్నదే అయినా, రెండేళ్లపాటు కావాల్సినంత సమయాన్ని ఇక్కడ ఎంజాయ్ చేయవచ్చని పేర్కొంది. యూఎస్ కోస్ట్‌గార్డు లైసెన్స్ తప్పనిసరి అని తెలిపింది. ఇది నిస్సందేహంగా అద్భుతమైన ఉద్యోగమని వివరించింది.

బిజినెస్


10-1-2019 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	36,198.13
గరిష్ఠం	36,236.70
కనిష్ఠం	35,734.01
ముగింపు	**36,106.50**
మార్పు (పా)	-106.41
మార్పు (శా)	-0.29

&

నిఫ్టీ	
ఆరంభం	10,859.35
గరిష్ఠం	10,859.35
కనిష్ఠం	10,803.70
ముగింపు	**10,821.60**
మార్పు (పా)	-33.55
మార్పు (శా)	-0.31

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,321.38	-29.51	-0.26
S&P BSE SENSEX Next 50	32,742.13	+130.51	+0.40
S&P BSE 100	11,110.03	-18.54	-0.17
S&P BSE Bharat 22 Index	3,485.56	-8.92	-0.26

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
WABAG	320.85	+42.05	+15.08
LINDEINDIA	745.65	+57.55	+8.36
RCF	66.80	+4.05	+6.45
GET&D	311.85	+18.05	+6.14
HCC	13.38	+0.75	+5.94

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
TATASTEELPP	53.60	-5.95	-9.99
REDINGTON	83.10	-2.95	-3.43
IDBI	62.70	-2.00	-3.09
NAUKRI	1,579.80	-47.55	-2.92
DBCORP	177.45	-5.20	-2.85

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
HDFC	1979.00	984.47	4974557
UBL	1378.35	85.02	622775
YESBANK	186.70	70.79	3795189
AMBUJACEM	212.45	65.05	3065591
SBIN	304.65	43.32	1420815

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	70.4418	యూరో	80.7099
యన్	64.71	పౌండ్	89.7231

చిన్న వ్యాపారులకు పెద్ద ఊరట

జీఎస్టీ పన్ను విధింపు పరిమితిని పెంచుతూ కేంద్ర ఆర్థిక శాఖ నిర్ణయం

● రూ. 20 లక్షల నుంచి రూ. 40 లక్షలకు పెంపు ● జీఎస్టీ మండలి 32వ సమావేశం ● చిరు వ్యాపారులకు జీఎస్టీ నుంచి ఊరట ● కాంపోజిషన్ పరిమితి పెంపు ● పెరిగిన ముడి చమురు ధరలు ● నష్టాల్లో ముగిసిన మార్కెట్లు ● 106 పాయింట్లు పతనమైన సెన్సెక్స్ ● 33 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ 2 శాతం పైగా నష్టపోయిన బ్యాంకింగ్ సూచీలు




న్యూఢిల్లీ: జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపార పరిమితిని పెంచుతూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. దీంతో చిరు వ్యాపారులకు జీఎస్టీ నుంచి ఊరట లభించనుంది. గురువారం నాడు జీఎస్టీ మండలి 32వ సమావేశం ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల వ్యాపారులకు లాభం చేకూరే విధంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీనిలో భాగంగా ప్రస్తుతమున్న పరిమితిని రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచుతున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ ప్రకటించారు. జీఎస్టీ మండలి సమావేశానంతరం జైట్లీ మాట్లాడుతూ.. కాంపోజిషన్ పరిమితిని రూ.కోటి నుంచి 1.5 కోట్లకు పెంచామని.. ఇది ఏప్రిల్ 1, 2019 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. కాంపొజిషన్ పథకం కింద ప్రతి మూడు నెలలకొకసారి వ్యాపారులు పన్ను చెల్లించాలని.. అయితే రిటర్న్ మాత్రం ఏడాదికి ఒక్కసారే దాఖలు చేయాలని వెల్లడించారు.

నష్టాల్లో ముగిసిన మార్కెట్లు: అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెగిగాయి. ఒక బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ధర 60 డాలర్లను దాటింది. మరోవైపు, కార్పొరేట్ కంపెనీల మూడో త్రైమాసిక ఫలితాలు వెలువడనుండటంతో... ఇన్వెస్టర్లు వేచి చూసే ధోరణిని అవలంబించారు. వీటి ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాలను మూటగట్టుకున్నాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి... సెన్సెక్స్ 106 పాయింట్లు పతనమై 36,106కి పడిపోయింది. నిఫ్టీ 33 పాయింట్లు కోల్పోయి 10,821 వద్ద స్థిరపడింది. ఇండస్ ఇండ్ బ్యాంక్, కొటక్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఎస్బీఐలు 2.36 శాతం వరకు నష్టపోయాయి. ఓఎన్జీసీ, మారుతి సుజుకి, సన్ ఫార్మా, హీరో మోటో కార్ప్ లు 1.31 శాతం వరకు నష్టాలను మూటగట్టుకున్నాయి. మరోవైపు టాటా మోటార్స్, ఎన్టీపీసీ, ఇన్ఫోసిస్, యస్ బ్యాంక్, ఎల్ అండ్ టీ, భారతి ఎయిర్ టెల్ లు టాప్ గెయినర్స్ గా నిలిచాయి.

భార్యకు విడాకులిచ్చిన జెఫ్ బెజోస్

● సోషల్ మీడియాలో తెలిపిన అమెజాన్ సీఈఓ ● 25 ఏళ్ల వైవాహిక బంధానికి స్వస్తి ● ఇక తామిద్దరం స్నేహితులమేనన్న బెజోస్ ● తన జీవితంలో జరిగిన అతిపెద్ద మార్పుని వెల్లడి



వాషింగ్టన్: ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ సీఈఓ జెఫ్ బెజోస్ సంచలన ప్రకటన చేశారు. ప్రపంచంలో అత్యంత సంపన్నుడైన ఆయన తన భార్య మెకంజీతో విడాకులు తీసుకుంటున్నట్లు తెలిపారు. 25 ఏళ్ల వైవాహిక బంధం తర్వాత వారు విడిపోవాలని నిర్ణయించుకున్నారు. సుదీర్ఘ కాలం ప్రేమతో జీవితాన్ని పంచుకున్న తాము పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నామని, తాము ఇక స్నేహితులుగా కొనసాగుతామని జెఫ్, మెకంజీ సంయుక్తంగా ట్వీట్ చేశారు. తమ జీవితాల్లో జరిగిన అతి పెద్ద మార్పు గురించి ప్రజలకు తెలియజేయాలనుకుంటున్నాం అని తెలిపారు.

25 ఏళ్లుగా తాము కలిసి ఉండడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని బెజోస్ పేర్కొన్నారు. ఇప్పుడు మంచి స్నేహితులుగా, కుటుంబ సభ్యులుగా ఉంటామన్నారు. మెకంజీ రచయిత్రి. ఆమె రెండు పుస్తకాలు రాశారు. అమెజాన్ తొలి నాళ్లలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఆమె కూడా ఒకరు. 2014లో వేధింపులకు వ్యతిరేకంగా బై స్టాండర్డ్ ఉద్యమాన్ని ప్రారంభించారు. జెఫ్, మెకంజీ దంపతులకు నలుగురు పిల్లలు ఉన్నారు. గత కొన్నేళ్లుగా మెకంజీ కంపెనీకి సంబంధించిన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం లేదు. కేవలం జెఫ్ దంపతులు నిర్వహించే కొన్ని సామాజిక కార్యక్రమాల్లో మాత్రమే కనిపిస్తున్నారు.

ఈ ప్రకటనతో అమెజాన్‌లో వాటాదారులు, పెట్టుబడిదారులు షాక్‌కు గురయ్యారు. విడాకుల అంశం అమెజాన్ విషయంలో ఎలాంటి ప్రభావం చూపుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఈ వారంలోనే అమెజాన్ మైక్రోసాఫ్ట్‌ను దాటి ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా మారింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ల జాబితాలో బెజోస్ 137 బిలియన్ డాలర్ల సంపదతో తొలి స్థానంలో ఉన్నారు. ఇప్పుడు భార్యతో విడాకుల నేపథ్యంలో డబ్బు విషయంలో సెటిల్‌మెంట్లు జరిగితే బెజోస్ సంపద తగ్గుతుంది.

ఉద్యోగార్థులకు 'మ్యాడ్ గై ల్యాబ్స్' తోడ్పాటు



హైదరాబాద్: రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే వారికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే మొబైల్ మ్యాడ్ గై ల్యాబ్స్ తన వంతు సహకారాన్ని అందించనుంది. నేటి డిజిటల్ శకంలో ఎడ్-టెక్ సొల్యూషన్స్ సంప్రదాయక తరగతి గది శిక్షణకు గట్టిపోటీని అందిస్తున్నాయి. తెలంగాణ పంచాయత్ సెక్రటరీ, టీఎస్‌పీఎస్సీ బిల్ కలెక్టర్, టీఎస్‌పీఎస్సీ ఆఫీసర్, ప్రొఫెసర్, టీఎస్‌పీఎస్సీ వీఆర్వోలతో పాటుగా ఆంధ్రప్రదేశ్ పంచాయత్ సెక్రటరీ వంటి ఎన్నో ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న వారికి ఈ యాప్ తోడ్పడుతుంది. జనరల్ నాలెడ్జ్ అగ్రిగేటర్ యాప్ గా ప్రారంభమయ్యే మ్యాడ్ గై ల్యాబ్స్ నేడు అన్నిరకాల ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యేవారికి తోడ్పడే ఎడ్ టెక్ యాప్‌గా రూపాంతరం చెందింది.

హువీయ్ వై 9 2019 స్మార్ట్ ఫోన్ ఆవిష్కరణ



న్యూఢిల్లీ: హువీయ్ కన్స్యూమర్ బిజినెస్ గ్రూప్, ఇండియా తమ హువీయ్ వీ9 2019 స్మార్ట్‌ఫోన్‌ను ఆవిష్కరించినట్లు వెల్లడించింది. అసాధారణ వినోదానుభవాలను అందించడంలో తమ తాజా ఆఫరింగ్ ఇది. ప్రీమియం నాణ్యత, అత్యున్నత అనుభవాలను అందించడంపై అ'దికంగా దృష్టి కేంద్రీకరించిన హువీయ్ తమ ప్రవేశ దశ ఫ్లాగ్‌షిప్ ఫోన్ వై9 2019ను విడుదల చేసింది. దీనిలో 6.5 అంగుళాల స్క్రీన్, 3డీ కర్డ్వ్ డిజైన్, శక్తివంతమైనబ్యాటరీ, అత్యాధునిక క్వాడ్ కెమెరా, ఫ్లాగ్‌షిప్ లెవల్ క్రాఫ్ట్‌మెన్‌షిప్ వంటివి అత్యధిక మన్నికను అందిస్తుంది. హువీయ్ పరికరాలకు అంతర్జాతీయంగా అత్యున్నత శ్రేణి నాణ్యత, మన్నిక పరంగా గుర్తింపు ఉంది. ఈ స్మార్ట్‌ఫోన్ అత్యంత ధృడమైన మెటీరియల్‌ను స్వీకరించడం వల్ల మెరుగైన టచ్ అనుభవాలను అందిస్తుంది.

విమాన ప్రయాణికులకు ఎయిర్ ఇండియా శుభవార్త



న్యూఢిల్లీ: విమాన ప్రయాణికులకు ఎయిర్ ఇండియా శుభవార్త వెల్లడించింది. తమ విమానాల్లోని బిజినెస్ క్లాస్‌లో సీట్లు ఖాళీగా ఉండటం వల్ల నష్టాల్లో ఉన్న ఎయిర్ ఇండియా ప్రయాణికులను ఆకట్టుకునేందుకు కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. ఎకానమీ క్లాస్ టికెట్లు పొందిన ప్రయాణికులు బిజినెస్ క్లాస్ లో ఖాళీ ఉంటే అప్ గ్రేడ్ చేసే కొత్త పథకాన్ని ఎయిర్ ఇండియా ఆరంభించింది. అమెరికా, యూరోప్, ఆస్ట్రేలియా, జపాన్, హాంగ్ కాంగ్ దేశాలతోపాటు దేశంలోని ఆరు మెట్రో నగరాలకు ప్రయాణించే ఎకానమీ క్లాస్ ప్రయాణికులు బిజినెస్ తరగతిలో ఖాళీ ఉంటే 75 శాతం ఆదాతో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నట్లు ఎయిర్ ఇండియా సీఎండీ ప్రదీప్‌సింగ్ ఖరోలా వెల్లడించారు.

మైక్రో వ్యాపారులకు ఆయ్ ఫైనాన్స్ చేయూత

న్యూఢిల్లీ: క్యాపిటల్ జి ద్వారా బలపరచిన ఫిన్ టెక్ లెండర్ అయిన ఆయ్ ఫైనాన్స్ 100,000 మైక్రో బిజినెస్లకు వర్కింగ్ క్యాపిటల్ రుణాలను అందించి వారి వ్యాపారాన్ని శక్తివంతం చేసినట్లు ప్రకటించింది. నూతనమైన క్లస్టర్ ఆధారిత అండర్ రైటింగ్‌ను ఉపయోగించి ఇటువంటి పరివర్తన రుణాలు, సూక్ష్మరంగ సంస్థలలో వృద్ధి, తిరిగి నిశ్శబ్దాన్ని ఇవ్వటానికి వీలు కల్పిస్తున్నాయి. భారతదేశంలో 57 మిలియన్ల మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజెస్ ఉన్నాయి, అవి 16 ట్రిలియన్ డాలర్ల నిధుల కొరత వల్ల సంపద కాలేక పోతున్నాయి. 'మిస్సింగ్ మిడిల్' కు సరసమైన ధర వద్ద కలువుకొని ఉన్న ఫైనాన్స్ అందించడం ద్వారా, ఆయ్ ఫైనాన్స్ విజయవంతంగా భారతదేశంలో చారిత్రకంగా పరిగణించలేని సమస్యను పరిష్కరించింది.

'ఈజీ యూనివర్సల్ టీవీ రిమోట్' సహా 85 యాప్స్‌ను తొలగించిన ప్లే స్టోర్

న్యూఢిల్లీ: స్మార్ట్ ఫోన్లలో డేటాకు హాని కలిగిస్తున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో మొత్తం 85 యాప్స్ ను ప్లే స్టోర్ నుంచి తొలగించినట్లు గూగుల్ పేర్కొంది. వీటిల్లో దాదావు 50 లక్షలకు పైగా డౌన్ లోడ్లను పొందిన 'ఈజీ యూనివర్సల్ టీవీ రిమోట్' కూడా ఉండటం గమనార్హం. గేమ్, టీవీ, రిమోట్ కంట్రోల్ సిమ్యులేటర్ కేటగిరీలో యాడ్ వేర్ కలిగుండే యాప్స్ వల్ల సెల్ ఫోన్లలోని డేటా తస్కరించబడుతోందని గూగుల్ పేర్కొంది. ఈ యాడ్ వేర్ ద్వారా ప్రకటనలు ఫుల్ స్క్రీన్ లో కనిపిస్తుంటాయని, యాప్‌లు మొబైల్ బ్యాక్ గ్రౌండ్ లో పని చేస్తుంటాయని తెలిపింది. దాదావు 90 లక్షల మందికి పైగా వీటిని డౌన్ లోడ్ చేసుకున్నారని, ఇవి మొబైల్ స్క్రీన్ అన్ లాకింగ్ యాక్షన్ ను తమ అధీనంలోకి తీసుకుని, ఫోన్ ను లాక్ చేసిన ప్రతిసారీ ప్రకటనలు చూపిస్తుంటాయని వెల్లడించింది. కాగా, తొలగించబడిన యాప్స్ లో స్పోర్ట్ టీవీ, టీవీ రిమోట్, ఏసీ రిమోట్, లవ్ స్టికర్, రిమోట్ కంట్రోల్, పార్కింగ్ గేమ్, వరల్డ్ టీవీ తదితరాలున్నాయి.

భారత్‌లో మామ్స్‌ప్రెస్సో విస్తరణ



న్యూఢిల్లీ: దేశంలో ప్రాంతీయ భాషలను వినియోగించేవారి సంఖ్య రానురాను పెరుగుతోంది. తాజాగా గూగుల్-కేపీఎంజీ అందించిన రిపోర్టు ప్రకారం 70శాతం భారతీయులు స్థానిక భాషతో కూడిన డిజిటల్ కంటెంట్‌కోసం సెర్చ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో మహిళల కోసం జనరల్ కంటెంట్‌ను అందించే అగ్రగామి సంస్థ మామ్స్‌ప్రెస్సో తాజాగా మామ్స్‌ప్రెస్సో భారత్‌ను ఆవిష్కరించింది. ఈ వేదిక మహిళకు సంబంధించిన వివరాలపై ఆడియో, వీడియో, టెక్స్‌ట్ కంటెంట్‌ను అందిస్తుంది. హిందీ, బెంగాలీ, మరాఠీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ మొదలైన భాషలలో మామ్స్‌భారత్ కంటెంట్‌ను అందిస్తుంది.

యమహా వైజెడ్-ఆర్ 15 వీ3.0 ఏబీఎస్ ఆవిష్కరణ



న్యూఢిల్లీ: ప్రముఖ యమహా సంస్థ తన ఎంట్రీ లెవెల్ సూపర్ స్పోర్ట్స్ బైక్ వైజెడ్‌ఎఫ్-ఆర్15 వీ3.0 కి చెందిన ఎబీఎస్ వేరియంట్‌ను ఆవిష్కరించింది. యమహా వైజెడ్‌ఎఫ్-ఆర్15 వీ3.0 ఏబీఎస్‌కి చెందిన ఎక్స్ షోరూం ధర రూ. 1.39 లక్షలు. డ్యూయల్ ఛానల్ ఎబీఎస్‌కు చెందిన ఈ బైక్ ధర నాన్ ఎబీఎస్ వేరియంట్ కన్నా రూ. 12,000 అధికంగా ఉంది. ఎబీఎస్ మాత్రమే కాకుండా కంపెనీ ఈ బైక్‌కు నూతన డార్క్ నైట్ కలర్ స్కీంలో ప్రవేశపెట్టింది. దీని షోరూం ధర రూ. 1.41 లక్షలు. యమహా బైక్‌లో డ్యూయల్ ఛానల్ ఎబీఎస్‌కు మెకానికల్‌గా ఎటువంటి మార్పులను చేయలేదు.

చౌపాల్ ఆన్ ట్విట్టర్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దేశంలో రాజకీయాలు మరింత వేడెకుతున్నాయి. రాజకీయ నేతలు సోషల్ మీడియాను వేదికగా చేసుకుని తమ భావాలను వ్యాపింపజేసేందుకు ఓటుబ్యాంకును పెంచుకునేందుకు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చౌపాల్ ఆన్ ట్విట్టర్ ఆవిష్కృతమైంది. దీనిని రాజకీయనేతలు ట్విట్టర్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేశారు. జనవరి 11 నుంచి ట్విట్టర్ ఇండియా ప్రశ్నలు, జవాబులు సిరీస్‌ను ప్రారంభించనుంది.

మారుతీ సుజుకీ కార్ల ధరలు పెంపు



న్యూఢిల్లీ: ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ మారుతీ సుజుకీ ఇండియా లిమిటెడ్ బుధవారం కార్ల ధరల పెంపుపై ప్రకటన చేసింది. కొన్ని మోడల్ కార్ల ధరలు రూ.10 వేల దాకా పెంచుతున్నట్లు వెల్లడించింది. పెరిగిన ధరలు ఈరోజు నుంచే అమలవుతాయని తెలిపింది. ముడి సరకు, విదేశీ మారకం రేట్లు పెరిగిన కారణంగా ధరలు పెంచాల్సి వచ్చినట్లు వెల్లడించింది. జనవరి 10 నుంచి ధరలు అమల్లోకి వస్తాయని స్పష్టంచేసింది. అయితే, ఏయే మోడల్ కార్లపై ధరలు పెరుగుతాయనేది మారుతీ వెల్లడించలేదు. ప్రస్తుతం మారుతీ సుజుకీ కార్ల మోడళ్లు ఆల్టో 800 నుంచి ప్రారంభమవుతున్నాయి. ఆల్టో 800 నుంచి ప్రీమియం ఎస్-క్రాస్ మోడల్స్ ధరలు రూ.2.53 లక్షల నుంచి రూ.11.45 లక్షల (ఎక్స్-షోరూం ఢిల్లీ) దాకా ఉన్నాయి.


డాక్టర్ అగర్వాల్స్ ద్వితీయ వార్షికోత్సవం



హైదరాబాద్: పూర్తి స్థాయిలో కంటి సమస్యలకు విజయవంతంగా పరిష్కారాలను అందిస్తున్న కంటిఆసుపత్రి డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ గుంటూరులో తమ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించింది. టాలీవుడ్ నటి రెజీనా కస్సాండ్రా ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొనడంతో పాటుగా కాంటెర్ వ్యాన్‌ను ప్రారంభించారు. ఇదే కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లకు హాస్పిటల్ వద్ద ఉచిత కన్సల్టేషన్ ఫిబ్రవరి 28 ,2019 వరకూ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా డాక్టర్‌అగర్వాల్స్ ఐహాస్పిటల్ ఇప్పుడు ఈహెచ్‌ఎస్‌ను ఎన్‌టీఆర్ వైద్య సేవ, ఈఎస్‌ఐ మరియు అన్ని నగదు రహిత సదుపాయాలను రోగులకు అందిస్తుంది.

సిగ్గుతో తలదించుకునే పరిస్థితి ఇది

● ఫైసల్ రాజీనామా నేపథ్యంలో బిజెపిపై చిదంబరం ఫైర్ ● ఫైసల్‌కు సెల్యూట్ చేస్తున్నా ● ఆయన వేదనను ప్రపంచం గుర్తించింది ● పాలకులు స్పందించకపోవడం దురదృష్టకరం



శ్రీనగర్ : కాశ్మీర్‌లో వరుస హత్యలు, ముస్లింలపై వివక్షను నిరసిస్తూ ఐఏఎస్ అధికారి షా ఫైసల్ రాజీనామా చేసిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంపై కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తోటి పౌరులే ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో మనం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి వస్తోందని ట్విటర్ వేదికగా ధ్వజమెత్తారు. 'షా ఫైసల్ రాజీనామా చేయడం విచారకరమే అయినా ఆయనకు నేను సెల్యూట్ చేస్తున్నా. ఫైసల్ చెప్పిన ప్రతి మాటా వాస్తవమే. ఆయన వేదనను యావత్ ప్రపంచం గుర్తిస్తుంది. కొద్ది రోజుల క్రితం పంజాబ్ మాజీ డీజీపీ జూలియో రిబెరో కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. అయినా పాలకుల నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. తోటి పౌరులే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల సిగ్గుతో, పశ్చాత్తాపంతో తలదించుకోవాల్సిన పరిస్థితి వస్తోంది' అని చిదంబరం మండిపడ్డారు. 2010 బ్యాచ్ ఐఏఎస్ టాపర్ షా ఫైసల్ (35) బుధవారం తన సర్వీసుకు రాజీనామా చేశారు. విదేశాల్లో శిక్షణ పూర్తి చేసుకుని ఇటీవలే భారత్‌కు తిరిగి వచ్చిన ఆయన ప్రస్తుతం పోస్టింగ్ కోసం నిరీక్షిస్తున్నారు. రాజీనామా విషయాన్ని బుధవారం ఆయన తన ఫేస్‌బుక్ పేజీలో వెల్లడించారు. 'కాశ్మీర్‌లో హత్యాకాండ కొనసాగుతోంది. వీటి నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం కృషి చేయడం లేదు. దేశంలో ముస్లింలు వివక్షకు, అణచివేతకు గురవుతున్నారు. వారిని ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తున్నారు. వీటన్నింటిపై పోరాడేందుకు వీలుగా సివిల్ సర్వీస్‌ను విడిచిపెట్టాలని నిర్ణయించుకున్నా' అని ఫైసల్ పేర్కొన్నారు.

అమెజాన్ ప్రైమ్‌లో 'ఫోర్ మోర్ షాట్స్ ప్లీజ్'

ముంబై: అమెజాన్ ప్రైమ్ వీడియో తాజాగా ప్రైమ్ ఒరిజినల్ సిరీస్ ఫోర్ మోర్ షాట్స్ ప్లీజ్ ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సిరీస్‌ను రంగితా ప్రతీష్ నంది రూపొందించారు. ప్రీతీష్‌నంది కమ్యూనికేషన్స్ దీనిని నిర్మించింది. అనూ మీనన్ దీనికి దర్శకత్వం వహించారు. ఈ నూతన ప్రైమ్ ఒరిజినల్ మహిళలు సైతం వివిధ వృత్తి ఉద్యోగాల్లో కీలకమవుతూ మారిపోతున్న సామాజిక సంస్కృతిని అనుకరిస్తూ, వికసిస్తూ, తిరగుబాటు ప్రకటిస్తున్న పట్టణ భారతదేశంలో యువతులకు జీవన ప్రదాతగా ఉండే మహిళా స్నేహబంధంపై తన చూపును ప్రసరిస్తుంది. మహిళలే ప్రధానంగా నటించిన, రూపొందించిన ఈ సిరీస్‌ను దేవికా భగత్ రచించారు.

తారల మధ్య తళుక్కుమన్న ప్రధాని నరేంద్ర మోడీ

న్యూఢిల్లీ : ప్రముఖ బాలీవుడ్ తారలతో ప్రధాని నరేంద్ర మోడీ దిగిన ఓ సెల్ఫీ ఇప్పుడు విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రముఖ హీరోలు, హీరోయిన్లు చుట్టూ నిలబడగా మోడీ వారి మధ్యలో నిలబడి చిరునవ్వులు చిందిస్తున్నట్టు చిత్రంలో కనిపిస్తోంది. సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించేందుకు బాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖులు గురువారం ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. ఈ సమావేశం ముగిసిన తరువాత తారలంతా కలసి ఒకే ఫోటోలో కనిపించేలా ప్రధానితో సెల్ఫీ తీసుకున్నారు. సినీ విమర్శకుడు, వాణిజ్య విశ్లేషకుడు తరణ్ ఆదర్శ్ ఈ సెల్ఫీని ట్విటర్‌లో షేర్ చేసుకున్నారు. ప్రముఖ నటులు రణ్‌వీర్ సింగ్, రణ్‌బీర్ కపూర్, అలియా భట్, కరణ్ జోహార్, రోహిత్ శెట్టి, సిద్ధార్థ్ మల్హోత్రా, వరుణ ధవన్, భూమి పడ్నేకర్, ఏక్తా కపూర్, ఆయూష్మాన్ ఖుర్రానా, అశ్వినీ అయ్యర్ తివారీ తదితరులు ఈ చిత్రంలో ఉన్నారు. పోస్ట్ చేసిన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్న ఈ ఫోటో ఈ ఏడాది బెస్ట్ ఫోటోల్లో ఒకటిగా ఉంటుందని నెటిజన్లు కామెంట్లు రాస్తున్నారు.

హైదరాబాద్ మెట్రో రెండో దశ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః మెట్రోరైలు రెండో దశ డిటైల్డ్ రిపోర్ట్(డీపీఆర్) సిద్ధమైంది. ఎయిర్ ఎక్స్ వే పేరుతో ప్రారంభించనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నివేదికను ఢిల్లీ మెట్రో రైలు సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అందచేసింది. ఐతే దీన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వం పరిశీలించి మార్పులు, చేర్పులు చేశాక మెట్రోరైలు రెండో దశ మార్గాలపై పూర్తిస్థాయి స్పష్టత వచ్చే అవకాశమున్నది. రెండోదశ కోసం ప్రతిపాదించిన మార్గాలతో పాటు మరిన్ని మార్గాలు కూడా పెరిగే అవకాశముందని చెబుతున్నారు. ఈ విషయాన్ని పట్టణాభివృద్ధిశాఖకు చెందిన కీలక అధికారి వెల్లడించారు. మొదటి దశ మెట్రోరైలు దాదాపు పూర్తికావస్తున్న నేపథ్యంలో రెండో దశ మెట్రోరైలు ప్రాజెక్టును ప్రభుత్వం ప్రారంభించబోతున్నది. అందులో భాగంగా ఢిల్లీ మెట్రోరైలు కార్పొరేషన్ సమగ్ర నివేదికను తయారు చేసే బాధ్యతలను అప్పగించింది. రెండో దశ మెట్రోరైలు ప్రాజెక్టును చేపట్టాలని గత సంవత్సరం జనవరి నెలలో నిర్ణయించారు.

అలోక్ వర్మకు ఉద్వాసన

• సిబిఐ డైరెక్టర్ అలోక్ వర్మకు ఎదురుదెబ్బ • ఉద్వాసన పలికిన కేంద్రం • ఆయనపై ఆరోపణలను సమర్థించిన సెలెక్షన్ కమిటీ • 24 గంటల్లో రెండు సార్లు సమావేశమైన కమిటీ • అలోక్ వర్మను అగ్నిమాపక శాఖ డిజిగా బదలీ చేయాలని నిర్ణయం • నాగేశ్వరరావుకు తాత్కాలికంగా చీఫ్ బాధ్యతలు • పలు బదలీలను రద్దు చేసిన సీబీఐ డైరెక్టర్ అలోక్ వర్మ • కీలక నిర్ణయాలు తీసుకున్న అలోక్ వర్మ • అక్టోబర్ 24న తాత్కాలిక డైరెక్టర్‌గా నాగేశ్వరరావు నియామకం • ఆపై పలువురు అధికారుల బదలీలు



న్యూఢిల్లీ : కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) డైరెక్టర్ అలోక్ వర్మకు ఎదురుదెబ్బ తగిలింది. కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సివిసి) నివేదికలో ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణలను సెలెక్షన్ కమిటీ సమర్ధించింది. దీనితో, ఆ పదవి నుంచి అలోక్ వర్మను కేంద్రం తప్పించింది. ఆ పదవి నుంచి అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ (డిజి)గా బదలీ చేయాలని హై పవర్ కమిటీ నిర్ణయించింది. 24 గంటల్లో రెండు సార్లు హై పవర్ కమిటీ సమావేశమైంది, అలోక్ వర్మను తొలగిస్తూ కమిటీ గురువారం 2–1తో నిర్ణయం తీసుకున్నది. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎకె సిక్రి, ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. అయితే వర్మను తొలగించడానికి మోడీ, సిక్రి మొగ్గు చూపగా ఖర్గే వ్యతిరేకించారు. కాగా, అలోక్ వర్మ తిరిగి బాధ్యతలు చేపట్టడానికి ముందు వరకు సిబిఐ డైరెక్టర్‌గా వ్యవహరించిన ఎం నాగేశ్వరరావుకే తిరిగి ఆ బాధ్యతలు అప్పగించాలని కమిటీ నిర్ణయించింది. ఇది ఇలా ఉండగా, సుప్రీం కోర్టు తీర్పు అనంతరం బుధవారమే ఆయన బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన తరువాత దాదావు 12 మంది సిబిఐ అధికారులను బదలీ చేస్తూ అలోక్ వర్మ ఉత్తర్వులు జారీ చేశారు.

సీబీఐ చీఫ్ అలోక్ వర్మ మరో సంచలన నిర్ణయం : సీబీఐ డైరెక్టర్‌గా బుధవారం తిరిగి బాధ్యతలు చేపట్టిన అలోక్ వర్మ గురువారం మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. జేడీ అజయ్ భట్నాగర్ సహా మొత్తం ఐదుగురు ఉన్నతాధికారులను బదలీ చేశారు. తాజాగా బదలీ అయిన వారిలో డీఐజీ ఎంకే సిన్హా, డీఐజీ తరుణ్ గౌబా, జేడీ మురుగేశన్, ఏడీ ఏకే శర్మ తదితరులు ఉన్నారు. పరిపాలన విభాగం డిప్యూటీ డైరెక్టర్ అనీశ్ ప్రసాద్ యథావిధిగా తన స్థానంలోనే ఉండగా నిఘా విభాగాన్ని పర్యవేక్షించే యూనిట్ 1 బాధ్యతలను కే ఆర్ చౌరాసియాకి అప్పగించారు. కాగా, తాను సెలవులో ఉన్న సమయంలో తాత్కాలిక డైరెక్టర్ ఎం. నాగేశ్వర్‌రావు చేపట్టిన బదలీలను వర్మ రద్దు చేసిన సంగతి తెలిసిందే. అలోక్ వర్మను విధుల నుంచి తప్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వివాదాస్పద నిర్ణయాన్ని కొట్టేస్తూ సుప్రీం కోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. గత ఏడాది సీబీఐ డైరెక్టర్ అలోక్ వర్మ, స్పెషల్ డైరెక్టర్ ఆస్థానా పరస్పరం తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేసుకోవడంతో కేంద్ర ప్రభుత్వం ఇద్దరినీ విధుల్లో నుంచి తప్పిస్తూ నిర్ణయం తీసుకుంది.

పలు బదలీలను రద్దు చేసిన సీబీఐ డైరెక్టర్ అలోక్ వర్మ : సుప్రీం కోర్టు ఆదేశాలతో సీబీఐ డైరెక్టర్‌గా మరోసారి బాధ్యతలు చేపట్టిన ఆలోక్ వర్మ, కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తాత్కాలిక సీబీఐ డైరెక్టర్‌గా నాగేశ్వరరావు చేసిన అధికారుల బదలీలను రద్దు చేశారు. అక్టోబర్ 24 నుంచి జనవరి 8 వరకు జరిగిన పలు బదలీలను క్యాన్సిల్ చేస్తున్నట్టు ప్రకటించారు. సీబీఐలో డైరెక్టర్‌గా ఉన్న ఆలోక్ వర్మ, ప్రత్యేక డైరెక్టర్‌గా ఉన్న రాకేశ్ అస్థానా మధ్య విభేదాలు తలెత్తగా, కేంద్రం వారిద్దరిని బలవంతపు సెలవుపై పంపిన సంగతి తెలిసిందే. ఆపై వెంటనే ఒడిశా క్యాడర్ అధికారి ఎం నాగేశ్వరరావును తాత్కాలిక డైరెక్టర్‌గా నియమించారు. ఆపై ఆయన పలువురిని బదలీ చేశారు. ఇప్పుడా బదలీలను అలోక్ వర్మ నిలిపివేయడం గమనార్హం.

8వ తరగతి వరకూ హిందీ తప్పనిసరి

కస్తూరి రంగన్ కమిటీ ముసాయిదా నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ: దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఎనిమిదో తరగతి వరకూ హిందీ భాషను తప్పనిసరి చేయాలని కె. కస్తూరి రంగన్ కమిటీ తయారు చేసిన ముసాయిదా నివేదిక సిఫార్సు చేసింది. నూతన విద్యా విధానం (ఎన్‌ఈపీ)పై గతంలో ప్రభుత్వం తొమ్మిది మంది నిపుణులతో కూడిన సభ్యులతో ఈ కమిటీని నియమించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా కమిటీ ముసాయిదా నివేదికలో కీలక సూచనలు చేసింది. ఆంగ్లం, హిందీ సహా ప్రాంతీయ భాషతో కలిపి మొత్తం మూడు సబ్జెక్టులు అమలు చేయడానికి రాష్ట్రాలలు కట్టుబడి ఉండాల్సిందేనని కమిటీ సూచించింది. సామాన్య శాస్త్రం, గణితం వంటి సబ్జెక్టులకు ఏకరూప సిలబస్ ఉండవచ్చని సూచించింది. ప్రస్తుతం తమిళనాడు, కర్నాటక, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, గోవా, పశ్చిమ్ బెంగాల్, అసోం వంటి రాష్ట్రాల్లో హిందీ తప్పనిసరి అనే నిబంధన లేదు. కొన్ని పాఠశాలలు మాత్రమే ఈ నిబంధనను అనుసరిస్తున్నాయి. చాలా పాఠశాలల్లో నాలుగు లేదా ఐదు తరగతుల నుంచి హిందీ సబ్జెక్టు ప్రవేశపెట్టే విధానం ఉంది. దేశమంతా ఒకే తరహాలో, శాస్త్రీయ కోణంలో విద్యార్థులు విషయాన్ని నేర్చుకొనే లక్ష్యంతోనే ఎన్‌ఈపీలో మార్పులు తీసుకువస్తున్నట్లు ఓ జాతీయ వార్తా సంస్థ వెల్లడించింది. అవధీ, భోజ్‌పురీ, మైథిలీ వంటి కొన్ని ప్రాంతీయ భాషల్లో ఐదో తరగతి వరకూ సిలబస్‌ను ఈ కమిటీ అభివృద్ధి చేస్తోంది. కస్తూరి రంగన్ కమిటీ తయారు చేసిన నివేదిక ఇప్పటికే మానవ వనరుల శాఖకు చేరిందని, సభ్యులు తనను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కూడా తీసుకున్నారని కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాశ్ జావడేకర్ తెలిపారు. ఎన్‌ఈపీ 2020 నుంచి 2040 తరం కోసం ఉద్దేశించిన విధానపరమైన నివేదిక అని జావడేకర్ పలు సందర్భాల్లో పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

సీఎల్పీ రేసులో భట్టి X శ్రీధర్‌బాబు



జరగలేదు. సీఎల్పీ పదవికి పార్టీలో పలువురు పోటీ పడుతుండడంతో అధిష్టానవర్గం ఎవరివైపు మొగ్గుతుందోనన్న ఉత్కంఠ పార్టీ సభ్యులలో నెలకొంది. ఈ పదవికి ముఖ్యంగా అరడజనుమంది పోటీ పడుతున్నారు. ఇందులో భట్టివిక్రమార్క, శ్రీధర్ బాబు, జగ్గారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, గండ్రవెంకటరమణారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సైతం సీఎల్పీ పదవిని ఆశిస్తున్నారు. అయితే ఇందులో కొంత మంది అధిష్టానవర్గంలోని పెద్దల ఆశీస్సులకోసం సైతం ప్రయత్నించారు. ఓ దశలో సీఎల్పీ పదవి కోసం టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సైతం ప్రయత్నించినట్లు సమాచారం. అయితే పీసీసీ అధ్యక్షుడిగా ఉండడంతో ఆయన అభ్యర్థిత్వాన్ని అధిష్టానవర్గం పక్కకుపెట్టినట్లు సమాచారం. అయితే తాజాగా సీఎల్పీ పదవికి ఇద్దరు మధ్య పోటీ తీవ్రంగా ఉందని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా పార్టీ సీనియర్ నేతలు భట్టివిక్రమార్క, మాజీ మంత్రి డి.శ్రీధర్‌బాబుమధ్య పోటీ నెలకొంది. అయితే ఇద్దరు కూడా సమర్థులైన నేతలు కావడంతో అధిష్టానవర్గం సైతం ఇద్దరు అభ్యర్థిత్వాలను పరిశీలనలోకి తీసుకున్నట్లు సమాచారం.

సీఎల్పీ నేత ఎంపికపై అధిష్టానం దృష్టి. : రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలొచ్చి నెలరోజులు కావస్తున్నా కాంగ్రెస్ పార్టీ తమ శాసనసభాపక్ష నేతను ఇంకా ఎన్నుకోలేదు. పార్టీ నేత ఎంపికపై ఇటు రాష్ట్ర పార్టీ నేతలుకానీ, అధిష్టానవర్గం కూడా పట్టించుకోలేదు. అయితే ఈ నెల 17 నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎల్పీ నేత ఎంపికపై అధిష్ఠానం దృష్టి పెట్టింది. సంక్రాంతి పండగ మరసటి రోజు అంటే ఈ నెల 16న సీఎల్పీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. అదే రోజున సీఎల్పీ నేతను ఎంపిక చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సమక్షంలో సీఎల్పీ నేత ఎంపిక జరగనుంది. సీఎల్పీ సమావేశం 16న కుదరకపోతే 17న ఏర్పాటు చేసే అవకాశం కూడా ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు. సీఎల్పీ నేతగా టీపీసీసీ ప్రచార కమిటీ అధ్యక్షుడు మల్లు భట్టివిక్రమార్క పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. డిప్యూటీ స్పీకర్‌గా, చీఫ్ విప్‌గా పని చేసిన భట్టికి సభా వ్యవహారాలపై పట్టు ఉందని, సామాజిక నేపథ్యమూ కలిసి వస్తుందని అంటున్నారు. సీఎల్పీ నేత రేసులో మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేరు కూడా ప్రధానంగా వినిపిస్తోంది. బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు శాసనసభ వ్యవహారాల మంత్రిగా పనిచేసిన అనుభవం ఉందని గుర్తు చేస్తున్నారు. ప్రభావిత వర్గమైన బ్రాహ్మణ సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వాలని అధిష్ఠానం భావిస్తే శ్రీధర్‌బాబుకు చాన్స్ దక్కవచ్చని అంటున్నారు. మరో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సైతం సీఎల్పీ నేత పదవిని ఆశిస్తున్నట్లు చెబుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొనసాగుతున్న నేపథ్యంలో అదే సామాజిక వర్గానికి చెందిన సబితా ఇంద్రారెడ్డిని పరిగణనలోకి తీసుకుంటారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. ఆ సామాజిక వర్గానికే చెందిన ఎమ్మెల్యేలు జగ్గారెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డిలు కూడా తాము సీఎల్పీ నేత రేసులో ఉన్నట్లు ఇప్పటికే ప్రకటించారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా తన వంతు ప్రయత్నాలు గట్టిగానే చేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఎంపీగా, ఎమ్మెల్సీగా పని చేసినా.. శాసనసభ సభ్యుడిగా ఎన్నికవడం ఆయనకిదే తొలిసారి. శాసనసభ వ్యవహారాలపై పట్టును పరిగణనలోకి తీసుకుంటే ప్రధాన పోటీ భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబుల మధ్యే ఉంటుందని చెబుతున్నారు. వాస్తవానికి టీపీసీసీ అధ్యక్షుడిగా భట్టివిక్రమార్కను, సీఎల్పీ నేతగా ఉత్తమ్‌ను నియమించే అవకాశం ఉన్నట్లుగా గతంలో ప్రచారం జరిగింది. అయితే పార్లమెంటు ఎన్నికలపై ఇప్పటికే కసరత్తు ప్రారంభమైన నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడిగా ఉత్తమ్‌నే కొనసాగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. టీపీసీసీ అధ్యక్షుడిగా ఉత్తమ్‌కు ఉద్వాసన చెప్పాలన్న డిమాండ్ పెరగడంతో ఆయన అభ్యర్థిత్వంపై అధిష్టానవర్గం సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. ఉత్తమ్‌ను తప్పిస్తే అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి పీసీసీ పీఠం దక్కే అవకాశం కూడా లేకపోలేదంటున్నారు. ఇందుకుగాను ఇద్దరి పేర్లు అధిష్టానవర్గం పరిశీలనలో ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

సుప్రీంలో పిటిషన్



ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. ఇక దేశ జనాభాలో అగ్రవర్ణాల జనాభా 15 శాతమే. గత 71ఏళ్లుగా 80 శాతం పదవులను అనుభవిస్తున్న అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టడాన్ని 14 బి.సి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పార్లమెంట్లో ఇప్పటివరకు 124 రాజ్యాంగ సవరణ బిల్లులు ఆమోదం పొందాయి. కాని ఏ బిల్లు కుడా ఇలా పార్లమెంట్ చరిత్రలో ఒకేరోజు లోకసభ, ఒకేరోజు రాజ్యసభలో పాస్ చేశారు. ఇంత తొందరగా చక, చకా పాసైన బిల్లు భారతదేశ చరిత్రలో లేదు. ఇదొక రికార్డుగా ఉండిపోతుంది. గురువారం బి.సి భవన్ లో జరిగిన 14 బి.సి సంఘాల సమావేశంలో ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ, రిజరేషన్ల సిద్ధాంతం దారి తప్పిందని ధ్వజమెత్తారు. రిజర్వేషన్లు పెట్టడానికి ప్రాతిపదిక సామాజిక వెనుకబాటుతనమే తప్ప ఆర్థిక ప్రతిపాదిక కాదు. రిజర్వేషన్లు పేదరిక నిర్మూలనం పథకం కాదు. అగ్రకులాలకు రిజర్వేషన్లు పెట్టడం అనేది రాజ్యాంగ మౌలిక విలువలకు – సూత్రాలకు విరుద్ధమైన అంశం. సామాజిక వివక్షతకు చిన్నచూపుకు గురవుతున్న కులాలకు అధికారం ఇచ్చి సామాజిక హోదా పెంచాలనే లక్ష్యంతో పెట్టిన రిజర్వేషన్లు నేడు రాజకీయ నాయకుల చేతిలో గురితప్పింది. పవిత్ర ఆశయం దారి తప్పింది. రాజకీయ నాయకులకు ఓట్ల వర్షం కోసం వాడుకునే సాధనంగా దిగజారింది. పైగా ఇది సిద్ధాంత బలంతో పోరాడే బి.జె.పి లాంటి జాతీయ పార్టీ తన మౌలిక విలువలకు తిలోదకాలు ఇచ్చి ఇచ్చి కాదేదీ ఓట్ల కనర్హం అనడం తగదు. అగ్రకులాల లోని పేదవారికి రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికగా ఇస్తారు.? ఏ ఆధారంగా ఇస్తారు? ఉద్యోగాలలో వారికి వారి జనాభా ప్రకారం ప్రాతినిథ్యం లేదని ఇస్తారా ! లేక సమాజంలో అగ్రకులాల వారికి సామాజిక, గౌరవం లేదని ఇస్తారా ? అనే కోణంలో చూడాలి. ఓట్ల కోసమని విలువలు లేకుండా వ్యవస్థను భ్రష్టుపట్టించే విధానాలు చేయడం రాజకీయ దివాళకోరుతనమని ధృవపరుస్తుది. నైతిక పతనావస్థను సూచిస్తుంది. అసలు అగ్ర కులాలలోని పేదవారికి రిజర్వేషన్లు పెట్టడానికి సరయైన ప్రతిపాదికే లేదు. ముఖ్యంగా అంటరానితనం సామాజిక వెనుకబడినతనం, నిరక్షరాస్యత, విద్యారంగంలో వెనుకబడినతనం– కులాన్ని తక్కువ చూపు చూడడం లాంటి లక్షణాలు ఉన్నవారికి ఈ రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగంలో స్పష్టంగా ఉంది. అనేక మంది సామాజిక వేత్తలు, బి.సి కమిషన్లు, సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తుల తీర్పులలో కూడా సామాజిక వెనుకబడిన తనాన్నే ప్రతిపాదిక తెర మీదకు తెచ్చారు. ఈ పారామీటర్ తో అగ్ర కులాలలోని పేదవారు వస్తే వారిని బి.సి జాబితాలో చేర్చి రిజర్వేషన్లు పెడితే ఎవ్వరికి అభ్యంతరం లేదు. కాని కొత్తగా ఆర్థిక ప్రతిపాదిక తెరమీదకు తెచ్చారు. రాజకీయ ప్రయోజనాలకోసం వాడే సాధనంలో రిజర్వేషన్ వర్గాలకు ఉండవలసిన లక్షణాలు ఎలా ఉంటాయి . అసలు రిజర్వేషన్లు ఎందు పెట్టారు.? వాటి లక్ష్యం ఏమిటి.? రిజర్వేషన్ల వలన పేద వర్గాల ఆర్థిక పరిస్థితి మేరుగుపర్చడమా? లేక ఈ వర్గాల సాంఘీక హోదా పెంచడం ప్రధాన లక్ష్యమా? అనే కోణంలో దీనిని లోతుగా పరిశీలించే సమ యం ఆసన్నమైదన్నారు. అలాగే ఉద్యోగాలలో, ప్రభుత్వాదికార పదవులలో, విద్యాసంస్థలలో ప్రాతినిథ్యం లేని కులాలకు వారి జనభా ప్రకారం ప్రాతినిథ్యం కల్పించడానికి రిజర్వేషన్లు పెట్టాలనేది మరో లక్ష్యం. అగ్రకులాలు 64 శాతం ఉద్యోగులు ఉన్నట్లు తెలిది. 15 శాతం జనాభా ఉన్న అగ్రకులాలకు 64 శాతం ఉద్యోగులుంటే ఇంకా వీరికి రిజర్వేషన్లా. అగ్ర కులాలకు ఉద్యోగాలలో వారి జనాభాకు మించి 5 నుంచి 6 రెట్ల వరకు ప్రాతినిథ్యం కల్పించబడింది. ప్రభుత్వ గణాంకా వివరాలే ఈ వాస్తవాలను తెలుపుతాయి. ఇలా న్యాయవ్యవస్థ రాజకీయ వ్యవస్థ, ప్రభుత్వ వ్యవస్థలో 80 శాతం పదవులు అగ్రకులాల వారే పొందారు. పొందుతున్నారు. 15 శాతం జనాభా ఉంది 80 శాతం పదవులు పొందుతున్నారు. 15 శాతం జనాభా ఉండి 80 శాతం పదవులు పొందుతున్న అగ్రకులాల వారికే రిజర్వేషన్లు ఇవ్వడంలో ఉన్న శాస్త్రీయత ఏమిటి? హేతుబద్ధత ఏమిటి ? ఇది చరిత్రను వక్రికరించడమే ! నిజాన్ని నిలువునా పాతర పెట్టడమే అవుతుంది. రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన బీసీల అభి వృద్ధికి 71 సంవత్సరాల కాలంలో చేసింది ఏమీ లేదు. కానీ అగ్రకులాలలోని పేదవారికి అనుకున్నదే తడవుగా మంత్రివర్గ నిర్ణయాలు, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ, చకచకా జరిగిపోయాయి జరిగిపోతాయి. వడ్డించే వాడు మనవాడైతే భోజనా పంక్తిలో ఎక్కడవున్నా లాభమే అన్నట్లు పాలించే వాడు మన వాడైతే అగ్రకులాల వారికి లోటేమిటి అన్నట్లు ఉంది. ఈ 71 సంవత్సరాల స్వాతంత్ర కాలంలో దోపిడీ పీడన వివక్ష ఆకలి అజ్ఞానం అమాయకత్వం తో కొట్టుమిట్టాడుతున్న దిన జనోద్ధరణకు బీసీలకు ఒక్కసారి కూడా రాజ్యాంగ సవరణ చేయలేకపోయారు. కానీ అగ్రకులాల వారికే అనుకున్నదే తడవుగా రాజ్యాంగ సవరణ చేశారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, కోట్ల శ్రీనివాస్, బర్క కృష్ణ యాదవ్, చందర్, జైపాల్ ముదిరాజ్, మధుసూదన్ మున్నూరు,రాజేందర్, సత్యనారాయణ, నరసింహ గౌడ్, నరేష్ గౌడ్ తదితరులు ప్రసంగించారు.

నేడే 112 కుల సంఘాల సమావేశం: కేంద్ర ప్రభుత్వం అగ్రకులాల్లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ 112 కుల సంఘాల పెద్దలు నేడు శుక్రవారం మధ్యాహ్నం 12గం.లకు హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తారు.

రాహుల్ గాంధీకి నోటీసులు



న్యూఢిల్లీ : ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి జాతీయ మహిళా కమిషన్ నోటీసులు పంపింది. రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌పై రాహుల్ మోసపూరితమైన, అనైతిక వ్యాఖ్యలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆయనకు నోటీసులు జారీ చేసింది. పార్లమెంటులో రఫేల్ ఒప్పందంపై సీతారామన్ చేసిన ప్రసంగాన్ని ఉద్దేశిస్తూ, 'ప్రధాని నరేంద్ర మోడీకి తనను కాపాడుకోవడానికి ఓ మహిళ దొరికారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఆయన మాటలపై మహిళా కమిషన్ అభ్యంతరం వ్యక్తంచేసింది. '56 అంగుళాల ఛాతీ గల వాచ్‌మ్యాన్ పారిపోయి ఓ మహిళకు చెప్పారు. సీతారామన్ జీ ! నన్ను కాపాడండి. నన్ను నేను కాపాడుకోలేను అని అడిగారు. రెండున్నర గంటల పాటు ఆమె ఆయనను రక్షించలేకపోయారు. నేను నేరుగా ఓ ప్రశ్న అడిగాను. ఎస్ లేదా నో అని సమాధానం చెప్పమన్నాను. కానీ ఆమె చెప్పలేదు' అని రాహుల్ ఓ ర్యాలీలో అన్నారు. రాహుల్ వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ తప్పు పట్టింది. ఆయన మహిళలను గౌరవించాలని కమిషన్ ఛైర్‌పర్సన్ రేఖా శర్మ సూచించారు. ఆయన తన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని, నిర్మలా సీతారామన్‌కు క్షమాపణలు చెప్పాలని కోరారు. ఆమె రక్షణ శాఖ మంత్రి అని, ఓ పార్టీ అధ్యక్షుడి నుంచి ఇలాంటి వ్యాఖ్యలను తాము ఊహించలేదని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

తప్పుకున్న జస్టిస్ లలిత్

న్యూఢిల్లీ : రామ జన్మభూమి – బాబ్రీ మసీదు కేసులో విచారణ తిరిగి మొదటికి వచ్చింది. ఈ కేసును ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తుందని గత వారంలో తేల్చి చెప్పిన సీజే రంజన్ గొగొయ్ ఐదుగురి పేర్లను ప్రకటించగా, అందులో భాగమైన జస్టిస్ లలిత్ గురువారం ఉదయం ధర్మాసనం నుంచి తప్పుకున్నారు. దీంతో మరో ధర్మాసనాన్ని ప్రకటిస్తామని సుప్రీం కోర్టు వెల్లడించింది. గతంలో అయోధ్య కేసులో కల్యాణ్ సింగ్ తరఫున ప్రస్తుతం జస్టిస్‌గా ఉన్న లలిత్ వాదించారని గుర్తు చేసిన న్యాయవాది రాజీవ్ ధావన్ ఆయన వాదనలు ఎలా వింటారన్న ప్రశ్న లేవనెత్తారు. ధర్మాసనంలో జస్టిస్ లలిత్ ఉండడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేయడంతో, తాను తప్పుకుంటున్నట్టు జస్టిస్ లలిత్ ప్రకటించారు. దీంతో మరో ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పిన సీజే విచారణను ఈ నెల 29కి వాయిదా వేశారు.

18న కేబినెట్ విస్తరణ?



బాల్కసుమన్, శ్రీనివాస్‌గౌడ్, ఈటెల రాజేందర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రశాంత్‌రెడ్డికి చాన్స్ ఉంటుందని పార్టీ వర్గాల సమాచారం. లేకుంటే ఉమ్మడి పది జిల్లాలలో ఒకరిని మంత్రివర్గంలో తీసుకుంటారన్న వార్తలు వినిపిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మరోసారి కేబినెట్ విస్తరణకు అవకాశం ఉందంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నేతల పనితీరును బట్టి బెర్త్ ఖరారు చేయనున్నారు. అప్పుడు టీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుకు అవకాశం ఉంటుందని పార్టీ వర్గాల సమాచారం. పార్టీ ఎమ్మెల్యేలలో పోటీ ఎక్కువగా ఉండటంతో అదే రోజు మరో పదిమందికి లేక అయిదుగురికి పార్లమెంట్ కార్యదర్శులుగా నియమించబోతున్నట్లు సమాచారం. ఒకే రోజు ఇటు మంత్రివర్గంతో పాటు పార్లమెంటరీ కార్యదర్శుల నియామకం చేయాలన్న నిర్ణయానికి సీఎం వచ్చినట్లు సమాచారం. ఇందుకుగాను సీఎం ముహూర్తం ఖరారు చేసినా ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. అయితే ఇందుకుగాను అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. సీఎం నుంచి ఎప్పుడు సమాచారం వచ్చినా అందుకు వీలుగా ఏర్పాట్లు చేసేందుకు అధికారులు సిద్ధం చేశారు.

సామాన్యుడిలా వెంకన్న దర్శనం

గెస్ట్‌హౌస్ నుంచి అలి పిరి చేరుకున్న వైఎస్ జగన్ మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో అలిపిరి పాదాల మండపం నుంచి కాలినడకన బయలుదేరారు. అలిపిరి పాదాల మండపం దగ్గర తొలిమె ట్టుకు నమస్కరించిన ఆయన శ్రీనివాసుడి దర్శనం కోసం నడక ప్రారంభించారు. పెద్దసంఖ్యలో అభిమానులు ఆయన వెంట కదిలారు. ఈ సందర్భంగా గోవిందనామస్మరణతో కాలినడక మార్గమంతా మార్మోగిపోయింది. దారిపొడువునా భక్తులకు అభివాదం చేస్తూ సామాన్య భక్తుడిలా ముందుకుసాగిన జగన్ మార్గమధ్యలో ఆంజనేయస్వామిని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టారు. వడివడిగా మెట్లు ఎక్కిన ఆయన ఎక్కడా ఆగకుండా ముందుకు కదిలారు. అలుపులేకుండా పాదయాత్ర నిర్వ హించిన జగన్ తిరుమల మెట్లు ఎక్కడంలోనూ అదే ఉత్సా హాన్ని ప్రదర్శించారు. మెట్ల దారిలో సాటి భక్తులను పలుకరిస్తూ వారికి ఆత్మీయంగా అభివాదం చేస్తూ ముందుకు కదిలిన వైఎస్ జగన్ మర్గమధ్యలో నరసింహా ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం మోకాళ్ల పర్వతం నుంచి తిరుమల చేరుకున్నారు. అలిపిరిలోని మెట్ల మార్గం ద్వారా తిరుమల కొండపైకి వైసీపీ అధినేత జగన్ చేరుకున్నారు. అనం తరం, తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు ఆయన బయలుదేరారు. ఈ సందర్భంగా సంప్రదాయ దుస్తులు పట్టు వస్త్రాలను జగన్ ధరించారు. సాధారణ భక్తుడిలా స్వామి వారిని దర్శించుకున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. కాగా, జగన్ వెంట వైసీపీ నాయకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు. సాయంత్రం 4గంటల సమయంలో తిరుమలలోని శ్రీకృష్ణ అతిథి గృహానికి వైఎస్ జగన్ చేరుకున్నారు. ఈ సాయంత్రం సర్వదర్శన మార్గం ద్వారా ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి ఆశీస్సులు వైఎస్ జగన్ తీసుకున్నారు. రాత్రికి తిరుమలలో బసచేసి శుక్రవారం ఉదయం ఇడుపుల పాయకు వెళ్లనున్నారు. తిరుపతి ప్రజలు హర్షం–వైఎస్ జగన్ రాకపై భక్తులు, తిరుపతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. కలియుగ దైవం వెంకటేశ్వ రస్వామి ఆశీస్సులు వైఎస్ జగన్‌కు, ఆయన కుటుంబానికి ఎల్లవేళలా ఉంటా యని అంటున్నారు. చిన్న వయస్సులోనే ఎన్నో బాధలు ఎదుర్కొని తండ్రి చూపిన బాటలో ప్రజాశ్రేయస్సు కోసం వైఎస్ జగన్ పాదయాత్ర చేపట్టారని అన్నారు. ఆరోగ్యం సహకరించకపోయినా ప్రజలను కుటుంబంగా భావించి వారి కష్టాను తీర్చాడానికి ముందుకు సాగుతూనే ఉన్నారని తెలిపారు. వైఎస్ జగన్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని అన్నారు. జగన్‌తో కలిసి 10 అడుగులు వేసిన తమ అదృష్టంగా భావిస్తామన్నారు.



టీడీపీ, కాంగ్రెస్ పొత్తు నిర్ణయం20లోపు స్పష్టత వస్తుంది

★ఏపీపీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి న్యూఢిల్లీ,సూర్యబ్యూరో: ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీతో కాంగ్రెస్ పొత్తు నిర్ణయంపై ఈ నెల 20లోగా స్పష్టత వస్తుందని ఏపీపీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి చెప్పారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలకు పార్టీ సంసిద్ధం కావాలని అధిష్టానం సూచిందన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడే లోపే మేనిఫెస్టో, అభ్యర్థులను ప్రకటిస్తామని చెప్పారు. పొత్తులపై కూడా ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ నెల 20లోగా ఏపీలో టీడీపీతో పొత్తు ఉంటుందా లేదా అనే విషయంపై క్లారిటీ వస్తుందని తెలిపారు. ఇప్పటి వరకైతే పొత్తులపై ఎలాంటి క్లారిటీ లేదని చెప్పారు

కాంగ్రెస్ వార్‌రూమ్‌లో పీసీసీ అధ్యక్షుల సమావేశం

గూడూరి నారాయణరెడ్డి హాజరు

న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధిః ఇటీవల మూడు రాష్ట్రాల్లో విజయం అందించిన ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో అన్ని రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించింది. కాంగ్రెస్ వార్‌రూమ్‌లో జరుగుతున్న ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విదేశీ పర్యటనలో ఉండటంతో పీసీసీ కోశాధికారి గూడూరు నారాయణ రెడ్డి, ఏపీ నుంచి పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి హాజరయ్యారు. ఆయా రాష్ట్రాల్లో తాజా రాజకీయ పరిణామాలు, సార్వత్రిక ఎన్నికలపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా వ్యూహాలపై కూడా చర్చించినట్లు సమాచారం.

ఇది ప్రజల ఆస్తి, ప్రజల రాజధాని



• సంపద సష్టించడం తెలుగుజాతికి అతి సులభం
• వ్యవసాయంలో మనమే ముందున్నాం
• వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు




(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి):ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతి ప్రజావేదిక నుంచి గురువారం జన్మభూమి మా ఊరు 9వ రోజు కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 'పరిశ్రమలు, ఉపాధి, నైపుణ్యాభివద్ధి' అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ వేల కి.మీ సిమెంట్ రోడ్లు వేశారన్నారు. మరుగుదొడ్లు కట్టించారు. లక్షలాది ఇళ్లు పేదలకు నిర్మించారన్నారు. వేలకోట్లతో ప్రాజెక్టులు నిర్మిస్తున్నారన్నారు. పేదల సంక్షేమానికి లక్ష కోట్లుపైగా ఖర్చు చేశారన్నారు. వేలాది గ్రామాల్లో ఇన్ని అభివద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. డబ్బులు ఎక్కడివి అన్న దివాకర్ ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నవ్వుతూ 'వయాడక్ట్' మంత్రం అన్నారు. ముందుచూపు,వినూత్న ఆవిష్కరణలు, జవాబుదారీతనం, డిజిటలైజేషన్, ఉబరైజేషన్, కమ్యూనికేషన్స్ అండ్గ టెక్నాలజి విజయమంత్రంగా తెలిపారు. రూ.22వేల కోట్లతో జలధార కార్యక్రమం చేపట్టామన్నారు. ఇంటింటికి తాగునీటి కనెక్షన్ ఇస్తామన్నారు. పొరుగురాష్ట్రంలో తాగునీటి సరఫరాకు రూ.60వేల కోట్లు ఖర్చు చేయగా మన రాష్ట్రంలో రూ.22వేల కోట్లతోనే ఇంటింటికీ తాగునీరు ఇస్తున్నామన్నారు. మరో ఏడాదిన్నరలో అన్ని ఇళ్లకు తాగునీటి సదుపాయం ఏర్పడుతుందన్నారు. రాజధాని అమరావతి నుంచి కేంద్రానికి పన్నుల రూపంలో ఏడాదికి రూ.6వేల కోట్లు వస్తుంది. ఒక్క ఏడాది వచ్చేది కూడా మనకు ఇవ్వడానికి కేంద్రానికి చేతులు రావడంలేదన్నారు. ఇవ్వుడు రూ.48వేల కోట్లతో ట్రంక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ పనులు జరుగుతున్నాయన్నారు. ఇది ప్రజల ఆస్తి. ప్రజల రాజధాని అని అన్నారు. 500ఎకరాలు పేదల ఇళ్ల కోసం కేటాయించామన్నారు. 4వేల ఇళ్లు షేర్ వార్న్ టెక్నాలజితో నిర్మించామన్నారు. ఒకవైపు పేదలకు ఇళ్లు నిర్మిస్తూనే మరోవైపు ఐకాన్ బిల్డింగులు నిర్మిస్తున్నామన్నారు. ప్రపంచంలోని 5అత్యున్నత నగరాల్లో మన అమరావతి ఒకటి కావాలన్నారు. నాలుగేళ్లలో జీఎస్ డిపి 60బిలియన్ డాలర్లు అదనంగా పెరిగిందన్నారు. రాబోయే 10ఏళ్లలో జీఎస్ డిపి 7 శాతం పెరగాలన్నారు. ప్రతిఏటా 12 శాతం వద్ధి రేటు సాధించాలన్నదే లక్ష్యమన్నారు. డబ్బులు సంపాదించడం, సంపద సష్టించడం తెలుగుజాతికి అతి సులభం. చరిత్రలో రుజువైన సత్యమన్నారు. నిర్మాణంలో తెలుగుజాతికి మించిన వారు లేరన్నారు.

మన్నం మాధవి మాట్లాడుతూ అల వంచినవ్పుడు తల వంచడం మన ముఖ్యమంత్రి నుంచే నేర్చుకున్నాం. ఇంటి పెద్ద ఎలా ఉండాలనేది మన ముఖ్యమంత్రి నుంచే తెలుసుకున్నాం. మీరే మాకు స్ఫూర్తి. మిమ్మల్ని చూసే వ్యాపారం చేస్తున్నాను. నాకు డ్రగ్ లైసెన్స్ వచ్చేలా చేయండి. నాకేమీ ఆర్థిక సాయం అక్కర్లేదు. మీరు తలుచుకుంటే పది బాలానగర్‌లు, పది నోయిడాలు అభివద్ధి చేసే సామర్థ్యం ఉందన్నారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ సవాళ్లను అధిగమించే మీ ధైర్యాన్ని అభినందిస్తున్నాను. మీ సమస్య పరిష్కారం చేయాలని ఇక్కడనుంచే పరిశ్రమల కమిషనర్‌కు చెబుతున్నాను. మన ఎంఎస్ ఎంఈలలో ఇలాంటి ఆంక్షలు లేకుండా చేస్తామన్నారు. ఎటువంటి ఆందోళన పడవద్దు అని అన్నారు. మీ సమస్య పరిష్కారం అయ్యేలా చేస్తామన్నారు.

వ్యవసాయంలో మనమే ముందున్నాం :పరిశ్రమల్లో కూడా రాబడి పెంచుకున్నాం. సేవారంగంలో ఆదాయం మన రాష్ట్రంలో తక్కువగా ఉందన్నారు. సేవారంగంలో మన ఆదాయం 44 శాతం ఉంటే తెలంగాణ 64 శాతం ఉందన్నారు. సేవారంగంలో రాబడి గణనీయంగా పెంచుకోవాల్సివుందన్నారు. సేవారంగంపై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు దష్టి పెట్టాలన్నారు. పారిశ్రామిక రంగంలో వాల్యూ అడిషన్‌కు వెళ్లాలన్నారు. ప్రకతి సేద్యానిదే భవిష్యత్తు. పంట ఉత్పత్తులను అవి ఎక్కడ పండించారో చూసి కొనే రోజులు వస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ట్రేసబులిటికి అధిక ప్రాధాన్యమన్నారు. ఎంఎస్ ఎంఈలకు రూ.100కోట్లు ఖర్చు పెట్టి అవి సిక్ కాకుండా చూస్తున్నామన్నారు. ఇది నీ ఇండస్ట్రీ. దానిని సిక్ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత నీది. బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గుజరాత్‌లో ఐటి రంగాన్ని ప్రోత్సహించలేదు. అహ్మదాబాద్‌కు హైదరాబాద్‌కు ఏమైనా పొంతన ఉందా? మోది ముఖ్యమంత్రిగా ఒక్క ఇంజనీరింగ్ కాలేజి పెట్టలేదన్నారు. ఒక్క మెడికల్ ఇంజనీరింగ్ కాలేజి పెట్టలేదన్నారు. అదే హైదరాబాద్‌లో వందలాది ఇంజనీరింగ్ కాలేజిలను నేను నెలకొల్పానన్నారు. ఐటి రంగం పెద్దఎత్తున అభివద్ధి చేశామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో లక్షలాది యువత ఇంజనీర్లుగా ఈరోజు ప్రతిభ చూపుతున్నారన్నారు. గుజరాతీయులు ఎంటర్ ప్రెన్యూర్లు కారు. వాళ్లు వ్యాపారస్తులు మాత్రమేన్నారు. వ్యాపారుల రాబడి ఎప్పుడైనా సింగిల్ డిజిట్‌లోనే ఉంటారన్నారు. ఎంటర్ ప్రెన్యూర్లు ఆదాయం మల్లిపుల్ అవుతుందన్నారు.

ఇంటింటికీ తాగునీటి కనెక్షన్ ఇస్తాం సీఎం



అమరావతి, సూర్య బ్యూరో : ఇంటింటికీ తాగునీటి కనెక్షన్ ఇస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. జన్మభూమిపై చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రూ.22 వేల కోట్లతో జలధార కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అమరావతి నుంచి కేంద్రానికి పన్నుల రూపంలో ఏడాదికి రూ. 6 వేల కోట్లు వెళ్తోందని వివరించారు. కానీ ఏపీకి ఇవ్వడానికి మాత్రం కేంద్రానికి చేతులు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల ఇళ్ల కోసం 500 ఎకరాలు కేటాయించామని స్పష్టం చేశారు. షేర్‌వార్న్ టెక్నాలజీతో 4 వేల ఇళ్లు నిర్మించామన్నారు. వచ్చే 10 ఏళ్లలో జీఎస్‌డీపీ 7శాతం పెరగాలన్నారు. ప్రతి ఏటా 12శాతం వద్ధి రేటు సాధించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

2019 ఎన్నికలే టీడీపీకి చివరి ఎన్నికలు

బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ ఇన్ చార్జ్ నందిగం సురేశ్

అమరావతి,సూర్యబ్యూరో: ప్రజాసంకల్పయాత్ర ముగింపు సభను చూసి టీడీపీ నేతలకు చెమటలు పడుతున్నాయని వైసీపీ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం ఇన్‌చార్జి నందిగం సురేశ్ విమర్శించారు. ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు, ఆయన మంత్రులు వైఎస్ జగన్ పాదయాత్ర మీద అడ్డగోలు విమర్శలు చేస్తున్నారని తప్పుబట్టారు. చంద్రబాబు ఎలా పాదయాత్ర చేశారో రాష్ట్ర ప్రజలకు తెలుసునని, ఆయన రాత్రిపూట కిలోమీటరు నడిస్తే ఆరు కిలోమీటర్లు బస్సు ఎక్కేవారని, టీడీపీ వైఖరి దొంగే దొంగ దొంగ అని అరిచినట్టు ఉందని ఎద్దేవా చేశారు. మంత్రి దేవినేని ఉమాకి వైఎస్ జగన్ పాదయాత్ర గురించి మాట్లాడే అర్హత ఉందా? అని నిలదీశారు. చంద్రబాబుని ప్రజలను నమ్మరని తెలిసి ఇపుడు వైఎస్ జగన్ మీద ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని అన్నారు.

జగన్ కాశీయాత్ర చేసుకోవడం ఉత్తమం: దేవినేని

అమరావతి, సూర్య బ్యూరో : వైసీపీ అధ్యక్షుడు జగన్ ఇక కాశీయాత్రా చేసుకోవడం ఉత్తమం అని మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు అన్నారు. అక్కడకు వెళితే మీరు స్నేహం చేసే మోదీ కూడా తోడ వుతారని ఎద్దేవాచేశారు. ప్రజా సంకల్ప యాత్ర ముగింపు సందర్భంగా జగన్ చేసి న ప్రసంగంపై దేవినేని విమర్శలు గుప్పిం చారు. ఈ మేరకు గురువారం మీడియాతో మాట్లాడుతూ జగన్ మాటల్లో ఒక్కటి కూడా వాస్తవం లేదని ఆరోపించారు. గ్రామాల్లో పార్టీలకతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతుంటే అబద్ధాలు ప్రచారం చేస్తారా? అని మండిపడ్డారు.

నిరంతర ప్రజా శ్రమికుడు చంద్రన్న

• ఎన్నికలు ఎప్పుడొచ్చిన ప్రజలు అండగా నిలవాలి • చంద్రన్నతోనే నవ్యాంధ్ర అభివృద్ధి
సింగన్నపాలెం జన్మభూమి సభలో రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్ ఃరాష్ట్ర అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్దపీటవేసిందని రాష్ట్ర మంత్రి శిద్దా రాఘరరావు అన్నారు. గురువారం ముండ్లమూరు మండలం సింగన్నపాలెం లో జరిగిన జన్మ భూమి మాఊరు కార్యక్రమంలో రాష్ట్ర అటవీశాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థికలోటు ఉన్నపటికీ 24 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ, 12 వేల కోట్ల రూపాయలతో డ్వాక్రా మహిళలకు రుణమాఫీ అమలు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టను వేగవం తంగా పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకు న్నారన్నారు. రాష్ట్రంలా కరువు పరిస్థితులను అధిగమించడానికి ముఖ్యమంత్రి నదుల అనుసంధానం కార్యక్రమఈ చేపట్టారన్నారు. కష్ణానదిని పెన్నానదికి అనుసంధానం చేయడానికి నకిరేకల్ వద్ద ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టను పూర్తి చేసి ప్రజలకు త్రాగునీరు, సాగునీరు ,అందించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో నిరోద్యో గులకు ప్రతి నెల వెయ్యి రూపాయలు నిరుద్యోగ భతి ప్రభుత్వం ఇస్తుందని ఆయన తెలిపారు. చంద్రన్న భీమా క్రింద 5లక్షల రూపాయల ప్రమాదం లో మరణించిన వారి కుటుంబాలకు అందించడము జరుగుతుంద న్నారు. దర్శి నియోజకవర్గ పరిధిలోని 3 వేల కోట్ల రూపాయలతో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టా మన్నారు. దర్శిలో అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్, 2కోట్ల రూపాయలతో పార్క్, మినీ స్టేడియం,సెంట్రల్ లైటింగ్, కురిచేడులో 30 కోట్ల రూపాయలతో సోషవెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. దర్శి నియోజకవర్గ పరిధిలోని సీఎం.రిలీఫ్ ఫండ్ల క్రింద 19 కోట్ల రూపాయలు అందించడము జరిగిందన్నారు. ముండ్లమూరు ముండ్లమూరు మండలంలో 125 కోట్ల రూపాయలతో సాగునీటి ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేశామన్నారు. దీని వల్ల 18 వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చిందన్నారు. సింగన్నపాలెం నుండి ముండ్లమూరు వరకు 19 కోట్ల రూపాయల తో రోడ్డు నిర్మించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. దోర్నవు వాగు మీద చెక్ డ్యామ్ ఏర్పాట్లు చేస్తామని ఆయన అన్నారు. గ్రామంలో రోడ్డులు అన్ని రాబోయే రోజుల్లో పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఎన్నికల్లో గా రోడ్లును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని ఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రజలు అందరూ ప్రభత్వాని కి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఎవ్వుడు ఎన్నికలు వచ్చినా ప్రభత్వానికి ప్రజలు అందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి పెన్షన్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధిక్రింద లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోదర్శి ప్రత్యేక అధికారి బి.రవి, ముండ్లమూరు ఎంపీపీ మందలవు వెంకట్రావు, జడ్పీటిసి నాగరాజు ,ఎంపీటీసీ యేసు,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీసోమేపల్లి శ్రీనివాస్ రావు, చంద్ర మౌళి,వరగాని పౌల్,ఎం పీడీఓ వెంకట రెడ్డి,తహసిల్దార్ గంగాధర్, ఎలు పాల్గొన్నారు.

దుర్గగుడిలో రాహు కేతు పూజలు

విజయవాడ, సూర్య బ్యూరో : ఇంద్రకీలాద్రిపై బెజవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో శక్తివంతమైన రాహు-కేతు పూజలను నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు, వేదపండితులు సన్నాహాలు చేస్తున్నారు. వచ్చేనెల 6వ తేదీ మాఘమాసం ప్రారంభసందర్భంగా రాహు-కేతు పూజల ప్రారంభ ఏర్పాట్లు చేస్తున్నారు. జాతక రీత్యా రాహు-కేతువులు సరిగా లేకపోతే ఏదో ఒక విధంగా నష్టం వాటిల్లుతుందని జ్యోతిష్యాలు చెబుతుంటారు. రాహు-కేతువూజ అనగానే రాష్ట్రంలో మొట్టమొదట గుర్తుకు వచ్చేది శ్రీకాళహస్తీశ్వరాలయం. పంచభూతాత్మక లింగాల్లో వాయులింగం ఉన్న ఆలయంగా శ్రీకాళహస్తి ప్రసిద్ధి. ఈ వాయులింగం ఉన్నచోట రాహు-కేతు పూజలు చేస్తే దోషం తగ్గుతుందనేది భక్తుల విశ్వాసం. అందుకే దేశం నలుమూలల నుంచి భక్తులు ఎక్కువగా రాహు-కేతు పూజలు చేయించుకునేందుకు శ్రీకాళహస్తికి వెళుతుంటారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండటంతో విడతలవారీగా ఈ పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు రాహు-కేతు పూజలు నిర్వహించడం ఇటీవల ఎక్కువైన నేపథ్యంలో రాహువుకు అధిష్టాన దేవత అయిన బెజవాడ కనకదుర్గమ్మ స్వయంభువుగా వెలిసిన ఇంద్రకీలాద్రిపై కొత్తగా రాహు-కేతు పూజలను ప్రారంభించేందుకు దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కోటేశ్వరమ్మ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ పూజల విధివిధానాలను వేదపండితులు రూపొందిస్తున్నారు. దేవస్థానంలో ఈ రాహు-కేతు పూజల నిర్వహణకు అనువైన స్థలాన్ని కూడా ఇప్పటికే నిర్ణయించారు. ప్రతి రోజూ రాహు కాలంలో భక్తులు అర్చన చేసుకునేలా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రజల జాతక రీత్యా రాహు-కేతువుల దోష ప్రభావం ఎక్కువగా ఉంటుందని, నవగ్రహాలలో ఈ రాహువు, కేతువులకు అధిపతి అమ్మవారే. కాబట్టి అమ్మవారి సన్నిధిలో భక్తులు రాహు-కేతు పూజలు నిర్వహించుకుంటే అమ్మవారి అనుగ్రహంతో దో షాలు తొలగిపోయి పెళ్లికాని ఆడపిల్లలకు పెళ్లవుతుందని, భార్యాభర్తల మధ్య అన్యోన్య దాంపత్యంతో సంతానప్రాప్తి కలుగుతుందని, ఇంకా సర్పదోష నివారణ తదితర సమస్యలకు సానుకూలతలు సిద్ధిస్తాయని దేవస్థానం వేదపండితులు చెబుతున్నారు. ప్రస్తుతం దుర్గమ్మ సన్నిధిలో రాహు-కేతు పూజలు నిర్వహించుకునే సౌకర్యం లేకపోవడంవల్లే భక్తులు శ్రీకాళహస్తికి వెళుతున్నారని, కనకదుర్గమ్మ ఆలయంలో రాహు-కేతు పూజలు ప్రారంభమైతే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందంటున్నారు.

మాఘమాసంలో ఫిబ్రవరి 6 నుంచి ప్రారంభం

రాహు-కేతు పూజలు నిర్వహిస్తే విశేష ఫలం సిద్ధిస్తుంది... నవగ్రహాలలో రాహువుకు అధిష్టాన దేవత దుర్గమ్మ. అమ్మవారి కిరణాలవల్లే సష్టి మొత్తం నడుస్తోంది. రాహు-కేతువులు సూర్యచంద్రుల చుట్టూ తిరుగుతుంటారు. రాహు-కేతువుల మధ్య ఉన్న గ్రహాలు కాలసర్ప యోగితమైనవి. దుర్గమ్మ సన్నిధిలో రాహు-కేతు పూజలు నిర్వహిస్తే కాల సర్ప దోషాలు, సప్తమాలికా యోగాలు నివత్తి అవుతాయి. కాలసర్పదోషం ఉన్నవారికి వివాహాలు, సంతాన ప్రాప్తి ఆలస్యమవుతాయి. ఈ సమస్యలన్నీ సానుకూలమై పరమేశ్వరి అనుగ్రహం కలగాలంటే దుర్గమ్మ సన్నిధిలో రాహు-కేతు పూజలు నిర్వహిస్తే విశేష పలం లభిస్తుంది. శ్రీకాళహస్తి రాహు-కేతు గ్రస్తమైన దేవాలయంగా చెబుతారు. ఈ కారణంగానే భక్తులు ఎక్కువగా రాహు-కేతు పూజలు చేయించుకోవడానికి శ్రీకాళహస్తి దేవాలయానికి వెళుతున్నారు. కానీ రాహువుకు అధిష్టాన దేవత దుర్గమ్మ కాబట్టి ఇంద్రకీలాద్రిపై కూడా రాహు-కేతు పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం, స్థానాచార్యులు శివప్రసాద్‌శర్మ తెలిపారు.

జీఓలుమాకు వద్దు...రోడ్డు నిర్మించండి

● జన్మభూమిని బహిష్కరించిన సబ్‌ప్లాన్ గిరిజనులు ● జన్మభూమి బృంధాన్ని అడ్డుకున్న గిరిజనులు ● రోడ్డుపై గిరిజనులు బైటాయింపు ● రోడ్డుపైనే వంటా వార్పు



శంఖవరం మేజర్ న్యూస్(తూర్పుగోదావరి జిల్లా):ప్రభుత్వాలు ఎన్ని మారినా గిరిజనుల అబివృద్ధికి పెద్ద పీత వేస్తామని,పెద్ద మొత్తాల్లో నిధులు కటాయిస్తున్న మాటలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని గిరిజనుల ఆవేధన .రహదారులు త్రాగునీరు,విద్య,గృహనిర్మాణం వంటి మౌలిక వసతులు కల్పి స్తున్నపటికీ ఉప ప్రణాళికాప్రాంత(సబ్‌ప్లాన్)గిరిజనుల దరికి చేరటంలేదని ఆవే. దన వ్యక్తం చేస్తున్నారు.రహదారి ఎన్నో యేళ్ళుగా శిధిలా వ్యవస్థకు చేరు కున్నప్పటికీ రోడ్డు మరామత్తులుకానీ,రోడ్డు పునర్మిణం చేపట్టటంలేదని మా సమస్యలు గిరిజన రాతలు నీటి మీద రాతల్లాగే మిగిలి ఉన్నాయని ఆధివాస సంఘం నాయకులు వెళ్ళగక్కుతున్నారు.నాల్గోవ జన్మభూమి భహిష్కరించి నా...5వ జన్మభూమిలో ఏడాదికి ఒక జీఓని విడుదల చేసి నేటికి నాలుగు సార్లు కొబ్బరికాయ కొట్టిన దాఖలాలు ఉన్నాయని మా కన్నిరును తుడవటానికి కూడా మొక్కుబడిగా చేసినట్లు కనిపిస్తున్నదని గిరిజనులు ఆరోపించారు.వివరాల్లోకి వెళితే తూర్పుగోదావరి జిల్లా శంఖవరం మండలంలో ఉపప్రణాళిక ప్రాతమైన పెదమల్లావురం,వేళంగి,గౌరంపేట,జి.కొత్తపల్లి పంచాయితీ పరిధిలో సుమారు 50గ్రామాలకు ప్రధాన రహదారి అయిన శంఖవరం పెదమల్లావురం రోడ్డు పూర్తిగా శిధిలా వ్యవస్థకు రావడంతో 06 జనవరి 2017న పెదమల్లావురంలో జరగవలసిన 4వ విడత జన్మభూమిని భహిస్కరించి ప్రభుత్వానికి అల్టిమెటం జారీచేశారు.దాంతో ఏడాది నాటికి పంచాయితీరాజ్ రూరల్ డవలప్‌మెంట్ జీఓ నెం:59ని 28 మే 2018న జీఓను విడుదల చేసి చేతులు దులువుకున్నారని గిరిజన నాయకులు ఆరోపిస్తున్నారు.జీఓ విడుదలై నేటికి 8నెలలు కావస్తున్నా రోడ్డు నిర్మాణం మాత్రం చేపట్టలేదంటూ జన్మభూమి నోడల్ బృందం వద్ద వాపోయారు.ఈ జన్మభూమి మాకు వద్దంటూ మా సమస్యలు తీరనవ్పుడు ఈ సభలు ఎందుకంటూ అధికారులను నిలదీశారు.6వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించడానికి వెళుతున్న నోడల్‌బృందానికి ఎదురు దెబ్బతగిలింది. పెదమల్లావురం పంచాయితీ శివారు గ్రామమైన శృంగదారలో రోడ్డు మధ్యలో మామిడి చెట్లను నరికి పరిచి రోడ్డుపై రెండు పంచాయితీ పరిధిలోగల గిరిజనులందరూ రోడ్డుపై భైటాయించి మాయిదారి జన్మభూమి మాకు వద్దంటూ,అధికారులు గో బ్యాక్ అంటూ నినాదాల హోరెత్తించారు.అధికారులకు గత్యాంతరం లేని పరిస్థితుల్లో మధ్యహ్నాం 1గం॥వరకూ మండుటెండలో నిలబడి చర్చలు జరిపినప్పటికీ ఫలితం దక్కకపోవడంతో జన్మ భూమి మా ఊరు నోడల్ బృందానికి వెనుక తిరగవలసిన పరిస్థితి ఏర్పడింది. జన్మభూమిని భహిష్కరిస్తారనే ముందుగా పసిగట్టిన అధికారులు అన్నవరం పోలీసుల సహకారంతో స్పషల్ రాపిడ్గపోలీస్ బృందాన్ని తీసుకు వెళ్ళిన గిరిజనులు మాత్రం శాంతి యుతంగా అదికారులు సమస్యలను విన్నవించుకని రోడ్డుపై భైటాయించి ధర్నను నిర్వహించడంతో ప్రశాంత వాతావరణంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు ఎప్పటికవ్పుడు పరిస్థితిని గమనించారు.అధికారులు జిల్లా అదికారుల దష్టికి తీసుకు వెళతామని గిరిజనులకు చెప్పి వెనుదిరిగారు.

మంత్రి లోకేష్‌కు సీఎం అయ్యే అర్హత ఉంది

విజయవాడ, సూర్య బ్యూరో : ప్రజాసేవకు టీడీపీ ప్రభుత్వమే నిదర్శనమని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ అన్నారు. కష్ణా జిల్లా చందర్లపాడు మండలం చింతలపాడులో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులను జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల ముంగిటకు తీసుకొస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కిందన్నారు. నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేస్తూ కోతలు లేకుండా చేశారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్న మంత్రి నారా లోకేష్‌కు భవిష్యత్తులో ముఖ్యమంత్రి అయ్యే అర్హత నూరు శాతం ఉందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని, ఆయనకు సమాధానం చెప్పడానికి నేనొక్కడిని చాలన్నారు.


సింగపూర్ సహకారంతో తొలి అడుగులు : సీఎం చంద్రబాబు



అమరావతి, సూర్య బ్యూరో : సీఎం చంద్రబాబు, సింగపూర్ మంత్రి ఈశ్వరన్ సారథ్యంలో సంయుక్త అమలు పర్యవేక్షణ కమిటీ సమావేశమైంది. గత వైభవానికి, వర్తమానానికి భవిష్యత్తుకు అద్దం పట్టేలా వెల్‌కమ్ గ్యాలరీ ఉండాలని చంద్రబాబు చెప్పారు. 75 రోజులలో అమరావతి వెల్‌కమ్ గ్యాలరీ నిర్మాణం పూర్తవ్వాలని ఆదేశించారు. సింగపూర్ సహకారంతో తొలి అడుగులు వేయగలిగామని, ఇంతటి మహానగరాన్ని నిర్మించుకోగలుగుతున్నామని ఆయన పేర్కొన్నారు. మనం చేస్తున్న క షిని గమనించే జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నాయని తెలిపారు. విశాఖలో డేటా హబ్ పెట్టడానికి అదానీ గ్రూవు ముందుకొచ్చిందని, మరో సంస్థ ఏపీపీ రామాయపట్నంలో పేపర్ మిల్లు పెడుతోందని చెప్పారు. డేటా హబ్ ద్వారా మెరుగైన ఇంటర్నెట్ సేవలు అందించే కీలక కేంద్రంగా ఏపీ అవతరించనుందన్నారు. డేటా హబ్‌ను వినియోగించుకునేందుకు ఐటీ కంపెనీలు, డేటా సెంటర్లు, హార్డ్‌వేర్ సప్లయర్లు, సాఫ్ట్‌వేర్, స్టార్టప్‌లు, టెలికం సంస్థలు ఏపీకి వచ్చే అవకాశం ఉందని సీఎం వెల్లడించారు. ఫిబ్రవరి నుంచి పూర్తిస్థాయిలో సింగపూర్‌కు విమాన సేవలు అందిస్తామని చంద్రబాబు చెప్పారు.

కడప గడపలో అడుగుపెడుతున్న వైసీపీ నేత

• భారీగా స్వాగత ఏర్పాట్లు, శ్రేణుల్లో ఉత్సాహం
• ఎన్నికల సమరానికి సన్నద్ధం • ఇక టికెట్లపై నేతల్లో ఉత్కంఠ



(కడప సూర్య ప్రత్యేక ప్రతినిధి) : 'ప్రజా సంకల్ప యాత్ర' పేరుతో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రను ముగించుకుని శుక్రవారం కడప గడపలో అడుగు పెడుతున్నారు. 424 రోజుల తరువాత జిల్లాకు విచ్చేస్తున్న జగన్‌కు పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇక సార్వత్రిక ఎన్నికలపైనే దృష్టి పెట్టి పార్టీ శ్రేణుల్ని సమాయత్తం చేసే పనిలో జగన్ బిజీబిజీగా ఉంటారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేలే బరిలో ఉంటారా లేదా ఏదైనా మార్పులు చేర్పులు ఉంటాయా అన్న చర్చ కొనసాగుతోంది. పీకే సర్వేతో పాటు ఇతర సర్వేలలో గెలువుగుర్రాలు ఎవరన్నది తేలిందో వారికే సీట్లు అంటూ ప్రచారం సాగుతోంది. జగన్ రాకతో ఇక జిల్లాలో రాజకీయాలు గరంగరంగా మారనున్నాయి.

341 రోజులు పాదయాత్ర: ప్రజా సంకల్ప యాత్ర పేరుతో 2017 నవంబరు 6న ఇడువులపాయ నుంచి ప్రారంభమైన పాదయాత్రజిల్లాలో ఏడు రోజుల పాటు సాగింది. 93.8 కిలోమీటర్లు పాదయాత్ర జరిపిన జగన్ ఐదు నియోజకవర్గాలు, ఐదు మండలాల్లోనే పర్యటించారు. ఆ తరువాత కర్నూలు, అనంతపురం, చిత్తూరు మీదుగా ఇచ్ఛాపురం వరకు కొనసాగి, బుధవారం పాదయాత్రకు ముగింపు పలికారు. పాదయాత్రమొదలైన నాటి నుంచి నేటి వరకు 429 రోజులు గడిచినా 341 రోజులే పాదయాత్ర కొనసాగించారు. కోర్టు కేసులు, ఇతరత్రా వ్యవహారాలతో 90 రోజుల వరకు పాదయాత్రకు విరామం ఇచ్చారు. జిల్లాలో పాదయాత్ర ముగింపు రోజు నుంచి లెక్కిస్తే మొత్తం 424 రోజుల తరువాత శుక్రవారం జిల్లాలో జగన్ అడుగు పెడుతున్నారు. సుదీర్ఘ విరామం తరువాత ప్రజాసంకల్ప యాత్రను విజయవంతం చేసుకుని జిల్లాకు విచ్చేస్తున్న జగన్‌కు పెద్ద ఎత్తున స్వాగతం పలికేందుకు నేతలు, శ్రేణులు సిద్ధమవుతున్నారు. సర్వమత సమానత్వం కింద మొదట హిందూ ధార్మిక సంస్థ అయిన తిరుమలేశుని దర్శనం, ఆ తరువాత శుక్రవారం (ఈనెల 11) సాయంత్రం కడపలోని పెద్ద దర్గాను సందర్శించుకుని అదే రోజు జగన్ వులివెందులకు వెళతారు. ఈ నెల 12న ఇదువులపాయలో వైఎస్ సమాధికి నివాళి, ఆ తరువాత వులివెందులలోని చర్చిలో ప్రార్థనలు నిర్వహించి 13 వరకు వులివెందులలోనే గడువుతారు. ఈ సందర్భంగా ప్రజాదర్బార్ నిర్వహిస్తారని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. 14 నెలల పాటు జిల్లా రాజకీయాలు, పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉన్న జగన్ ఇక సార్వత్రిక ఎన్నికలపై ప్రత్యేక దష్టి పెట్టి అభ్యర్థులు ఎవరన్నది తేలుస్తారని సమాచారం. సంక్రాంతి తరువాత తిరిగి బస్సు యాత్రప్రారంభిస్తారని, జిల్లాలో కూడా మిగిలిన నియోజకవర్గాల్లో జగన్ పర్యటన ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

సిట్టింగ్‌లకే సీట్లు దక్కేనా?: జిల్లాలో 2014 ఎన్నికల నాటికి వైఎస్ సానుభూతి ప్రభంజనంతో పాటు జగన్‌పై ఉన్న అభిమానం ఓట్లు కురిపించాయి. ఈ నాలుగున్నరేళ్లలో అధికార పక్షం జిల్లాలో పలు అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి బలపడినట్లు రాజకీయవర్గాలు పేర్కొంటున్నాయి. వులివెందులకు కష్ణా జలాలు, ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో పాటు పలు అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో టీడీపీ బలం బాగానే వుంజుకుంది. ఈ పరిస్థితుల్లో ఉన్న సిట్టింగ్ అభ్యర్థులు గెలువు సాధిస్తారా అన్న చర్చ ఆ పార్టీలో నడుస్తోంది. ఈసారి ఎన్నికలు ఆర్థిక వనరులతో ముడిపడి ఉండడంతో రూ.కోట్లు అవసరం ఉంటుందని అన్ని పార్టీలు అంచనా వేస్తున్నాయి. చాలా మంది ముఖ్య నేతలు అధికార పార్టీలోకి చేరడం వల్ల వైసీపీ ఉన్న నేతలతోనే సర్దుకునే పరిస్థితి ఉంది. పీకే సర్వేతో పాటు వివిధ సర్వేలు నిర్వహించిన జగన్ గెలువు గుర్రాలు ఎవరన్నది ఓ అంచనాకు వచ్చినట్లు ఆ పార్టీ నేతలే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. పార్టీ కార్యక్రమాలను మొక్కు బడిగా నిర్వహించడం వంటి సంఘటనలతో ఇప్పటి వరకు జిల్లాలో పార్టీ స్తబ్దుగా ఉంటూ వస్తోంది. అధినేత జగన్ 14 నెలలు పాటు జిల్లాలో లేకపోవడం మరో కారణంగా మారింది. వెరసి ఈ సారి పది అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాలు దక్కించుకుని టీడీపీకి తమ సత్తా ఏమిటో చూపాలని జగన్ గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. అందుకే ఈసారి గెలువు గుర్రాలకే సీట్లు అన్న చర్చ పార్టీలో నడుస్తోంది. ఈ నేపథ్యంలో సిట్టింగుల్లో ఏదైనా మార్పు ఉంటుందా అన్న చర్చ కూడా జోరుగానే వినిపిస్తోంది. ఇప్పటి వరకు అధినేత తమకే సీట్లు అంటూ గట్టిగానే హామీ ఇచ్చారని సిట్టింగ్ ఎమ్మెల్యేలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

కొన్ని స్థానాల్లో మార్పులకు అవకాశం: 2014 ఎన్నికల్లో తొమ్మిది అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాలు వైసీపీ గెలుచుకుంది. జమ్మలమడుగు, బద్వేలు వైసీపీ ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, జయరాములు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. ప్రస్తుతం ఈ రెండు నియోజకవర్గాల్లో సుధీర్‌రెడ్డి, డాక్టర్ వెంకట సుబ్బయ్యలను ఇన్‌చార్జిలుగా పెట్టారు. రాజంపేటకు ఇన్‌చార్జిగా ఆకేపాటి అమరనాథరెడ్డి కొనసాగుతున్నారు. మిగిలిన ఏడు నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలే పార్టీ ఇన్‌చార్జిలుగా కొనసాగుతుండగా వులివెందులలో మాజీ ఎంపీ అవినాష్ ఆ బాధ్యతలు చూస్తున్నారు. కడప ఎంపీ స్థానాన్ని ఎట్టి పరిస్థితుల్లో టీడీపీ గెలుచుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. అందుకని వైసీపీ కూడా వ్యూహ ప్రతివ్యూహాల్లో మునిగితేలుతూ ఈసారి కడప లోక్‌సభ అభ్యర్థి మార్పు ఉంటుందని పార్టీలో చర్చ సాగుతోంది. వైఎస్ కుటుంబంలోనే ఎవరో ఒకరు పోటీ చేసే అవకాశం ఉందని అవినాష్‌కు ఎక్కడైనా ఎమ్మెల్యేగా అవకాశమిస్తారని సమాచారం. ఇక జమ్మలమడుగు నియోజకవర్గంలో సుధీర్‌రెడ్డి ధీటైన అభ్యర్థి కాదని, అక్కడ కూడా కొత్త వారికి అవకాశమివ్వాలని ఆలోచన చేస్తు న్నట్లు సమాచారం. సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా జగన్ వ్యవహరిస్తూ ఇక పూర్తిస్థాయిలో జిల్లా రాజకీయాలపై దష్టి పెట్టనున్నారని పార్టీ నేతలు వెల్లడిస్తున్నారు. జగన్ జిల్లాకు వస్తున్నారన్న సమాచారంతో జిల్లాలోని ఆ పార్టీ నేతలు, శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఇక జిల్లా రాజకీయాలు కూడా అధికార పక్షానికి ధీటుగానే వ్యవహారాలు ఉంటాయని ప్రచారం సాగుతోంది. సంక్రాంతి తరువాత వైసీపీ పూర్తి స్థాయిలో సార్వత్రిక ఎన్నికలపై ద ష్టి పెట్టి అడుగులు వేయనుండడంతో జిల్లా రాజకీయాలు గరంగరంగా మారనున్నాయి. కాగా, జగన్ పాదయాత్ర పూర్తి అయిన నేపథ్యంలో బుధవారం కడపలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు.

అదరహో అనిపించనున్న ఆంధ్రా వంటకాలు

• పర్యాటక శాఖ నేతృత్వంలో ఆహార పండుగ
• విజయవాడ నోవాటెల్‌లో 15 రోజుల పాటు వేడుక
• తిరుపతి, కాకినాడలో సైతం వారం పాటు నోరూరించే రుచులు



విజయవాడ,సూర్యప్రధానప్రతినిధి : తెలుగునాట సుప్రసిద్ద వంటకాలకు కొదవ లేదు. కాకుంటే అవి కనుమరుగవుతున్నాయి. తెలుగుదనం ప్రతిబింబించే వంటకాలను మరింతగా జనబాహుళ్యంలోకితీసుకువెళ్లేలా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ నిరంతరం వివిధ కార్యక్రమాలు చేపడుతోంది. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ ఫెస్టివల్స్ను నిర్వహించాలని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో నగరంలో నూతనంగా ప్రారంభించిన నోవాటెల్ హోటల్లో జనవరి 11 నుండి 24 వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరగనుందని ఎపిటిఎ సిఇఓ, ఎపిటిడిసి ఎండిహిమాన్షు శుక్లా తెలిపారు. ఈ విడత ప్రత్యేకత ఏమిటంటే ఏకకాలంలో మూడు చోట్ల ఆహార ఉత్సవాలు నిర్వహించటం. ఇటు విజయవాడ నోవాటెల్తో పాటు తిరుపతిలోనిహోటల్ మానస్ సరోవర్, కాకినాడలోని మహేంద్రా మిఠాయి వాలాలలో ఈ ఆంధ్రా ఆహార పండుగలు నిర్వహిస్తున్నారు. విజయవాడలో జరిగే కార్యక్రమానికి స్వయంగా రాష్ట్రపర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా హాజరు కానుండగా ఆహార పండుగను పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఆచార్య జయరామి రెడ్డిప్రరంభించనున్నారు. జనవరి 12వ తేదీన తిరుపతిలో ఆహార పండుగ ప్రారంభం కానుంది. తిరుపతి, కాకినాడలలో వారం రోజుల వరకే పండుగ పరిమితం కానుండగా,విజయవాడ నోవాటెల్లో 15 రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా భిన్న రకాల వంటకాలను ఆహార ప్రియులు స్వాగతిస్తున్నా, పోషక విలువలు, రుచుల పరంగా ఆంధ్రప్రదేశ్ వంటకాలు విభిన్నమైనవి. ఈఅంశాన్ని మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావటమే ప్రధాన ధ్యేయంగా రాష్ట్ర పర్యాటక శాఖ ఈ వినూత్న కార్యక్రమాన్ని తీసుకుంది. పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శిముఖేష్ కుమార్ మీనా బాధ్యతలు చేపట్టిన తదుపరి పర్యాటక శాఖ పరంగా వివిధ పనులు వేగం వుంజుకోగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు సూచనల మేరకు ఈ ఆంధ్రాఆహార పండుగలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. శాఖాహారం కావచ్చు, మాంసాహారం కావచ్చు... రాష్ట్ర ప్రజలకు ప్రీతిపాత్రమైన వంటకాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని బహుళప్రాచుర్యం పొందినవి కాగా, మరికొన్ని అంతగా పర్యాటకుల దృష్టిని ఆకర్షించలేక పోయాయి. ఈ లోటును భర్తీ చేయాలన్నదే పర్యాటక శాఖ ఉద్దేశ్యం అంటున్నారు ఆశాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా. తెలుగు సంస్కృతిలో అంతర్భాగంగా ఉన్న మన ఆహారం గురించి నేటి తరంతో పాటు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పర్యాటకులకుపరిచయం చేయాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టగా, సంవత్సరమంతా కార్యక్రమాలు నిర్వహిస్తామని పర్యాటక, భాషా, సాంస్కృతిక శాఖ కార్యదర్శి మీనా వివరించారు.గత ఏడాది 15 ఆహార పండుగలను నిర్వహించగా, ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. కార్యక్రమంలో భాగంగా మంగళగిరి చేనేత, లేపాక్షి, అరకు కాఫీ స్టాల్స్ కూడాఏర్పాటు చేయనున్నట్లు పర్యాటక శాఖ అధికారులు వివరించారు.పర్యాటక శాఖ నిర్వహించే ఈ వేడుకలో తెలుగుదనం ప్రతిబింబించే ముంత మసాలా రుచి చూడవచ్చు. శాఖాహారంలో దొండకాయ కొబ్బరి కూర రుచి చూస్తేవదిలిపెట్టరెవ్వరూ. తెలగపిండి, మునగాకు తాలింపు మజానే వేరు. మునగాకు వువ్వు కూర గురించి తెలిసిన వారు తక్కువనే చెప్పాలి.

ఆతిథ్య రంగంలో పెట్టుబడులకు అపార అవకాశాలు

• మార్కెటింగ్ వ్యూహాలపై ఇక పర్యాటక శాఖ దృష్టి
• ప్రభుత్వ, ప్రవేట్ రంగ భాగస్వామ్యమే ఇక కీలకం
• ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి హిమాన్షుశుక్లా



వెలగవూడి సచివాలయప్రతినిధి : రాష్ట్ర అతిధ్యరంగంలో పెట్టుబడుల పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారిహిమాన్షు శుక్లా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ విజయవాడ వేదికగా గురువారం అతిధ్యరంగంలో ఉన్న అవకాశాలపై రాష్ట్ర స్థాయి సదస్సునిర్వహించింది. విజయవాడలోని హరిత బెరం పార్కు వేదికగా సదస్సు జరగగా, రెండు సెషన్స్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్లామాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్లో ఉన్న వనరులు మరే రాష్ట్రంలోనూ లేవని, వాటిని సద్వినియోగం చేసుకోవటం ద్వారా పర్యాటక రంగాన్ని పరుగులుపెట్టించవచ్చని అన్నారు. రానున్న కాలంలో భవిష్యత్తు ప్రైవేటు పెట్టుబడిదారులదేనని, ఆ క్రమంలోనే పర్యటక శాఖ కేవలం మార్కెటింగ్పై దృష్టి పెడుతుందనివివరించారు. పర్యాటక శాఖ పరంగా ఔత్సాహిక పెట్టుబడి దారులకు తమ వంతు సహకారం అందిస్తామని, అవసరమైన భూమిని నిబంధనల మేరకుఇచ్చేందుకు తాము సిద్దంగా ఉన్నామని తెలిపారు. పర్యాటక శాఖ పరంగా ఆంధ్రప్రదేశ్లో అతిధ్య రంగం అభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి పరిశ్రమవర్గాలు అవగాహన కలిగించుకోవాలన్నారు. పర్యాటకుల పాదముద్రల పరంగా ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే జాతీయ స్థాయిలో మూడో స్థానాన్ని అందివుచ్చుకోగా,కీలక సమయాలలో అతిధి గృహాల కొరత నెలకొంటుందని దీనిని అధికమించే క్రమంలో ఈ సదస్సు ఏర్పాటు చేశామని శుక్లా పేర్కొన్నారు. ఇప్పటికే అతిధ్య రంగంలో ఉన్న అనుభవజ్ఞులతో పాటు, ఈ రంగంపట్ల ఆసక్తి ఉన్న ఔత్సాహికులకు సైతం ఉపకరించేలా ఈ సదస్సు కార్యాచరణనురూపొందించారు. తొలి సెషన్లో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి లక్ష్యంగా అతిధ్య రంగంలో పర్యాటక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్పర్యాటక ప్రాధికార సంస్థ అందిస్తున్న సేవల గురించి శుక్లా వివరించారు. ఆంధ్రప్రదేశ్ అతిధ్య రంగంలో ఉన్న పెట్టుబడి అవకా శాలపై పూర్తి అవగాహనకలిగించేలా కార్యక్రమం జరగగా, వివిధ రాష్ట్రాలతో పాటు డిల్లీ నుండి సైతం హోటల్ పరిశ్రమకు చెందిన నిపుణులు వచ్చారు. దాదావు 50 మంది తమఆలోచనలను అధికారులతో పంచుకుని, సందేహాలకు నివృత్తి పొందారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ తొలిసారి ఈ తరహా కార్యక్రమాన్ని ఎంచుకోగా, పర్యాటక శాఖకు చెందిన వి విధ స్థాయిల అధికారులు సదస్సులో అందుబాటులో ఉండి వ్యక్తిగతంగా కూ డా పెట్టుబడి దారులతో ముఖాముఖి సమావేశంఅయ్యారు. రెండో సెషన్లో సద'స్సుకు జ్ఞాన భాగస్వామిగా వ్యవహరిస్తున్న వి రిసార్ట్స్ అతిధ్య రంగంలో అందు బాటులో ఉన్న ఉత్తమ పద్దతులపై ఈ రంగనిపుణులు, ఔత్సాహికులకు వివరించింది.

అధికార దాహంతో సీఎం కావాలని కలలు కంటున్న జగన్

మంత్రి నక్కా ఆనందబాబు విమర్శ



అమరావతి, సూర్యప్రధానప్రతినిధి :ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన రెడ్డి అధికార దాహంతో సీఎం కావాలని కలలు కంటున్నారని సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, సాధికారిత శాఖల మంత్రి నక్కా ఆనందబాబు విమర్శించారు. సచివాలయంలో గురువారం మధ్యాహ్నం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ నిన్న ముగించిన పాదయాత్ర అంతా బూటకంగా అభివర్ణించారు. అది పాదయాత్ర కాదని, విహార యాత్ర అని అన్నారు. ఆ పాదయాత్రకు నిన్న ముగింపు ఏమిటని, ప్రతి 5 రోజులకు ముగింపేనని ఎద్దేవా చేశారు. ఆయన సరాసరి రోజుకు 8 కిలో మీటర్లు మాత్రమే పాదయాత్ర చేశారన్నారు. మొర్నింగ్ వాకింగ్, ఈవెనింగ్ వాకింగ్ లా చేసి ఆ పాద యాత్ర వల్ల ప్రజలకు ఏమీ ప్రయోజనం లేదని, ఆయన ఆరోగ్యానికి ఉపయోగపడిందన్నారు. కోడికత్తి పేరుతో మరో 19 రోజులు విశ్రాంతి తీసుకున్నారని చెప్పారు. పాదయాత్ర అంటే రాష్ట్రంలోని పరిస్థితులను తెలుసుకోవడం, సమస్యలపై ప్రజలు ఇచ్చిన విజ్ఞప్తులను స్వీకరించి, ఆయా శాఖలకు పంపి పరిష్కారానికి ప్రయత్నించాలన్నారు. అయితే ఆయన పాదయాత్రలో విజ్ఞప్తులు ఇచ్చినవారే లేదన్నారు. పాదయాత్రకు జగన్ కొత్త నిర్వచనం చెప్పారని విమర్శించారు. నోటి దురుసు, దూల వదిలించుకోవ డానికి, చంద్రబాబు నాయుదుని విమర్శించడానికేనన్నా రు. పాదయాత్ర సమయంలో ఆయన ఎక్కడైనా రాష్ట్రానికి కేంద్రం చేసిన అన్యాయం గురించి మాట్లాడారా?, ప్రధాని నరేంద్ర మోడీని విమర్శించారా? అని ప్రశ్నించారు. కేంద్రం అడుగడుగునా దగా చేస్తోందన్నారు. సీబిఐ కేసులు ఉండటం వల్ల కేంద్రంలో ఎవరు ఉంటే వారి కాళ్లు నాకుతుంటావ్ అని విమర్శించారు. ప్రజా సమస్యలను శాసనసభలో మాట్లాడకుండా ఏం వరగబెడదామను కుంటున్నారని జగన్ ని ఉద్దేశించి అడిగారు.ఇతని తండ్రి చేవెళ్ల నుంచి పాదయాత్ర చేసి, 23 జిల్లాల్లో ఏవిధంగా దోచుకోవాలో పరిశీలించారని, ఇంకా ఏమైనా మిగిలి ఉంటే ఎలా దోచుకోవాలో తెలుసుకోవడానికి ఆయన పాదయాత్ర చేశారని విమర్శించారు. ఆయన తండ్రి సెజ్ ల పేరుతో దోచుకున్నారని, ఆ తరువాత జగన్ జైలుకు వెళుతూ అధికారులను కూడా వెంట తీసుకువెళ్లారని చెప్పారు. 2009 ఎన్నికల్లో రూ.18 కోట్లు ఆస్తి ఉన్నట్లు ఆస్తుల వివరాలు తెలిపిన జగన్మోహన రెడ్డి 2010లో రూ.80 కోట్లు అడ్వాన్స్ టాక్స్ కట్టారని తెలిపారు. 2014 ఎన్నికలలో తండ్రి చనిపోయారన్న సానుభూతితో ఆ సీట్లైనా వచ్చాయని, ఈసారి అవికూడా రావన్నారు. ఆయన గెలిస్తే 50 కుటుంబాలకు ఒక కార్యకర్తను రూ.5వేలు జీతం ఇచ్చి పెడతానని చెబుతున్నారని, దోపిడీని వ్యవస్థీకృతం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నారని విమర్శించారు. 30 ఏళ్లు దోచుకోవడానికి ప్లాన్ వేశారన్నారు.పాదయాత్ర ముగింపు సందర్భంగా రైతులను ఆదుకుంటానని చెబుతున్నారని, వారిని తమ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుందని మంత్రి స్పష్టం చేశారు. వారు ఈ నాలుగున్నర ఏళ్లలోనే ఆనందంగా ఉన్నారని చెప్పారు. పట్టిసీమ ద్వారా డెల్టా ఆయకట్టు 12.5 లక్షల ఎకరాలకు నీరందించామని, కృష్ణా జలాలను రాయలసీమకు తరలించామని చెప్పారు. మొక్కజొన్న, జొన్న, పసుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించామని, కర్నూలులో ఉల్లి రైతులను ఆదుకున్నామని, మిర్చికి ధర లేకపోతే బోనస్ ఇచ్చి ఆదుకున్నామని వివరించారు. కేంద్రం సహకరించకపోయినా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళుతున్నారని చెప్పారు. ప్రతిపక్ష నేత జగన్ మాత్రం అమరావతి నిర్మాణాన్ని, పోలవరం ప్రాజెక్ట్ ని అడ్డుకోవడానికి ప్రయత్నించారని ఆరోపించారు. కోడి కత్తి కేసుని టెర్రరిస్టు కేసులా ఎన్ఐఏకి అప్పగించడం ఏమిటని మంత్రి ప్రశ్నించారు. జగన్మోహన రెడ్డి పగటి కలలు కనడం మానుకోవాలని సలహా ఇచ్చారు. బీజేపీ ద్రోహం చేసిందని, రాష్ట్రం పట్ల అవమానకరంగా వ్యవహరించిందన్నారు. కాంగ్రెస్ తో కలిసింది తమ స్వార్థం కోసం కాదని, రాష్ట్రం కోసమని స్పష్టం చేశారు. తాము గెలిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ ప్రమాణం చేసిందని మంత్రి ఆనందబాబు తెలిపారు.

28న కలెక్టర్ల కాన్ఫరెన్స్

అమరావతి, సూర్య బ్యూరో : ఈ నెల 28వ తేదీన జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) డాక్టర్ మన్మోహన్‌సింగ్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంవద్ద ఉన్న ప్రజావేదికలో జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు ఆ ప్రకటనలో ఆయన తెలిపారు.


సీఎం చంద్రబాబు పాదయాత్ర ప్రజల కోసం : వర్లరామయ్య



అమరావతి, సూర్య బ్యూరో : ప్రతిపక్ష నేత జగన్ అంతర్జాతీయ నేరస్తుడని టీడీపీ నేత వర్లరామయ్య ఆరోపించారు. 6 దేశాల్లో జగన్ మనీ లాండరింగ్‌కు పాల్పడ్డాడని, ఆ సమాచారాన్ని సీబీఐ ఎందుకు సేకరించడం లేదని విమర్శించారు. సీఎం చంద్రబాబు పాదయాత్ర ప్రజలకోసమైతే జగన్ పాదయాత్ర, విహార యాత్రఅని ఆయన ఎద్దేవాచేశారు. జగన్ వల్ల ఐఏఎస్‌లు జైలు పాలయ్యారని వర్ల రామయ్య దుయ్యబట్టారు.

జీఎస్టీపై ఏపీ అభ్యంతరాలను సమావేశంలో చెప్పాం

మంత్రి యనమల



అమరావతి, సూర్య బ్యూరో : జీఎస్టీపై ఏపీ అభ్యంతరాలను సమావేశంలో చెప్పామని మంత్రి యనమల రామక ష్ణుడు తెలిపారు. జీఎస్టీ మండలి సమావేశం అజెండా ఖరారు చేయడంలో రాష్ట్రాలను కేంద్రం పరిగణలోకి తీసుకోవడం లేదని విమర్శించారు. కేంద్రం అనుకున్న వస్తువులనే కౌన్సిల్ సమావేశంలో తీసుకొస్తు న్నారని, రాష్ట్రాల నుంచి వచ్చే ప్రతిపాదనలు చర్చకు రావడం లేదని యనమల ఆరోపించారు. రియల్ ఎస్టేట్‌కు సంబంధించి సమావేశంలో చర్చ జరిగిందని, వ్యాపారులకు రిజిస్ట్రేషన్ పరిమితి రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచుతూ జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకుందని యనమల రామక ష్ణుడు చెప్పారు.

పోలీసు శాఖలో అవార్డులు ప్రకటించిన ఏపీ డీజీపీ



అమరావతి, సూర్య బ్యూరో : పోలీసుశాఖలో ఏబీసీడీ అవార్డులను ఏపీ డీజీపీ ఠాకూర్ గురువారం ప్రకటించారు. ఇందులో నెల్లూరు పోలీసులు మొదటి స్థానంలో నిలిచారు. అలాగే రెండు, మూడు స్థానాల్లో విజయవా, చిత్తూరు పోలీసులు నిలిచారు. వీరికి సీఎస్ అనిల్ చంద్రవునేట అవార్డులను అందజేశారు.

ప్రతిపక్ష నేతకు మంత్రులు, ఎమ్మెల్యేల బహిరంగ లేఖ

అమరావతి, సూర్య బ్యూరో : ప్రతిపక్ష నేత జగన్‌కు మంత్రులు, ఎమ్మెల్యేల బహిరంగ లేఖ రాశారు. జగన్ ఓ సైకో, మానసిక వ్యాధితో బాధపడుతున్నాడని, 12 చార్జిషీట్లలో ఏ-1 ముద్దాయిగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని లేఖలో దుయ్యబట్టారు. బెయిల్ కోసం కాంగ్రెస్ నేత సోనియాకు జగన్ అమ్ముడుపోయారని ఆరోపిం చారు. కేసుల మాఫీ కోసం మోదీకి జగన్ అమ్ముడు పోయారని, అవినీతి సొమ్ముతో పార్టీని స్థాపించారని మంత్రులు, ఎమ్మెల్యేలు ధ్వజమెత్తారు. అసెంబ్లీకి రాకుండా జీతాలు తీసుకోవడం ప్రజాద్రోహమని, పాదయాత్రలో ఒక్కసారైనా ప్రధాని మోదీ చేసిన ద్రోహంపై మాట్లాడలేదని మండిపడ్డారు. పాదయాత్రలో ఎన్ని సమస్యలను ప్రభుత్వం దష్టికి తెచ్చారని, రాష్ట్రాభివద్ధి నిరోధకుడు జగన్ అంటూ మంత్రులు, ఎమ్మెల్యేలు లేఖలో ధ్వజమెత్తారు.

మరో నెల రోజుల్లో మెట్రో ప్రాజెక్టు నివేదిక




విజయవాడ, సూర్య బ్యూరో : అమరావతి రాజధాని ప్రాంతంలో మెట్రో ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి సవివరణ నివేదిక మరో నెలరోజుల్లో సిద్ధం కానుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే మధ్యంతర డీపీఆర్ ఇచ్చిన శిస్ట్రా కన్సార్షియం సర్కార్ ఆలోచనలు, అధికారులు సూచనల మేరకు మార్పులు చేర్పులు చేస్తోంది. మొత్తం 73 కిలోమీటర్ల మేర మూడు కారిడార్లలో మెట్రో ప్రాజెక్టు రానుంది. ప్రాజెక్టును రెండు దశల్లో నిర్మించాలని భావిస్తున్నారు. మొదటిదశలో విజయవాడ నగరంలో, ఆ తర్వాత రాజధాని ప్రాంతానికి అనుసంధానించేలా ప్రణాళిక సిద్ధమవుతుందని అమరావతి మెట్రో రైల్ ఎండీ రామకష్ణారెడ్డి తెలిపారు.

రసాభాసగా ఉయ్యూరు జన్మభూమి

విజయవాడ, సూర్య బ్యూరో : ఉయ్యూరులో జన్మభూమి-మాఊరు సభ రసాభాసగా మారింది. టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. టీడీపీ-వైసీపీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో కాసేవు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసుల రంగప్రవేశంతో గొడవ సద్దుమణిగింది. ఎమ్మెల్యే బొడె ప్రసాద్‌ను వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులపాటి దూషించడంతో గొడవ మొదలైంది. రెండు వర్గాలు ఘర్షణకు దిగాయి. దీంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. ఇరువర్గాల కార్యకర్తలను పోలీసులు అదువులోకి తీసుకున్నారు. ఆ తర్వాత వైసీపీ నేత పార్థసారథిని అక్కడినుంచి పంపేశారు.

30 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు



అమరావతి, సూర్య బ్యూరో : జనవరి 30 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగ నున్నాయి. ఐదు రోజుల పాటు శాసనసభ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టనుంది.

అసెంబ్లీ మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలు



వెలగవూడి సచివాలయప్రతినిధి : సంక్రాంతి సంబరాల్లో భాగంగా అసెంబ్లీ మహిళా ఉద్యోగులకు గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. 30 మంది మహిళా ఉద్యోగులు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగ్గులను పరిశీలించిన ఎమ్మెల్సీ శమంతకమణి పోటీల్లో పాల్గొన్న మహిళలను అభినందించారు. ఉద్యోగ సంఘాల నేతలు ముగ్గుల పోటీలకు అన్ని ఏర్పాట్లు చేశారు.



పందెం కోడి రెఢీ

ప్రపంచంలోని ప్రతి దేశంలో కొన్ని దురాచారాలుంటాయి. వీటిల్లో కొన్నింటిని సమాజం, చట్టం రెండూ ఒప్పుకోవు. కొన్నింటిని సామాజికంగా, నైతికంగా అంగీకరించకపోయినా చట్టం ఆమోదిస్తుంది. చట్టం దురాచారంగా పరిగణించినవి ప్రజలు దురాచారంగా చూడరు. వాటిని తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలంటారు. వాటిని పాటించాల్సిందేనని వాదిస్తారు. ఈ విషయంలో చట్టానికి, ప్రజలకు ఎప్పుడూ ఘర్షణ జరుగుతూనే ఉంటుంది.జనం చట్టాన్ని ధిక్కరించి కూడా సంప్రదాయాల పేరుతో ఆ దురాచారాలను పాటిస్తూనే ఉంటారు. ప్రభుత్వాలు కూడా ఏమీ చేయలేవు. పైగా ఓట్ల కోసం చూసీచూడనట్లుంటాయి. కేంద్రం ఆ దురాచారాల మీద నిషేధం విధిస్తే ఎత్తేయాలని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతో పోరాడతాయి.కేంద్రం నిషేధం విధించినా, న్యాయస్థానాలు కన్నెర్ర చేసినా జనం పట్టించుకోరు. అలా పందాలను లాంఛనంగా ప్రారంభించారు కూడా. పోలీసులు వీరి కన్నుసన్నల్లోనే పనిచేస్తుంటారు. కొన్నిచోట్ల దాడులు చేసినా అది నామమాత్రమే. ఈసారి బడా పందెంరాయుళ్లు కొందరు విదేశీ కోళ్లు తీసుకొస్తున్నట్లు వార్తలొచ్చాయి. పందెం కోళ్లను కొన్ని నెలల ముందునుంచే పోషిస్తుంటారు కాబట్టి విదేశీ కోళ్లను ఎప్పుడో తెప్పించేవుంటారు.ఇక పెద్ద నోట్ల రద్దుతో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం ఇంకా కొనసాగుతుండటం చూస్తూనే ఉన్నాం. ఇది కొత్త ఏడాదిలోనూ కొన్ని నెలలు కొనసాగుతుందని వార్తలొస్తున్నాయి. అయితే పందెంరాయుళ్లు మాత్రం 'డోంట్ కేర్' అంటున్నారు. కోట్ల రూపాయలు చేతులు మారే కోడి పందాలు ఆర్థిక సంక్షోభం కారణంగా ఆగవంటున్నారు. ఈ పందాల్లో కొత్త నోట్ల తోపాటు పాత నోట్లు (రద్దయిన) నోట్లు కూడా వాడేందుకు పందెంరాయుళ్లు సిద్ధమయ్యారని ఓ ఆంగ్ల పత్రిక సమాచారం. ఆర్థిక సంక్షోభం కారణంగా తమలో జోష్ తగ్గలేదని చెబుతున్నారట...! ఆంధ్రాలో కోడిపందాల మాదిరిగానే తమిళనాడులో సంక్రాం తికి జల్లికట్టు క్రీడ ప్రసిద్ధి. పశువుల ను (ప్రధానంగా ఎద్దులను) హింసించే ఈ క్రీడను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. పొంగల్ పేరుతో సంక్రాంతిని వేడు కగా జరుపుకునే తమిళ నాడులో జల్లికట్టుపై నిషేధం ఎత్తేయాలని అధికార అన్నాడీ ఎంకే సహా ప్రతిపక్షాలన్నీ డిమాం డ్ చేస్తున్నాయి. ముఖ్య మంత్రి పన్నీర్సెల్వం పీఠం అధిష్టించాక మొదటి సారి ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసినప్పుడు జల్లికట్టుకు అనుమతి ఇవ్వాలని కోరారు. జల్లికట్టు కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తా మని డీఎంకే ప్రకటించింది. తమిళ నాడులో జల్లికట్టు కూడా ఓటర్లను ఆకర్షించే అంశ మే. గత ఏడాది జయలలిత కూడా జల్లికట్టు కోసం కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కాని సుప్రీం కోర్టు బ్రేక్ వేసిం ది. అయినప్పటికీ కొన్ని చోట్ల ధిక్కరించి జల్లికట్టు నిర్వహించారు. ఓట్లు కావాలి కాబట్టి అన్నాడీఎంకే పెద్దగా పట్టించు కోలేదు.అనేక రాష్ట్రాల్లో చట్టం నిషేధించిన క్రీడలు, దురాచారాలున్నాయి. అయినప్పటికీ వాటిని పూర్తిగా రూపుమాపడం సాధ్యం కాదు. ఇందుకు పాలకుల, అన్ని పార్టీల మద్దతే కారణం.

కోడి పందాలు అనగానే గుర్తుకొచ్చేంది పల్నాటి యుద్ధం. కోడి పందాల కారణంగానే పల్నాడు యుద్ధంలో నెత్తురుపారింది. ఒకప్పుడు పల్నాడు ప్రాంతంలోని మాచర్ల ప్రాంతాన్ని మలిదేవరాజు పాటించేవారు. గురజాల ప్రాంతాన్ని నలగామరాజు ఏలేవారు. మలిదేవరాజు వద్ద బ్రహ్మనాయుడు, నలగామరాజు వద్ద నాగమ్మ మంత్రులుగా పని చేసేవారు. ఒకసారి బ్రహ్మ నాయు డు, నాగమ్మలు తమ కోళ్లతో పందాలు ఆడారు. తొలుత బ్రహ్మనాయుడు వుంజు చిట్టిమల్లు గెలవగా బరి ముగిసే సరికి నాగమ్మ వుంజు శివంగి గెలిచింది. దీన్ని మాచర్ల రాజులు అవమానంగా భావించ డంతో చిలికిచిలికి గాలివానగా మారి పల్నాటి యుద్ధానికి దారి తీసింది.బొబ్బిలి యుద్ధం కూడా ఇలాగే కొడిపందాల వల్లే జరిగింది. ఒకప్పుడు బొబ్బిలి, విజయనగర వుంజులు పోటీ పడ్డాయి. బరిలో తొలుత బొబ్బిలి వుంజులు గెలవడంతో విజయనగరరాజులు ఆగ్రహించారు. ఇక్కడ కూడా ఆఖరి బరిలో బొబ్బిలి రాజుల వుంజే గెలిచింది. దీన్ని చూసి బొబ్బిలి రాజులు గట్టిగా నవ్వడంతో అవమానం గా భావించిన విజయనగర రాజుల కోపం కట్టలు తెంచుకుందని చెబుతుంటారు. ఇది చివరకు యుద్ధానికి దారి తీసింది.

పందెం కోళ్లకు పెద్దాపురం శిక్షణ

కోడి పందాలకే కాదు పందెం కోళ్లకు శిక్షణ ఇచ్చే నివుణులకూ పెద్దాపురం ప్రసిద్ధి. రాష్ట్రం నలుమూలలనుంచీ పెద్దాపురం వచ్చి ఇక్కడి నివుణులు పెంచిన కోళ్లను తీసుకుపోతుంటారు పందాల రాయుళ్లు అయితే ఈ పందాల ఆసక్తి ఈ నాటిది కాదు రాజుల కాలం నుండీ ఉంది., పెద్దాపురం చరిత్రలో కోడి పందాలు అనగానే టక్కున గుర్తొచ్చే రెండు పేర్లు విజయ నగరం సంస్థాన మహారాజు ఆనంద గజపతి మరియు పెద్దాపురం సంస్థానం మహారాజు రాయ జగపతి. వీరిద్దరూ విజయనగర సంస్థాన మహారాజు శ్రీ రాజా పెద విజయరామ గజపతి సంరక్షణలో కొన్ని సంవత్సరాలు పెరిగారు అయినప్పటికీ వీరిద్దరికీ ఒక్క క్షణం కూడా పడేదికాదు సకల విద్యా పారంగతులై,, సమ ఉజ్జీవులైన వీరిద్దరూ ప్రతీ విషయం లో పోటీ పడే వారు. మరీ ముఖ్యంగా కోడి పందాలలో,గెలుపోటములు ఇరువురికీ అటూ ఇటూ అయినా ఒకానొక సందర్భంలో పందెంలో ఓడిపోయిన ఆనంద గజపతి మా పెంవుడు కోడే గెలిచింది లే అంటూ గేలి చేసినట్టుగా కథనం...చారిత్రక పెద్దాపురం కోట వేదికగా కనుమ నాడు ఈ కోడి పందాలు అత్యంత వైభవంగా జరిగేవని ఆ పందాలలో పాల్గొనడానికి ... అనేక సంస్థానాల మహారాజులు వచ్చేవారని తెలుస్తుంది.మరింత ఆసక్తి కరమైన కథనం ఏమిటంటే ఒకా నొక యుద్ధంలో బ్రిటీషు వారి వైవు నిలిచి పోరాడాలని ఆనంద గజపతి ... ఫ్రెంచి వారి వైవు నిలవాలని రాయ జగపతి పట్టు బట్టగా కోడి పందాల ద్వారా తేల్చుకున్నారని మరొక కథనం...

1758 చెందుర్తి యుద్ధంలో 1759వ సంవత్సరంలో ఉండూరు వద్ద జరిగిన యుద్ధంలో వీరిరువురూ హోరా హోరీగా పోటీ పడగా ఉండూ రు యుద్ధంలో పెద్దాపురం మహారాజు రాయ జగపతి తుపాకీ గుండు దెబ్బకు మరణించగా. 1760వ సంవత్సరంలో విజయ నగరం మహారాజు ఆనంద గజపతి అస్వస్థతతో మరణించినట్టుగా చరిత్ర చెబుతోంది. మొత్తానికి పందెం కోళ్లు రెండూ ఉన్నన్నాళ్లూ విరుద్ధంగా ఉండడం, మరణం కూడా స్వల్పకాల వ్యవధిలో సంభవించడం చరిత్రలో ఒక పోరు కథగా మిగిలి పోయింది . నిజానికి కోనసీమలో సంక్రాంతి సందర్భంగా జరిగే కోడి పందాలను నిషేధించడం ఎవ్వరితరం కాదనే సంగతి అందరికీ తెలుసు. తెలం గాణలో కోడి పందాలు కొన్ని ప్రాంతాల్లో ఆడతారేమోగాని ఈ పందాలకు అసలు చిరునా మా ఆంధ్రప్రదేశ్. ఆ రాష్ట్రంలో దాదావు అన్ని జిల్లాల్లో ఆడతారు. అయితే గోదావరి జిల్లాలు పెట్టింది పేరు. ఈ జిల్లాల్లోనూ ఈ పందాలకు ప్రసిద్ధి పొందిన ఊళ్లు ప్రత్యేకంగా ఉన్నా యి.సంక్రాంతి సమయంలో కోడి పందాలు ఆడటం కోసమే విదేశాల్లో స్థిరపడిన తెలుగోళ్లు వస్తారంటే వీటిపట్ల మోజును ఎవరాపగలరు? సరే... ఎప్పటి మాదిరిగానే భేతాళుడు శవాన్ని భుజం మీద వేసుకొని నడిచినట్లుగా ఉమ్మడి హైకోర్టు 'తెలుగు రాష్ట్రాల్లో కోడి పందాలు జరగడానికి వీల్లేదు' అని తాజాగా రెం డు ప్రభుత్వాలను హుకూం జారీ చేసింది. పందాలు జర క్కుండా అన్ని చర్యలు తీసుకోవా లని ఆ దే శిం చిం ది. మొన్నీమధ్య ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోడి పందాలు ఆడటం నేరమని, దాన్ని మానుకోవా లని హితవు చెప్పారు. కాని ఆయన కేబినెట్లోని మంత్రులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులే స్వయం గా కోడి పందాలను ప్రోత్సహిస్తున్నారు. కొందరు ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. గత ఏడాది ఇదే జరిగింది. ప్రభుత్వం ఏం చేయగలిగింది? కోడి పందాలు తరతరాలు గా వస్తున్న సంప్రదాయమని, దీన్ని ఎవ్వరూ ఆపలేరని కొందరు మంత్రులు, ప్రజాప్రతి నిధులే బహిరంగంగా ప్రకటించారు.

వీ ంే

ఇండియా వర్సెస్ పాకిస్తాన్

ఇండియా వర్సెస్ పాకిస్థాన్ అంటే.. ఇదేదో క్రికెట్ మ్యాచ్ కాదు కాని అంతకు మించి రంజుగా సాగేట్టు సరికొత్త గోదావరి వాసులు కోడి పందెం బరిలను రెడీ చేస్తున్నారు. అవును ఈ ఏడాది కోడి పందేలకు పాకిస్థాన్ నుండి కోళ్లను రప్పించి మరీ వాటికి కత్తి కట్టేందుకు రెడీ అయ్యారు. సంక్రాంతి అంటే కోడి పందేలు, కోడి పందాలు అంటేనే సంక్రాంతి అలా ఉంటుంది ఆంధ్రాలో కొన్ని ప్రదేశాలు. ముఖ్యంగా గోదావరి వాసులు ఇందులో ఒక అడుగు ముందే ఉంటారు. కోడి పందేలు లేకుండా పండగేంటండీ బాబు.. అంటుంటారు తూర్పు, పశ్చిమ గోదావరి వాసులు. పాకిస్థాన్లోని సింధ్ ప్రాంతం ప్రాంతం కోడిపందేలకు బాగా ఫేమస్. అసీల్ అనే ఒక రకమైన కోడివుంజును ఎక్కువగా పందేల్లో వినియోగిస్తుంటారు. కత్తి కట్టకుండా పందెంలో గెలవడం ఈ కోళ్ల స్పెషాలిటీ. దీంతో ఇప్పుడు గోదావరి పందెంరాయుళ్ల కన్ను పాక్ కోళ్లపై పడిందంట. పాకిస్తాన్ నుంచే కాదు... తైవాన్, మలేషియా, ఇండోనేషియా లాంటి దేశాల నుంచి కూడా ప్రత్యేకంగా బ్రీడ్ తెప్పించి పెంచుతున్నారట.







ఒకరికొకరు దేవ్‌లాడుతున్నారు



కార్తి హీరోగా నటిస్తున్న దేవ్ సినిమా విడుదల తేదీ ఖరారైంది. వాలెంటైన్స్‌డే కానుకగా ఫిబ్రవరి 14న విడుదల కానుంది దేవ్. ఈ సందర్భంగా చిత్ర ఆడియో విడుదల తేదీని కూడా కన్ఫర్మ్ చేసారు దర్శక నిర్మాతలు. జనవరి 14న దేవ్ ఆడియో విడుదల కానుంది. హేరిస్ జయరాజ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలకు అద్భుతమైన స్పందన వస్తోంది. దేవ్ ఫస్ట్ లుక్‌కు ప్రేక్షకుల నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ యాక్షన్ ఫ్యామిలీ డ్రామాను రజత్ రవిశంకర్ తెరకెక్కిస్తున్నారు. ఖాకీ లాంటి సూపర్ హిట్ సినిమా తర్వాత కార్తి సరసన రెండోసారి రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రకాశ్ రాజ్, రమ్యకృష్ణ ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నిక్కీ గిర్లానీ దేవ్ చిత్రంలో రెండో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆర్ వేల్‌రాజ్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. రిలయన్స్ ఎంటర్ టైన్మెంట్ సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్నారు!!

ఆనందం ఆకాష్ దొంగ ప్రేమ ఎవరిపై?



ఆనందం' ఆకాష్ యాంటీ హీరోగా నటించిన చిత్రం 'దొంగ ప్రేమ'. 'ఇల్లీగల్ ఎఫైర్స్' ట్యాగ్ లైన్. మేష్నర్ ప్రొడక్షన్ హౌస్ పతాకంపై దినేష్ మ్యాడ్ని నిర్మించిన ఈ చిత్రంలో ఆకాష్ సరసన కవితా ఆరవ్, ఖుషి, ఏంజెల్ సింగ్ హీరోయిన్లు. నిర్మాత దినేష్ మ్యాడ్ని ఓ ముఖ్య పాత్ర పోషించారు. ప్రేమ పేరుతో ఇటీవల జరుగుతున్న మోసాలను వినోదాత్మకంగా తెరకెక్కించిన ఈ చిత్రానికి జై ఆకాష్ దర్శకుడు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది.

ఈ సందర్భంగా నిర్మాత-నటుడు దినేష్ మ్యాడ్ని మాట్లాడుతూ.. 'ఆకాష్ ద్విపాత్రాభినయం చేయడమే కాకుండా కథ స్క్రీన్ ప్లే సమకూర్చి దర్శకత్వం వహించిన చిత్రం 'దొంగప్రేమ'. ప్రస్తుత ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతూ వినోదానికి రవ్వంత సందేశం జోడించి రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాలను అమితంగా ఆకట్టుకుంటుంది. సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. త్వరలోనే విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం.. అన్నారు. ఈ చిత్రానికి కొరియోగ్రఫీ: వేణుపాల్-రాక్ వేణు, సంగీతం: సుమన్ జూపూడి, సినిమాటోగ్రఫీ: చక్రి, నిర్మాత: దినేష్ మ్యాడ్ని, రచన-దర్శకత్వం: జై ఆకాష్!!

మణిరత్నం మూవీలో మామాకోడళ్లు



మేవరిక్ డైరెక్టర్ మణిరత్నం తదుపరి చిత్రంలో మామా కోడళ్లు అమితాబ్ బచ్చన్-ఐశ్వర్యరాయ్ నటించనున్నారని తెలుస్తోంది. ఐశ్వర్య ఇంతకుముందు మణిరత్నంతో ఇద్దరు, రావణ్ చిత్రాల్లో నటించింది. కానీ అమితాబ్‌తో మాత్రం మణిరత్నం ఇప్పటివరకు పని చేయలేదు. పీరియడ్ డ్రామాగా తెరకెక్కనున్న భారీ బడ్జెట్ చిత్రంలో ఐశ్వర్య, అమితాబ్‌లతోపాటు ఇంకొందరు స్టార్స్ నటించనున్నారు. ఇకపోతే మామాకోడళ్లయిన ఐశ్వర్య, అమితాబ్ కూడా పలు చిత్రాల్లో కలిసి నటించారు. వీరిద్దరూ కలిసి నటించిన చివరి చిత్రం సర్కార్ రాజ్. మణిరత్నం దర్శకత్వంలో అమితాబ్, ఐశ్వర్య కలిసి నటించే సినిమాకి సంబంధించిన ఇతర వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి!!

మహానటిని మెప్పించారు



మహానటి చిత్రంతో తెలుగు ప్రేక్షకుల మన్ననలను పొందిన కీర్తి సురేష్ ఆ చిత్రం తర్వాత ఉమెన్ సైంటిఫిక్ ఫిలింలో నటిస్తోంది. లేడీ ఓరియెంటెడ్ చిత్రంగా రూపొందుతోన్న ఈ చిత్రం ద్వారా నరేంద్రని దర్శకుడిగా పరిచయం చేస్తూ యువ నిర్మాత మహేష్ కోనేరు నిర్మిస్తున్నారు. ఈస్ట్ కోస్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెంబర్-3గా వస్తోన్న ఈ చిత్రం అన్నపూర్ణ స్టూడియోలో సినీ ప్రముఖుల సమక్షంలో వైభవంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవంలో ప్రముఖ నిర్మాతలు బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్, స్రవంతి రవికిశోర్, దిల్ రాజు, వై.రవిశంకర్(మైత్రి), హీరో కళ్యాణ్ రామ్, దర్శకులు హరీష్ శంకర్, వెంకీ అట్లూరి తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం రవికిశోర్, దిల్ రాజు, పరుచూరి గోపాల కృష్ణ దర్శక, నిర్మాతలకు స్క్రిప్టుని అందజేశారు. కీర్తి సురేష్‌పై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి కళ్యాణ్ రామ్ క్లాప్ నివ్వగా, బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్, వెంకీ అట్లూరి సంయుక్తంగా కెమెరా స్విచ్ ఆన్ చేసారు. ఈ సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. అనంతరం ఏర్పాటైన సమావేశంలో హీరోయిన్ కీర్తి సురేష్, దర్శకుడు నరేంద్ర, సంగీత దర్శకుడు కళ్యాణి మాలిక్, చిత్ర నిర్మాత మహేష్ కోనేరు, రచయిత తరుణ్ పాల్గొన్నారు.

హీరోయిన్ కీర్తి సురేష్ మాట్లాడుతూ.. మహానటి తర్వాత చాలా కథలు విన్నాను. వాటిలో నాకు బాగా నచ్చిన ది బెస్ట్ కథ ఇది. లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో నటించడం చాలా హ్యాపీగా వుంది. సింపుల్ కాన్సెప్ట్ వున్న ఉమెన్ సైంటిఫిక్ ఫిలిం ఇది. ప్రతి ఒక్క అమ్మాయికి కనెక్ట్ అవుతుంది. ఈ అవకాశం ఇచ్చిన మహేష్, నరేంద్రకి నా థాంక్స్ అన్నారు.

దర్శకుడు నరేంద్ర మాట్లాడుతూ.. 2016 నుండి ఈ కథపై వర్క్ చేసి మంచి స్క్రిప్ట్ రెడీ చేశాం. హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రమైనా ఇందులో ఎమోషన్స్, గ్లామర్, సెంటిమెంట్ అన్నీ ఉంటాయి.. అన్నారు.

చిత్ర నిర్మాత మహేష్ కోనేరు మాట్లాడుతూ.. మా ఈస్ట్ కోస్ట్ ప్రొడక్షన్ బ్యానర్‌లో ఇది మూడవ సినిమా. మహానటి వంటి బ్లాక్ బస్టర్ చిత్రంతో తిరుగులేని స్టార్ డమ్‌ని కీర్తి సురేష్ సంపాదించుకున్నారు. ఆ చిత్రం తరువాత మా బ్యానర్‌లో కీర్తి సినిమా చేయడం చాలా ఆనందంగా వుంది.. అన్నారు!!

బోయపాటి బ్రాండ్‌ను బర్డెన్‌గా కాదు బాధ్యతగా భావిస్తా



తొలి చిత్రం భద్ర నుండి జయ జానకి నాయకా చిత్రం వరకు ఫ్యామిలీ ఎమోషన్స్, సెంటిమెంట్‌ని వదలకుండా యాక్షన్‌ని జోడించి వరుసగా సినిమాలు చేస్తోన్న పవర్‌ఫుల్ మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను. ఆయన చిత్రాల్లో వుండే ఎమోషన్, యాక్షన్ చూస్తే ఎవరికైనా రోమాలు నిక్కబొడుస్తాయి. తాజాగా రాంచరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్‌గా శ్రీమతి డి.పార్వతి సమర్పణలో డి.వి.వి ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై అగ్ర నిర్మాత దానయ్య డి.వి.వి నిర్మించిన వినయ విధేయ రామ చిత్రానికి దర్శకత్వం వహించారు బోయపాటి శ్రీను. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా నేడు రిలీజ్ అయ్యింది. ఈ సందర్భంగా బోయపాటి శ్రీను విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలు తెలిపారు.

ఐరన్ మ్యాన్‌లా ఆకట్టుకుంటాడు

వినయం విధేయత ఉంది కాబట్టే రాముడయ్యాడు. ఈ రాముడు ఫ్యామిలీ పట్ల విధేయుడు. ఆ విధేయత ఏ స్థాయిలో ఉంటుందనేది మీరు సినిమాలో చూస్తారు. ఈ సినిమా ట్రైలర్‌లో రామ్ చరణ్ కటౌట్ చూస్తుంటే ఐరన్ మ్యాన్‌లా కనిపిస్తున్నాడు. ఆ బాడీలో ఈ రోజు ఉన్న మెచ్యూరిటీ నాలుగేళ్ల క్రితం లేదు. అందుకే పర్ఫెక్షన్ కోసం టైమ్ తీసుకోవాల్సి వచ్చింది. ఈ సినిమాకి ఇదే కరెక్ట్ టైమ్. నేను చేసిన సినిమాలు 'భద్ర' నుండి 'వినయ విధేయ రామ' వరకు ఫ్యామిలీ ఇమోషన్స్‌కే ఫస్ట్ ఫౌండేషన్ ఉంటుంది. ఆ తరవాతే సొసైటీ గురించి.. కథలో ఇంకా స్కోప్ ఉందనుకుంటే తక్కిన విషయాల గురించి ఆలోచిస్తా.

విజన్ టు విజువల్

అజర్ బైజాన్ సీక్వెన్స్ ప్రిపేర్ చేసుకుని రామ్ చరణ్ కి చెప్పినపప్పుడు, అప్పటికే 2 నెలల కన్నా ఎక్కువ టైమ్ లేదు. ఇప్పట్లో కష్టం అని నాకు తెలిసినా, మీరు చేసేస్తారు అని ఒక మాట అనేసి వెళ్ళిపోయా. ఆయన కూడా ఆ మాటని అలాగే తీసుకుని, నన్ను నమ్మాడు కాబట్టే అంతలా కష్టపడ్డాడు. 'వినయ విధేయ రామ' విజన్ నుండి విజువల్ వరకు ఉన్న మెయిన్ కనెక్టివిటీ రామ్ చరణ్.. ఆయన లేకపోతే ఇది సాధ్యపడేది కాదు. సినిమా అంటే పండుగ. పండుగని అభిమానుల వరకు చేర్చాలంటే ఆర్టిస్ట్ నన్ను నమ్మాలి. వాళ్ళు నన్ను నమ్మాలంటే వాళ్ళకన్నా ముందు నేను పదింతలు ఎక్సర్ సైజు చేసి వాళ్ళను ఇన్స్ పైర్ చేయగలగాలి. ఈ ప్రాసెస్‌లో ఆర్టిస్టుల కన్నా కథలో నేనే ఎక్కువగా ఇన్వాల్వ్ అవుతాను. కథ చెప్పేటప్పుడే ఎఫెక్ట్స్‌తో సహా ఎక్స్‌ప్లేన్ చేస్తాను.

వినినంతనే వేగంగా

మాస్, ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో పాటు సినిమాలో ఒక కొత్త పాయింట్‌ని వినయ విధేయ రామలో రైజ్ చేశాం. అది ఆడియెన్స్‌కి రీచ్ అవుతుంది. సినిమాలో క్యారెక్టర్స్ కూడా ఎవరు అందుబాటులో ఉన్నారో వారిని తీసుకోవడం జరగలేదు. ఒక ఐ.ఏ.ఎస్ ఆఫీసర్, హీరోకి పెద్దన్నయ్య అన్నప్పుడు ఐ.ఏ.ఎస్‌గా ఎవరిని తీసుకున్నా ఈ క్యారెక్టర్‌లో పర్ఫెక్ట్‌గా సింక్ అవ్వాలి. అందుకే ప్రశాంత్. అలా వరసగా ఏజ్ దగ్గరి నుండి పర్ఫామెన్స్ లెవెల్స్ వరకు ప్రతీది క్షుణ్ణంగా ఆలోచించి డెసిషన్ తీసుకోవడం జరిగింది. వివేక్ ఒబెరాయ్‌గారిని కలిసినపుడు ఆయన అన్న మొదటి మాట 'నేను చేయను'. నేను రక్త చరిత్ర సినిమా చేశాను. మళ్ళీ అదే స్థాయి సినిమా అయితే తప్ప ..నేను ఆలోచించనండి అని చెప్పాడు. సరే సర్.. మీరు చేయకండి కానీ, ఒకసారి క్యారెక్టర్ వినండి అని చెప్పాను. అంతే విన్నాడో లేదో.. డేట్స్ ఇచ్చేశాడు. అదే కమిట్‌మెంట్‌తో వచ్చాడు చేసేశాడు.. వెళ్ళిపోయాడు!!



ఎర్ర చీర కట్టుకున్నదెవరి కోసము?



మలైకా అరోరా

సల్మాన్ ఖాన్ సోదరుడు అర్బాజ్‌ఖాన్‌తో విడాకులు తీసుకున్న మలైకా అరోరా.. వయసులో తనకంటే పన్నెండేళ్లు చిన్నవాడైన అర్జున్ కపూర్‌తో సహజీవనం చేస్తుండడం తెలిసిందే. మలైకాతో అర్జున్ నడుపుతున్న బంధానికి బాబాయ్ అనిల్ కపూర్ పరోక్షంగా మద్దతు ప్రకటించాడు. వయసు అంతరం పెద్ద సమస్య కాదన్నట్లుగా ఆయన మాట్లాడాడు. బోనీ కపూర్ ఇంకా బయటపడలేదు కానీ, మొదటి భార్య బ్రతికుండగానే శ్రీదేవిని రెండో పెళ్లి చేసుకున్నందున ఈ విషయంలో తన తనయుడ్ని వారించే ప్రయత్నం చేయకపోవచ్చు. కాబట్టి.. మలైకా, అర్జున్‌ల బంధానికి అభ్యంతరాలు లేకపోవచ్చు. గత కొన్ని సంవత్సరాలుగా.. (మలైకా అప్పటి తన భర్త అర్బాజ్‌తో విడాకులు తీసుకోవడానికి ముందు నుంచీ) ఇద్దరూ సహజీవనం చేస్తూనే ఉన్నప్పటికీ.. విడాకుల తర్వాత నుంచి పబ్లిగ్గా చెట్టపట్టాలేసుకుని తిరుగుతున్నారు. ఫ్యామిలీ ఫంక్షన్‌కే కాకుండా బయట ఫంక్షన్లకు కూడా జంటగా తిరుగుతున్నారు!!





ఆమె 17 రోజులుగా ఏటీఎంకు వస్తూనే ఉంది

ముంబయి : తనను మోసం చేసి రూ. 10 వేలు ఎత్తుకెళ్లిన దొంగను 17 రోజులుగా మాటు వేసి పట్టుకుని పోలీసులకు అప్పగించారు ముంబయికి చెందిన మహిళ ఒకరు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గత ఏడాది డిసెంబర్ 18న ముంబయికి చెందిన రెహనా షేక్ తన ఆఫీస్ దగ్గర్లో ఉన్న ఏటీఎం నుంచి డబ్బులు డ్రా చేసుకునేందుకు వెళ్లారు. తన ఏటీఎం కార్డుతో రూ. 10 వేలు డ్రా చేశారు. కానీ టెక్నికల్ ప్రాబ్లమ్ వల్ల ఆ డబ్బులు ఏటీఎం యంత్రం నుంచి బయటకు రాలేదు. ఇదంతా గమనించిన భూపేంద్ర మిశ్రా అనే వ్యక్తి ఆమె దగ్గరకు వచ్చాడు. తాను ఒక్కసారి చూస్తానని చెప్పి ఆమె ఏటీఎం వివరాలు అడిగి తెలుసుకున్నాడు. తాను ట్రై చేసిన డబ్బులు రావడం లేదని చెప్పి ఆమెకు కార్డు ఇచ్చి వెళ్లాడు. ఆమె కూడా టెక్నికల్ ప్రాబ్లమ్ వల్ల డబ్బులు రాలేదనుకొని ఆఫీస్‌కు వెళ్లింది. కాసేపటి తరువాత ఆమె ఫోన్‌కు రూ. 10 వేలు డ్రా తీసినట్లు మెసేజ్ వచ్చింది. అంతే అక్కడి వెళ్లి చూస్తే ఆ వ్యక్తి కనబడలేదు. ఏటీఎం వచ్చిన డబ్బులు భూపేంద్ర మిశ్రా తీసుకొని అక్కడి నుంచి ఉడాయించాడు. విషయం తెలుసుకున్న రెహనా స్థానికి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ప్రతి రోజు ఆ ఏటీఎం దగ్గరకు వెళ్లి చుట్టు పక్కల వెతికారు. అలా 17 రోజులుగా ఆ ఏటీఎం దగ్గర మాటు వేసి చివరకు ఆ మోసగాడిని పట్టుకుని పోలీసులకు అప్పజెప్పారు. భూపేంద్ర మిశ్రాపై ఇప్పటికే నాలుగు చీటింగ్ కేసులు ఉన్నాయని, ఆ పది వేల రూపాయలను కూడా మిశ్రానే దొంగిలించారని పోలీసులు తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నామని పేర్కొన్నారు.

విలువలు వదిలేస్తున్న కాంగ్రెస్ పార్టీ

- బీజేపీ ఎత్తుగడలను తిప్పికొట్టలేకపోతున్న నేతలు
- జాతీయ స్థాయిలో ఒక విధానం, రాష్ట్రాలకు మరో విధానం
- కాంగ్రెస్‌లో పేరుకుపోతున్న ద్వంద్వ ప్రమాణాలు
- తట్టుకోలేకున్న పలువురు సీనియర్లు

న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న హిందూత్వ, జాతీయవాదాన్ని ఎలా త్రిప్పికొట్టాలో తెలియక కాంగ్రెస్ పార్టీ తికమక పడుతోంది. ఆవిర్భావం నుంచి పార్టీకి పునాదులుగా ఉన్న లౌకికవాదం, జాతీయవాదం, లింగ సమానత్వం, మానవ హక్కులకు తిలోదకాలు ఇస్తోంది. అధికారం కోసం అంగలారుస్తూ బీజేపీకన్నా ఎక్కువగా ఆత్మవంచనకు పాల్పడుతోంది. జాతీయ పార్టీగా కాంగ్రెస్ పార్టీకి జాతీయ స్థాయిలో ఓ విధానం, రాష్ట్రాల స్థాయిలో ఆయా రాష్ట్రాలకు అనుగుణంగా మరో విధానం అంటూ కొత్త పాటను అందుకుంది. కాంగ్రెస్ పార్టీలో పేరుకుపోతున్న ఈ ద్వంద్వ ప్రమాణాలు మొట్టమొదటిసారిగా ప్రజల ముందు ఈ నెల 3న బయటపడ్డాయి. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి యాభై ఏళ్లకు లోపు వయసు మహిళలు ఇద్దరు ప్రవేశించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు పాటిస్తున్న నిరసన దినంలో భాగంగా కేరళకు చెందిన కాంగ్రెస్ ఎంపీలు నల్ల బ్యాడ్జీలు ధరించి పార్లమెంట్‌కు వచ్చారు. పార్లమెంట్ ఆవరణలోనే వారిని సోనియా గాంధీ అడ్డుకుని ఆ బ్యాడ్జీలను తీసి వేయించారు. అయ్యప్ప ఆలయానికి సంబంధించిన నిరసన కేరళ వరకే పరిమితం కావాలని, జాతీయ స్థాయిలో ఆడ, మగ మధ్య లింగ వివక్ష చూపకూడదని ఆమె హితవు చెప్పారు. శబరిమల ఆలయంలోకి అన్ని వయస్కుల ఆడవారిని అనుమతిస్తూ సుప్రీం కోర్టు తీర్పు చెప్పినప్పుడు పాలక పక్ష బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ ఒకే తీరుగా స్పందించాయి. ఇరు పార్టీలు తీర్పును హర్షించాయి. కేరళ భక్తులు తీర్పును వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగడంతో బీజేపీ ముందుగా ప్లేటు ఫిరాయించింది. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ కూడా ప్లేటు ఫిరాయించింది. పదేళ్ల నుంచి యాభై ఏళ్ల లోపు మహిళలను అనుమతించరాదనే అయ్యప్ప ఆలయ సంప్రదాయాన్ని తాను గౌరవిస్తానని ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 1న ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇదే విషయమై రాహుల్ గాంధీని మీడియా ప్రశ్నించగా మహిళల పట్ల వివక్ష చూపకూడదన్నది తన వ్యక్తిగత అభిప్రాయమని, కేరళ కాంగ్రెస్ ఈ అభిప్రాయంతో విభేదిస్తున్నదని, పార్టీ అభిప్రాయమే తనదని చెప్పారు. దీన్నే ద్వంద్వ ప్రమాణాలని అంటారు. వ్యక్తిగతంగా గాంధీల అభిప్రాయం ఏదైనా ఉండవచ్చు. దాన్ని ఎవరూ కాదనరు. జాతీయ పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ఒకే అభిప్రాయం ఉండాలి. వోటు రాజకీయాల కోసం ఏకాభిప్రాయాన్ని వదిలిపెట్టడమే ద్వంద్వ ప్రమాణాలను దగ్గరికి తీసుకోవడం అవుతుంది. మధ్య ప్రదేశ్‌లో కమల్‌నాథ్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అదే చేస్తోంది. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ప్రతి నెల మొదటి రోజు రాష్ట్ర సచివాలయంలో వందేమాతరం గీతాలాపనను రద్దు చేశారు. గీతాలాపన చేయడమే దేశభక్తికి రుజువు కాదంటూ 2005 సంవత్సరం నుంచి బీజేపీ ప్రభుత్వం ఆచరిస్తున్న సంప్రదాయాన్ని ఆయన పక్కన పడేశారు. ఇక ప్రతి నెల బీజేపీ శాసన సభ్యులు ఈ సంప్రదాయాన్ని పాటిస్తారని మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించగానే కమల్ నాథ్ మాట మార్చారు. మరింత మెరుగ్గా వందేమాతరం గీతాలాపన ఉండాలన్న ఉద్దేశంతోనే తాను దీన్ని వాయిదా వేశానంటూ



సమర్థించుకునేందుకు ప్రయత్నించారు. పోలీసు బ్యాండుతో ఓ కిలో మీటరు మార్చింగ్‌తో వందేమాతరం గీతాలాపనను ప్రవేశపెట్టారు. రాజస్థాన్‌లో పశువులను అక్రమంగా తరలించారన్న అనుమానంపైన సాగిర్ ఖాన్ అనే ముస్లిం యువకుడిని ఇటీవల ఓ హిందూత్వ మూక అన్యాయంగా కొట్టి చంపేస్తే అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ మౌనం పాటించింది. గతంలోనైతే కాంగ్రెస్ నాయకులు బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించేవారు, నిరసన యాత్ర జరిపేవారు. హిందూ అగ్ర వర్ణాలను ఆకట్టుకోవడం కోసమే కాంగ్రెస్ పార్టీ తన సిద్ధాంతాలకు తిలోదకాలు ఇస్తోందని అర్థం అవుతోంది. కానీ ద్వంద్వ ప్రమాణాల వల్ల కొత్త వర్గాల మద్దతు లభిస్తుందో, లేదో చెప్పలేం గానీ ఉన్న వర్గాల మద్దతు ఊడిపోయే ప్రమాదం ఉంటుందన్నది మరచిపోరాదు.

మమత సంచలన నిర్ణయం



కోల్‌కతా : ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు లేఖలు రాస్తూ, ఓ పథకం అమలు ఘనత తమదేనని చెప్పుకుంటుండటంతో ఏకంగా ఆ పథకం అమలునే ఓ రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ గురువారం సంచలన నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఆయుష్మాన్ భారత్ పథకం నుంచి వైదొలగాలని నిర్ణయించారు. ఈ ఆరోగ్య సంరక్షణ పథకం ఘనత తమదేనని మోడీ ప్రజలకు లేఖలు రాస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయం గురించి పట్టించుకోకుండా ఈ విధంగా ఆయన తన పార్టీ ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. గురువారం జరిగిన బహిరంగ సభలో మమత ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ప్రధాని మోడీ తపాలా కార్యాలయాల ద్వారా ప్రజలకు లేఖలు పంపుతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ఈ లేఖల ద్వారా తన పార్టీ ప్రచారం కోసం తపాలా శాఖను ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. మమత బెనర్జీ ప్రభుత్వం స్వాస్థ్య సాథీ ఆరోగ్య సంరక్షణ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకాన్ని ఆయుష్మాన్ భారత్ పథకంతో కలిపి అమలు చేస్తున్నారు. మొత్తం వ్యయంలో 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది.

జమ్ము కాశ్మీర్‌లో స్వల్ప భూకంపం



జమ్ము : జమ్మూ కాశ్మీర్‌లో గురువారం ఉదయం భూ ప్రకంపనలు నమోదయ్యాయి. రిక్టర్ స్కేలుపై భూ ప్రకంపనల 4.6 తీవ్రతతో భూకంపం నమోదైంది. భూమి కంపిస్తుండడంతో ప్రజలు భయాందోళనలతో వీధుల్లోకి పరుగులు పెట్టారు. పలు భవనాల్లోని వస్తువులు కదిలాయని, కొన్ని చోట్ల పాత గోడలు కూలాయని తెలుస్తోంది. ఆస్తి, ప్రాణ నష్టంపై ఇంకా ఎటువంటి వివరాలూ వెల్లడి కాలేదు. భూకంపం సంభవించిన మాట వాస్తవమేనని, ఇది చాలా స్వల్పమైనదేనని అధికారులు ప్రకటించారు. ఈ ప్రకంపనల ప్రభావం హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లోనూ కనిపించింది. మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది.

గొడవపడి కత్తులతో పొడుచుకున్న రజనీ, అజిత్ అభిమానులు



చెన్నై : గురువారం ఉదయం రజనీకాంత్ నటించిన 'పేట', అజిత్ నటించిన 'విశ్వాసం' భారీ ఎత్తున విడుదల కాగా, తమిళనాడులోని వేలూరులో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. రెండు సినిమాలూ పక్క పక్క థియేటర్లలో ఆడుతుండడంతో, భారీ ఎత్తున తరలివచ్చిన రజనీకాంత్, అజిత్ అభిమానులు గొడవ పడ్డారు. తొలుత వాగ్వాదంతో ప్రారంభమైన ఘర్షణ, ఆపై కత్తులతో దాడులు చేసుకునేంత వరకు వెళ్లింది. అభిమానులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు అభిమానులను చెదరగొట్టారు. గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. మరో వైపు మదురై ప్రాంతంలోనూ అభిమానుల మధ్య గొడవ జరిగింది. చెన్నైలోని ఓ మల్టీప్లెక్స్‌లో 'విశ్వాసం' కన్నా ముందు 'పేట' ప్రారంభం కావడంతో అజిత్ అభిమానులు వీరంగం సృష్టించారు.

చేతకానప్పుడు మేనిఫెస్టోలో ఎందుకు చేర్చారు?



ముంబయి : శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మరోమారు విరుచుకుపడ్డారు. తాను రైతుల సమస్యలకే ప్రాధాన్యం ఇస్తానని తేల్చి చెప్పారు. కరవుతో అల్లాడుతున్న మూడు మరాఠ్వాడా జిల్లాల్లో పర్యటించిన ఆయన రైతులతో మాట్లాడారు. కూటమి గురించి మాట్లాడుతున్న ప్రభుత్వం తొలుత రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ వ్యవస్థ మన్నుతిన్న పాములా తయారైందని, దానిని తట్టి లేపాల్సిన అవసరం ఉందని అన్నారు. తనకి మన్ కీ బాత్ అవసరం లేదని, తాను జన్ కీ బాత్‌నే వింటానని పేర్కొన్నారు. రైతు సమస్యలను పరిష్కరించకుండా తమతో కూటమి సాధ్యం కాదని స్పష్టం చేశారు. రైతు సమస్యలు, రామ మందిర నిర్మాణం వంటివి పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కోర్టు తీర్పుల కోసం ఎదురుచూస్తున్నప్పుడు మేనిఫెస్టోలో రామ మందిర నిర్మాణం వంటి హామీలు ఎందుకు ఇచ్చారని బీజేపీని సూటిగా ప్రశ్నించారు.

స్వలింగ సంపర్కులు, వ్యభిచారులకు సైన్యంలో స్థానం లేదు



న్యూఢిల్లీ : భారత సైన్యానికి సంబంధించి ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్ కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం వార్షిక ప్రెస్ కాన్ఫరెన్స్‌ను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వలింగ సంపర్కం నేరం కాదు అంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై స్పందించాలని మీడియా ఆయనను కోరింది. దీనికి సమాధానంగా ఆయన ఆర్మీ సిద్ధాంతాలను స్పష్టంగా తెలియబరిచారు. 'దేశ చట్టాలకు మేము అతీతులం కాదు. కానీ స్వలింగ సంపర్కం విషయంలో ఆర్మీకి సొంత చట్టాలు ఉన్నాయి. స్వలింగ సంపర్కానికి సైన్యంలో స్థానం లేదు. మన దేశ సైన్యం సంప్రదాయబద్ధమైనది. స్వలింగ సంపర్కులను, వ్యభిచారులను సైన్యంలోకి అనుమతించే ప్రసక్తే లేదు. కొన్ని విషయాలలో సైన్యం విధానాలు వేరేగా ఉంటాయి' అని తెలిపారు.

సీఎం కేజ్రీవాల్‌తో సినీ నటుడు ప్రకాష్ రాజ్ భేటీ



న్యూఢిల్లీ : ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నానని, లోక్ సభ ఎన్నికల్లో బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని దక్షిణాది నటుడు ప్రకాష్ రాజ్ ఇటీవల ప్రకటించారు. ప్రకాష్ రాజ్ ప్రకటన వెలువడ్డ అనంతరం ఆయన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, తమ మద్దతు ప్రకటిస్తు న్నామని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను ప్రకాష్ రాజ్ గురువారం కలిశారు. తన రాజకీయ ప్రయాణానికి మద్దతు ప్రకటించిన కేజ్రీవాల్‌కు ధన్యవాదాలు తెలియజేశానని పేర్కొన్నారు. పలు అంశాలకు సంబంధించిన సమస్యలపై తన బృందం రూపొందించిన వాటిపై చర్చించామని, వాటి పరిష్కారానికి వివిధ మార్గాలను పంచుకోవాలని కోరానని ప్రకాష్ రాజ్ తెలియజేశారు.

కోర్టుకు వెళ్లాలంటే డబ్బులు లేవు

- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కీలక వ్యాఖ్యలు
- మన్మోహన్ సింగ్‌ను కలిసిన యలమంచిలి శివాజీ
- 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్'పై కోర్టుకు వెళ్లలేను
- న్యాయవాదులకు డబ్బులు ఇచ్చుకోలేనన్న మన్మోహన్



న్యూఢిల్లీ : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వద్ద డబ్బులు లేవట. పది సంవత్సరాల పాటు భారతావనికి ప్రధానిగా పని చేసిన ఆయన వద్ద కోర్టుకు వెళ్లడానికి డబ్బులు లేవట. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ మాజీ ఎంపీ, తన మిత్రుడు యలమంచిలి శివాజీతో ఆయనే స్వయంగా చెప్పారట. 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' పేరిట మన్మోహన్ బయోపిక్ తెరకెక్కగా, ఈ సినిమా ట్రైలర్‌లో కొన్ని సన్నివేశాలు మన్మోహన్‌ను కించపరుస్తున్నట్టు కనిపించడంతో వివాదం చెలరేగింది. ఇక ఇదే విషయమై కోర్టును ఆశ్రయించి, పరువు నష్టం దావా వేయాలని మన్మోహన్ సింగ్‌కు కొందరు సలహా ఇచ్చారట. ఇదే విషయాన్ని శివాజీ వద్ద ప్రస్తావించిన మన్మోహన్ సింగ్ కోర్టులో పోరాడేందుకు తన వద్ద డబ్బులు లేవని, న్యాయవాదులకు భారీగా ఫీజులు చెల్లించలేనని అన్నారని సమాచారం.

నవాజ్ షరీఫ్‌కు అస్వస్థత



ఇస్లామాబాద్ : పనామా పత్రాల కుంభకోణం కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ అస్వస్థతకు గురయ్యారు. తీవ్రమైన జ్వరం, తలనొప్పి, ఒంటి నొప్పులతో బాధ పడుతుండడంతో బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. పాకిస్తాన్ ముస్లిం లీగ్ నవాజ్ (పీఎంఎల్ ఎన్) లీడర్, షరీఫ్ కుమార్తె మరియం నవాజ్ తండ్రి అనారోగ్యం గురించి తెలిసి మంగళవారం ఆయనను కలిశారు. 69 సంవత్సరాల షరీఫ్‌కు డిసెంబర్ 24న అల్ అజీజియా కేసులో ఏడు సంవత్సరాల జైలు శిక్ష, పనామా పత్రాల కుంభకోణం కేసులో పది సంవత్సరాల శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో పాటు 1.5 బిలియన్ డాలర్లు, 25 మిలియన్ డాలర్లను జరిమానాగా విధించింది. పది సంవత్సరాల శిక్ష పూర్తయిన తరువాత షరీఫ్‌ను ఎటువంటి ప్రజా కార్యకలాపాల్లో పాల్గొనడానికి వీలు లేదని కోర్టు తీర్పు ఇచ్చింది.

ఈ ఆర్మీ డే మహిళలకు ప్రత్యేకం



ఆర్మీ చరిత్రలోనే తొలిసారి పురుష సైనిక దళానికి మహిళ నేతృత్వం

న్యూఢిల్లీ : కొత్త ఏడాది ప్రారంభంలోనే టెస్టు సీరీస్‌లో ఆస్ట్రేలియాపై గెలిచిన తొలి ఆసియా జట్టుగా భారత్ చరిత్ర సృష్టించింది. అగ్ర వర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించడం.. దానికి సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం, అది ఆమోదం పొందడం చకచకా జరిగిపోయాయి. ఈ తరహాలోనే త్వరలో రానున్న ఆర్మీడే సందర్భంగా భారత సైనిక దళ చరిత్రలోనే మరో ప్రత్యేక రోజుగా నిలచిపోనున్నది. ఈ నెల 15న జరిగే ఈ కవాతులో పురుషుల వింగ్‌కు మహిళ ఒకరు తొలిసారి నేతృత్వం వహించనున్నారు. ఆమె పేరు లెఫ్టినెంట్ భావనా కస్తూరి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా 148 మంది మహిళా సైనికుల దళం 2015 నుంచి పరేడ్‌లో పాల్గొంటోంది. మహిళా సైనిక దళానికి మరో మహిళ నేతృత్వం వహించడం సాధారణ విషయం. కానీ ఈ రాబోయే ఆర్మీ పరేడ్‌లో పురుషుల కవాతుకు స్త్రీ నేతృత్వం వహిస్తుండడం విశేషం. ఈ మొట్టమొదటి అవకాశం లెఫ్టినెంట్ భావనకు దక్కడం విశేషం. 'బెంగళూరులోని ఆర్మీ పటాలం కేంద్రంలో మేము ఆరు నెలలుగా సాధన చేస్తున్నాం. నాతో పాటు ఇద్దరు పురుష అధికారులు దళ కమాండర్లుగా సాధన చేస్తున్నారు' అని కస్తూరి ఓ వార్తా సంస్థతో చెప్పారు. ఈ అవకాశం వచ్చినందుకు భారత సైన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆర్మీలో పరిణామ క్రమానికి తనను ఎంపిక చేయడం నిదర్శనమని, భవిష్యత్తులో మరింత మంది మహిళా అధికారులు దళానికి నేతృత్వం వహిస్తారని కస్తూరి అభిప్రాయపడ్డారు. ఈసారి జరిగే గణతంత్ర పరేడ్‌లో మహిళ నేతృత్వంలో కవాతుతో పాటు నూతనంగా సైన్యంలో చేరిన రక్షణ సామగ్రి ఎం777 ఏ2 రకానికి చెందిన తేలికైన హోవిట్జర్లు, కే9 వజ్ర-టి ఆయుధాలను ప్రదర్శించనున్నారు.

మా దగ్గర కూటమి... బిజెపి వద్ద సీబీఐ

ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఐక్యత చాటుకుంటున్న ఎస్పీ-బీఎస్పీ



లక్నో : ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ హయాంలో జరిగిన మైనింగ్ వ్యవహారంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల ఇళ్లపై సీబీఐ దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అఖిలేశ్‌పైనా ఈ దాడులు జరగడం ఖాయమని వార్తలు వస్తున్నాయి. తనకేమీ భయం, ఆందోళన వంటివేమీ లేవని, సీబీఐ దాడులు ఎందుకు జరుగుతున్నాయో అందరికీ తెలుసని అఖిలేశ్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఆయన అన్న మాటలతో ఇప్పుడు బీఎస్పీ- ఎస్పీ పొత్తుపై భారీ హోర్డింగులు లక్నోలో దర్శనమిస్తున్నాయి. స్థానిక ఎస్పీ, బీఎస్పీ కార్యకర్తలు వీటిని ఏర్పాటు చేసి తమ ఐక్యత చాటుకుంటున్నారు. అఖిలేశ్, మాయావతి ఉన్న ఫ్లెక్సీపై 'బిజెపి వద్ద సీబీఐ ఉంటే... మా దగ్గర కూటమి ఉంది, సత్యం ఎప్పుడూ ఓడిపోదు' అని సీబీఐ దాడులను ఉద్దేశించి అఖిలేశ్ అన్న మాటలను ఫ్లెక్సీలపై ముద్రించారు. అఖిలేశ్‌పై సీబీఐ దాడులు ఖాయమని వార్తలు వ్యాప్తి చెందిన అనంతరం సోమవారం మాయావతి తన పూర్తి మద్దతును ఎస్పీకి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇలాంటి జిమ్మిక్కులకు తాము భయపడేది లేదని ఆ సందర్భంగా మాయావతి అఖిలేశ్‌తో అన్నారు. బిజెపి, కాంగ్రెస్‌లపై విమర్శలు చేస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ తరహాలోనే బిజెపి కూడా కేంద్ర సంస్థలను ఉపయోగించుకొని రాజకీయ శత్రువులను ఉచ్చులో పడేస్తోందని ఆరోపించారు. ఎస్పీ- బీఎస్పీ కూటమిపై ఊహాగానాలు బయటకి వచ్చిన మరుక్షణం బిజెపి సీబీఐని దాడులకు ఉసిగొల్పిందని మాయావతి విమర్శించారు.



కాంగ్రెస్‌తో వేగలేకపోతున్న కర్నాటక సీఎం కుమారస్వామి

- ఏడ్చినంత పనిచేసిన ముఖ్యమంత్రి
- రోజులు కష్టంగా గడుస్తున్నాయి
- కాంగ్రెస్ నేతలు ఒత్తిడి తెస్తున్నారు
- వేరే దారి లేకే వారు చెప్పినట్టు చేస్తున్నా

బెంగళూరు : కర్నాటక ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి భావోద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ తీరు తనను తీవ్రంగా బాధిస్తోందని, సీఎంలా కాకుండా ఓ క్లర్కులా పని చేస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. జేడీఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్టు జేడీఎస్ ఎమ్మెల్యేలు కొందరు తెలిపారు. సీఎం ఏడ్చినంత పని చేశారని, ఆయనతో కాంగ్రెస్ నేతలు బలవంతంగా సంతకాలు చేయించుకుంటున్నారని తమతో చెప్పినట్టు తెలిపారు. రోజులను ఆయన కష్టంగా గడుపుతున్నారని పేర్కొన్నారు. వేరే దారి లేక కాంగ్రెస్ నేతలు చెప్పినట్టు చేయాల్సి వస్తోందని సీఎం తమతో చెప్పారని వివరించారు. కేబినెట్‌ను విస్తరించాలంటూ కాంగ్రెస్ నేతలు తనపై ఒత్తిడి తీసుకువస్తున్నారని చెబుతూ సీఎం ఆవేదన వ్యక్తం చేసినట్టు ఎమ్మెల్యేలు తెలిపారు. అయితే, ఈ విషయంలో వేచి చూసే ధోరణితో వ్యవహరిద్దామని సమావేశానికి హాజరైన జేడీఎస్ అధినేత, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ సూచించినట్టు తెలుస్తోంది.

'80 స్థానాల్లోనూ పోటీ చేస్తాం'

- ఏ పార్టీతోనూ పొత్తును పెట్టుకునేది లేదు
- సమాజ్‌వాదీ పార్టీలో విలీనం కాబోము
- పీఎస్‌పీఎల్ అధ్యక్షుడు శివపాల్ యాదవ్ స్పష్టీకరణ
- యూపీలో రాజకీయ శక్తిగా ఎదిగి చూపిస్తామని ప్రతిజ్ఞ



లక్నో : ఉత్తర్ ప్రదేశ్‌లో తమ పార్టీ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇతర ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకపోతే 80 స్థానాల నుంచీ పోటీ చేస్తుందని ప్రగతిశీల సమాజ్‌వాదీ పార్టీ లోహియా (పీఎస్‌పీఎల్) అధ్యక్షుడు శివపాల్ యాదవ్ తెలిపారు. అలాగే, తమ పార్టీ సమాజ్‌వాదీ పార్టీలో విలీనం కాబోదని తెలిపారు. గురువారం ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, 'మా పార్టీ ఏర్పాటు చేసిన తరువాత నేను రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లోనూ పర్యటించాను. ప్రజల నుంచి అసాధారణ స్పందన వచ్చింది. మేము ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకపోతే 80 స్థానాల్లోనూ పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం. మా పార్టీ మద్దతు లేనిదే కేంద్రంలో ఏ పార్టీ కూడా తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. రాష్ట్రంలో ఓ గొప్ప రాజకీయ శక్తిగా ఎదిగింది. 75 జిల్లాలోనూ మా పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తయింది' అని చెప్పారు. 'ఎస్పీలో మా పార్టీ విలీనం అయ్యే అవకాశాలు లేవు. భారతీయ జనతా పార్టీని ఓడించడానికి ఒకే భావజాలం కలిగిన పార్టీలతో పొత్తులు పెట్టుకోవడానికి సిద్ధంగానే ఉన్నాను. అయితే, పార్టీకి గౌరవప్రదమైన సంఖ్యలో సీట్లు ఇవ్వాల్సి ఉంటుంది' అని శివపాల్ యాదవ్ తెలిపారు. ఎస్పీ- బీఎస్పీ ఏర్పాటు చేస్తున్న పొత్తుపై ఆయన స్పందిస్తూ, 'ఆ రెండు పార్టీలు ఒకే భావజాలంతో ఉన్నాయా? బీఎస్పీని నమ్మవచ్చా? ఆ పార్టీ ఎస్పీతో ఎప్పుడు కలుస్తుందో, ఎప్పుడు విడిపోతుందో తెలియదు' అని వ్యాఖ్యానించారు. తమ పార్టీ నుంచి పోటీ చేయాలని తాను తమ బంధువు, ఎస్పీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్‌ను కోరతానని తెలిపారు. ఒకవేళ తాము ఇస్తున్న ఈ అవకాశాన్ని ఆయన వద్దంటే ఆయన ఎస్పీ నుంచి ఏ నియోజకవర్గంలో పోటీ చేస్తారో అక్కడ ఆయనకు తమ మద్దతు తెలుపుతామని చెప్పారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకునే విషయంపై తాను ఇప్పటి వరకు ఆ పార్టీ నేతలు ఎవ్వరితోను మాట్లాడలేదని శివపాల్ యాదవ్ చెప్పారు. కేంద్రంలో బిజెపిని ఓడించే సత్తా కాంగ్రెస్‌కు ఉందని తాము భావిస్తున్నట్లు తెలిపారు. బిజెపికి వ్యతిరేకంగా ఎస్పీ, బీఎస్పీ, కాంగ్రెస్ కలసి పోటీ చేస్తే, తమ పార్టీకి గౌరవప్రదమైన సంఖ్యలో వారు సీట్లు ఇస్తే తాము తప్పకుండా ఆ కూటమిలో చేరుతామని ఆయన చెప్పారు.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం 11
జనవరి 2019

1 బంతికి 6 పరుగులు.. సిక్స్ కొట్టకుండానే విజయం

ముంబయి: క్రికెట్ చరిత్రలో ఆఖరి బంతికి ఆరు కొట్టి గెలిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఓ మ్యాచ్‌లో ఆఖరి బంతికి సిక్స్ అవసరమైంది. కానీ, వారు సిక్స్ కొట్టకుండానే ఆరు పరుగులు వచ్చాయి. ఆదర్శ్ క్రికెట్ క్లబ్(మహారాష్ట్ర) నిర్వహించిన క్రికెట్ పోటీల్లో భాగంగా స్థానిక జట్లైన దేశాయ్– జుని డోంబివ్లి జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో భాగంగా జుని జట్టుపై గెలవడానికి దేశాయ్‌కు 6 పరుగులు కావాల్సివచ్చింది. అయితే, ఒకే బంతి మిగిలి ఉండటంతో ఇటు అభిమానులకు, అటు ఆటగాళ్లకు తీవ్ర ఉత్కంఠ నెలకొంది. తీరా మొదటి బాల్ పడింది.. అది కాస్త వైడ్. ఇంకో బంతి పడింది అది కూడా వైడ్! అలా ఆరు వైడ్లు పడడంతో ఆఖరు బంతి ఆడకుండానే ఆరు పరుగులు దేశాయ్ జట్టు ఖాతాలో చేరాయి. మరో బంతి మిగిలి ఉండగానే జుని జట్టుపై దేశాయ్ జట్టు అనూహ్యంగా విజయం సాధించింది.



నంబర్ 1 మేరీ కోమ్

ఏఐబీఏ ర్యాంకింగ్స్ విడుదల



న్యూఢిల్లీ: ప్రముఖ బాక్సర్ మేరీ కోమ్‌కు అరుదైన ఘనత లభించింది. ఏఐబీఏ తాజాగా ప్రకటించిన ప్రపంచ ర్యాంకింగ్స్‌లో మేరీ మొదటి స్థానంలో నిలిచింది. గతేడాది నవంబర్‌లో ఢిల్లీ వేదికగా జరిగిన ఏఐబీఏ మహిళా ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో 48 కేజీల విభాగంలో మేరీ స్వర్ణం సాధించింది. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మేరీ.. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఆరు సార్లు టైటిళ్లు నెగ్గింది. దీంతో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 48కేజీల విభాగంలో 1700 పాయింట్లతో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. 2020లో జరగబోయే ఒలింపిక్స్‌లో మేరీ 51కేజీల విభాగంలో పోటీ పడుతుంది. ఒలింపిక్స్‌లో 48 కేజీల విభాగాన్ని చేర్చని విషయం తెలిసిందే.

2018 మేరీకోమ్‌కు ఎన్నో మధురానుభూతులను మిగిల్చింది. గతేడాది జరిగిన కామన్ వెల్త్ క్రీడల్లో స్వర్ణ పతకాన్ని సాధించిన కోమ్.. స్ట్రాంజ్జా మెమోరియల్ పోటీల్లో రజతపతకాన్ని నెగ్గింది. ఏఐబీఏ ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో మేరీతో పాటు మరికొందరు మహిళా బాక్సర్లు సైతం ఉత్తమ ర్యాంకులు సంపాదించుకున్నారు.


51కేజీల విభాగంలో పింకీ జంగ్రా ఎనిమిదో స్థానంలో నిలిచింది. ఆసియా క్రీడల్లో రజతం సాధించిన మనీషా మౌన్ 54 కేజీల విభాగంలో ఎనిమిదో స్థానాన్ని కైవసం చేసుకుంది. 57 కేజీల విభాగంలో సోనియా లాథర్ రెండో స్థానంలో నిలిచింది. మరో బాక్సర్ సిమ్రంజిత్ కౌర్ 64 కేజీల విభాగంలో నాలుగోస్థానానికి చేరింది. మాజీ ప్రపంచ ఛాంపియన్ ఎల్ సరితా దేవి 16 స్థానానికి పరిమితమైంది. ఇండియా ఓపెన్‌లో స్వర్ణాన్ని ముద్దాడిన లవ్లీనా 69కేజీల విభాగంలో ఐదో స్థానంలో నిలిచింది.

వారిద్దరిపై రెండు వన్డేల నిషేధమా?

- ప్రతిపాదించిన పాలకుల కమిటీ ఛైర్మన్ వినోద్ రాయ్
- క్షమాపణలు చెబితే సరిపోతుందా?
- పాండ్య, రాహుల్ వ్యవహారంపై డయానా ఎడుల్జీ

ముంబయి: క్రికెటర్లు కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య ఓ షోలో పాల్గొని చేసిన వ్యాఖ్యల మీద వివాదం ముదురుతున్నట్లు కనిపిస్తోంది. వారిద్దరి మీద రెండు వన్డే మ్యాచ్‌ల నిషేధం విధించాలని పాలకుల కమిటీ(సీఓఏ) ఛైర్మన్ వినోద్ రాయ్ గురువారం సూచించారు. బీసీసీఐ సీఈఓ రాహుల్ జోహ్రీకి పంపిన మెయిల్‌లో ఈ ప్రతిపాదన చేశారు. షో సందర్భంగా వారిద్దరూ చేసిన వ్యాఖ్యలను పరిశీలించారు. అవి ఆమోదయోగ్యంగా లేవు. క్షమాపణలు ఆ తప్పును కప్పివుచ్చలేవు. వారిపై ఎలాంటి పెనాల్టీ విధించాలో డయానాను అడిగాను. రెండు మ్యాచ్‌ల నిషేధం సరైందని భావిస్తున్నాను. దానికి డయానా అంగీకరిస్తే, రాహుల్ దానికి సంబంధించిన విధివిధానాలను రూపొందించండి. అలాగే బీసీసీఐ కాంట్రాక్టు ఆటగాళ్లు, సిబ్బందికి విడిగా నిబంధనలను సిద్ధం చేయండి అని దానిలో వెల్లడించారు. బాలీవుడ్ నిర్మాత కరణ్ జోహార్ వ్యాఖ్యాతగా వ్యవహరించే షోలో పాల్గొన్న సందర్భంగా పాండ్య మహిళలనుద్దేశించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు దారితీశాయి. దానిలో పాల్గొన్న పాండ్య, రాహుల్‌కు బుధవారం బీసీసీఐ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. విమర్శల నేపథ్యంలో పాండ్య ట్విటర్ వేదికగా క్షమాపణలు చెప్పాడు. హార్దిక్ వివరణతో నేను సంతృప్తి చెందలేకపోతున్నా. వారిద్దరి మీద రెండు మ్యాచ్‌ల నిషేధం విధించాలని సూచించా అని రాయ్ వెల్లడించారు. సీఓఏ సభ్యురాలు డయానా ఎడుల్జి ఈ వ్యవహారాన్ని బీసీసీఐ లీగల్ సెల్ దృష్టికి తీసుకెళ్లింది. అలాగే ఆమె బీసీసీఐ యాక్టింగ్ ప్రెసిడెంట్ సీకే ఖన్నా, యాక్టింగ్ సెక్రటరీ అమితాబ్ చౌధరీ, కోశాధికారి అనిరుధ్ చౌధరీ అభిప్రాయాన్ని కోరినట్లు తెలుస్తోంది. టీమిండియా క్రికెటర్లు హార్దిక్ పాండ్య, కేఎల్ రాహుల్‌ల వ్యవహారం చినికి చినికి గాలివాన అయ్యేలా ఉంది. బాలీవుడ్ నిర్మాత కరణ్ జోహార్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న కార్యక్రమంలో టీమిండియా క్రికెటర్లు పాండ్య, రాహుల్ చేసిన వ్యాఖ్యల పట్ల తీవ్ర దుమారం రేగిన విషయం తెలిసిందే. ఈ విషయంపై ఇప్పటికే వీరిద్దరి నుంచి బీసీసీఐ వివరణ కోరింది. పాండ్య అయితే సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించాడు. కానీ రాహుల్ మాత్రం మౌనం వహిస్తున్నాడు. అయితే పాండ్య ఇచ్చిన వివరణ పట్ల గానీ, క్షమాపణల పట్లగానీ తమకు సంతృప్తి కలగలేదని పాలకుల మండలి సభ్యురాలు డయానా ఎడుల్జీ అన్నారు. దీనిపై ఆమె గురువారం మీడియాతో మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా సినిమా ప్రముఖులకు, క్రికెటర్లకు మంచి సంబంధాలున్నాయి. కానీ, వివాదాల విషయానికొస్తే మొదటి నుంచి క్రీడారంగం అందుకు దూరంగానే ఉంది. కానీ పాండ్య, రాహుల్ అందుకు విరుద్ధంగా, అనుచితంగా నడుచుకున్నారు. ఆ షోలో వీరిద్దరూ చేసిన వ్యాఖ్యలను తేలిగ్గా తీసుకోలేం. ఇది చాలా విచారించాల్సిన అంశం. 70ల్లోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. టీవీ షోలో పాల్గొన్నందుకు గానూ మాజీ క్రికెటర్ బిషన్ బేడీకి ఒక మ్యాచ్ నిషేధం పడింది. పాండ్య, రాహుల్ విషయంలో క్షమాపణలు సరిపోవు. ఇప్పుడు కూడా వీరిద్దరిపై కచ్చితంగా నిషేధం విధించాల్సిందే. ఇప్పుడు వీళ్లను క్షమిస్తే మహిళలను అవమానించినట్లవుతుంది అని అభిప్రాయపడ్డారు.





కోహ్లి ఆటతీరు నాకెంతో ఇష్టం

న్యూఢిల్లీ: టీమిండియా సారథి విరాట్ కోహ్లిపై ఆసీస్ మాజీ పేసర్ గ్లెన్ మెక్‌గ్రాత్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఆసీస్‌తో జరిగిన నాలుగో టెస్టు మూడో రోజు ఆటలో భాగంగా టీమిండియా ఆటగాళ్లు మెక్‌గ్రాత్ ఫౌండేషన్‌కు సహాయం చేసేందుకు గులాబీ రంగు గ్లౌజులు, క్యాప్‌లు ధరించి మైదానంలోకి అడుగుపెట్టారు. ఈ ఫౌండేషన్‌కు నిధుల సేకరణకు గానూ ఆరోజును పింక్ డేగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోహ్లిసేన కూడా మద్దతు తెలిపింది. దీంతో కోహ్లికి మెక్‌గ్రాత్ ధన్యవాదాలు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గులాబీ రంగు టోపీలు, గ్లౌజులు ధరించి వచ్చిన విరాట్ కోహ్లికి, అతడి జట్టుకు ధన్యవాదాలు. మీవల్లే మేం నిర్వహించిన పింక్ డేకి నిజమైన కళ వచ్చింది. మీరు అద్భుతమైన సందేశాన్నిచ్చారు. కోహ్లికి ప్రత్యేక ధన్యవాదాలు. ఇక ఆట విషయానికొస్తే కోహ్లి ఆటతీరు నాకెంతో ఇష్టం. అతడు దూకుడుగానే ఉంటాడు. కోహ్లిలో ఎంతో మానవత్వం ఉంది. జట్టును సారథిలా కాకుండా సాటి మనిషిలా నడిపించే వాడే నిజమైన సారథి. కోహ్లిలో అలాంటి ప్రత్యేకతను నేను చూశాను. మైదానంలోనే కాదు బయట కూడా కోహ్లి వ్యక్తిత్వాన్ని నేను గమనించాను. గొప్పదనానికి కోహ్లి ప్రతీక. కోహ్లి మైదానంలో ఎలా ఉంటాడో బయట కూడా అలాగే ఉంటాడు. సారథనేవాడు అలాగే ఉండాలి. నాకు ప్రత్యేకంగా అతనంటే ఎంతో అభిమానం ఉంది అని చెప్పుకొచ్చాడు.

దారులు మూసేసిన పంత్



ముంబయి: టీమిండియా మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ టెస్టులకు వీడ్కోలు పలకగానే వృద్ధిమాన్ సాహా జట్టుకు ఎంపికయ్యాడు. చక్కని కీపింగ్, బ్యాటింగ్‌తో అలరించాడు. అడపా దడపా అర్ధశతకాలు సాధించాడు. కొన్ని కీలక సమయాల్లో అండగా ఉన్నాడు. అతడు గాయపడటంతో యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్ జట్టులోకి వచ్చాడు. దినేశ్ కార్తీక్, పార్థివ్ పటేల్‌కు పెద్దగా అవకాశాలు రాలేదు. అందివచ్చిన అవకాశాన్ని పంత్ రెండు చేతులా ఒడిసిపట్టాడు. ఇంగ్లాండ్‌లో శతకం బాదేశాడు. వెస్టిండీస్‌పై రెండు సార్లు 92 స్కోర్ల వద్ద ఔటయ్యాడు. తాజాగా ఆస్ట్రేలియాలో చక్కగా రాణించాడు. సిడ్నీ టెస్టులో ఏకంగా 150 పైచిలుకు పరుగులతో అజేయంగా నిలిచాడు. శస్త్రచికిత్స తర్వాత సాహా కోలుకుంటే అతడి పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. దాదావు అతడి తలుపులు మూసుకుపోయినట్టే అని మాజీ సారథి అనిల్ కుంబ్లే అభిప్రాయపడుతున్నాడు. సాహాది దురదృష్టం. భారత్ విదేశాల్లో పర్యటిస్తున్న సమయంలో గాయపడ్డాడు. అలాంటప్పుడు గాయపడడం మంచిది కాదు. అతడు ఒక్క ఫార్మాటే ఆడతాడు. మంచి కీపర్. ప్రపంచంలోనే అత్యుత్తమం. బ్యాటింగ్‌లోనూ రాణించాడు. అయితే పంత్ తన అవకాశాన్ని రెండు చేతులా అందివుచ్చుకున్నాడు. కీపింగ్‌తోనే కాదు పరుగుల వరద పారించాడు.

అతడి కీపింగ్ ఇంకా మెరుగుపడాలన్నది నిజమే. అతనింకా యువకుడు. మెరుగ య్యేందుకు ఎన్నో అవకాశాలు న్నాయి. అతడి బ్యాటింగ్ మాత్రం చాలా బాగుంది. సాహా తిరిగి జట్టు లోకి రావడం చాలా కష్టం. జట్టులో అతడు భాగమైనా పంత్ ముందుంటాడు అని కుంబ్లే విశ్లేషించాడు.

ఎవరికీ గ్యారెంటీ లేదు: రోహిత్ శర్మ

సిడ్నీ: ఆస్ట్రేలియాపై టెస్ట్ సిరీస్‌లో చరిత్రాత్మక విజయం తర్వాత టీం ఇండియా ఆతిథ్య జట్టుతో జరిగే వన్డే సిరీస్ కోసం సిద్ధపడుతోంది. ఇప్పటికే ఇందుకోసం భారత ఆటగాళ్లు ప్రాక్టీస్ కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా జట్టు వైస్ కెప్టెన్ రోహిత్ శర్మ మీడియాతో ముచ్చటించాడు. 2019 క్రికెట్ వరల్డ్ కప్‌లో పాల్గొనే జట్టు గురించి ఇప్పుడే ఎటువంటి స్పష్టత ఇవ్వలేమని రోహిత్ తెలిపాడు. ప్రపంచకప్ కంటే ముందు మేం 13 వన్డేలు ఆడుతున్నాం. నాకు తెలిసి ప్రపంచకప్ వరకూ ఇదే జట్టు కొనసాగుతుంది. ప్రపంచకప్‌కి వెళ్లే జట్టులోనూ ఒకటి రెండు మార్పులు ఉండొచ్చు. కానీ ఇప్పుడున్న ప్రతీ ఒక్కరు జట్టులో ఉంటారని నేను హామీ ఇవ్వలేను. అప్పటి ఆటగాళ్ల ఫామ్ని బట్టి వాళ్లు ఇంగ్లండ్‌కి వస్తారు అని రోహిత్ అన్నాడు. ఇక టీంలో మాజీ కెప్టెన్ ధోనీ చోటు గురించి రోహిత్ మాట్లాడుతూ.. అతను జట్టులో ఉంటే అది మాకు ఉపయోగమే. లో ఆర్డర్‌లో అతని బ్యాటింగ్ కూడా ముఖ్యమే. ముఖ్యంగా ఫినిషింగ్.. అతను చాలా ఆటలు ఫినిష్ చేశాడు. అతని పాత్ర ఎంతో ముఖ్యం. ధోనీ లాంటి వ్యక్తి స్టంప్స్ వెనుక ఉంటే.. జట్టకు చాలా భారం తగ్గుతుంది. శ్రీలంక పర్యటన నుంచి మేం మంచిగా ఆడుతున్నాం అంటే కారణం ధోనీనే. మధ్య ఓవర్లలో అతను సలహాలు ఇస్తాడు. కెప్టెన్‌కి కూడా అతను సలహాలు ఇస్తుంటాడు అని రోహిత్ తెలిపాడు.

కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ ముస్తాబు

- సకల ఏర్పాట్లు పూర్తిచేసిన యోగి సర్కార్
- స్టార్ హొటల్స్‌ని తలపించేలా టెంట్ సిటీ
- 1.25లక్షల టాయిలెట్లు, 11 తాత్కాలిక ఆసుపత్రులు
- 24వేల మంది పారామిలిటరీ బలగాలతో భద్రత కట్టుదిట్టం



ప్రయాగ్‌రాజ్: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ అర్ధ కుంభమేళాకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మకర సంక్రాంతి నుంచి మహా శివరాత్రి వరకు సాగే ఈ కుంభమేళాకు కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేశారు. జనవరి 15 నుంచి మార్చి 4 వరకు జరిగే ఈ అర్ధ కుంభమేళాలో సాధారణ భక్తులతోపాటు వీఐపీలు, వీవీఐపీలు, ఎన్నారైల కోసం వేర్వేరుగా ఏర్పాట్లు చేసినట్లు ఉత్తరప్రదేశ్ సర్కారు ప్రకటించింది. అలహాబాద్‌ను పేరును ప్రయాగ్‌రాజ్‌గా మార్చిన తర్వాత జరిగే తొలి అర్ధ కుంభమేళా ఇదే. దీంతో యోగి ఆదిత్యనాథ్ సర్కారు కూడా ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేసింది. ఈ వేడుకలకు పూర్తిగా కార్పొరేట్ కళను అద్దింది. గంగ, యమున నది ఒడ్డున 100 హెక్టార్ల స్థలంలో అత్యంత ఆధునిక సౌకర్యాలతో టెంట్ సిటీని నిర్మించింది. 250 కిలోమీటర్ల పొడవైన రోడ్లు, 22 తాత్కాలిక వంతెనలు, 40 వేల ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసింది. ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్లు వెలిశాయి. కుంభమేళా భక్తులకు అసౌకర్యం తలెత్తకుండా 1.25 లక్షల టాయిలెట్స్‌ను నిర్మించారు. కుంభమేళా జరిగే ప్రాంతం పరిశుభ్రంగా ఉండటం కోసం 20వేల చెత్తడబ్బాలను ఏర్పాటు చేశారు. ఈ పండుగను అవురూపమైన సాంస్కృతిక వారసత్వ ప్రతీకగా ఇప్పటికే యునెస్కో గుర్తించింది. దేశవ్యాప్తంగా 6 లక్షల గ్రామాలున్నాయని.. ఈ గ్రామాల నుంచి కనీసం ఒక్కొక్కరైనా ఈసారి అర్ధ కుంభమేళాకు హాజరవ్వాలని యోగి సర్కార్ పిలుపునిచ్చింది. మొత్తంగా 71 దేశాల ప్రభుత్వ ప్రతినిధులు ఇప్పటికే త్రివేణి సంగమాన్ని సందర్శించి గంగానదీ తీరంలో తమ దేశాల జెండాలను ఎగురవేశారు. పుణ్యస్నానాలు ఆచరించడానికి వచ్చే భక్తులే కాకుండా, పర్యాటకుల్ని కూడా ఆకర్షించేలా ఫైవ్ స్టార్ హోటల్స్ ఉండే సదుపాయాలతో 2 వేల గుడారాలను ఏర్పాటు చేశారు. ఎన్నారైలు బస చేయడానికి విల్లాలు, మధ్యతరగతి వారికి కాటేజీలు, సామాన్య భక్తుల కోసం డార్మెటరీలు ఇలా అన్ని తరగతుల వారు బస చేసేలా టెంట్ సిటీని రూపొందించారు. ప్రతీ పన్నెండేళ్లకు ఒకసారి భక్తులంతా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించే పుణ్య కార్యక్రమమిది. కుంభరాశిలో ఈ ఉత్సవం జరుగుతుంది. అందుకే దీనిని కుంభమేళా అని పిలుస్తారు. ప్రతీమూడేళ్లకి ఒకసారి హరిద్వార్, ప్రయాగరాజ్, ఉజ్జయిని, నాసిక్‌లలో కుంభమేళా జరుగుతుంది. అంటే పన్నెండేళ్లకి ఒకసారి ఒక్కో పట్టణంలో నిర్వహించడానికి అవకాశం వస్తుంది. ఆరేళ్లకోసారి జరిగే వేడుకని అర్ధ కుంభమేళా అని, పన్నెండేళ్లకు ఒకసారి జరిగే ఉత్సవాన్ని పూర్ణ కుంభమేళా అని, 144 ఏళ్లకు ఒకసారి జరిగే వేడుకల్ని మహా కుంభమేళా అని పిలుస్తారు. సూర్యుడు, బృహస్పతుల గతుల ఆధారంగా ఈ వేడుకలు నిర్వహిస్తారు. మేషరాశిలో బృహస్పతి, మాఘమాసంలో మకరరాశిలోకి సూర్యుడు, చంద్రుడు ప్రవేశించినప్పుడు ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా జరుగుతుంది. ఇప్పుడు నిర్వహిస్తున్నది ఆరేళ్లకి ఒకసారి జరిగే అర్ధ కుంభమేళా. కుంభమేళా జరిగే సమయంలో మకర సంక్రాంతి, మాఘ పుష్య పౌర్ణమి, మహాశివరాత్రి వంటి పర్వదినాల్లో గంగ, యమున, సరస్వతి సంగమించే త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తే సర్వపాపాలు తొలగిపోతాయని, పునర్జన్మ ఉండదని భక్తుల విశ్వాసం. సంక్రాంతి, వసంత పంచమి, మాఘ పౌర్ణమి, మహాశివరాత్రి వంటి కొన్ని ప్రత్యేకమైన దినాల్లోనే భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తారు. కుంభమేళా కోసం వచ్చే భక్తులు బస చేయడం కోసం ఇంద్రప్రస్థం, కల్పవృక్ష, కుంభ కాన్వాస్, వేదిక్ టెంట్‌సిటీ పేరుతో గుడారాలు నిర్మించారు. ఇంద్రప్రస్థం విల్లాలో ఒక రాత్రి బసకే రూ.40 వేలు వసూలు చేయనున్నారు. రెండు బెడ్‌రూమ్‌లు, ఒక లివింగ్ రూమ్, అటాచ్డ్ బాత్‌రూం సౌకర్యం ఉండే ఈ విల్లాల నుంచి గంగానది అందాలను వీక్షించవచ్చు. ఈ టెంట్ సిటీలో 200 లగ్జరీ టెంట్స్, 250 డీలక్స్ టెంట్స్ కూడా ఉన్నాయి. లగ్జరీ టెంట్స్‌లో ఒక రాత్రి బసకి రూ.16వేలు, డీలక్స్ టెంట్స్ రూ.12 వేలు వసూలు చేస్తారు. ఇక డార్మెటరీల్లో 650 రూపాయల నుంచి ఉన్నాయి. ప్రతీరోజూ లక్షల్లో భక్తులు వస్తారు కాబట్టి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. 1,150 సీసీకెమెరాలు, 40 పోలీసు స్టేషన్లు, 62 పోలీసు పోస్టులు ఏర్పాటు చేశారు. 22,000 24,000 మంది పారామిలటరీ జవాన్లు పహారా కాస్తారు. భక్తులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చినా.. ఇబ్బందులు ఎదురుకాకుండా 11 తాత్కాలిక ఆసుపత్రులు నిర్మించారు. 100 పడకల ఆసుపత్రి, 30 పడకల ఆసుపత్రులు ఇందులో ఉన్నాయి. 170 మంది వైద్యులు, 100మంది నర్సులు సేవలందిస్తారు. 100 అంబులెన్స్‌లు, 4 ఎయిర్ అంబులెన్స్‌లు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. పర్యాటకరంగాన్ని ప్రోత్సహించేందుకు యోగి సర్కార్ ఈసారి కుంభమేళాలో ప్రత్యేకంగా పడవ ప్రయాణాన్ని ఏర్పాటు చేసింది. కాశీ నుంచి త్రివేణీ సంగమానికి భక్తులు పడవల్లోనే చేరుకోవచ్చు. గంగానదీ అందాలను ఆస్వాదిస్తూ 60 కిలోమీటర్ల దూరాన్ని గంటలోపే చేరుకోవచ్చు. ఇందుకోసం గంటకి 80 కిలోమీటర్ల వేగంతో నడిచే ఎయిర్‌బోట్లను ఏర్పాటు చేసింది. ఈ పడవల కోసం కాశీలో కాళీఘాట్, సరస్వతి ఘాట్, నైని బ్రిడ్జ్, సుజావన్ ఘాట్‌లను సిద్ధం చేసింది. సీఎల్ కస్తూర్బా, ఎస్ఎల్ కమ్లా అనే పెద్ద పడవలతో పాటు భక్తు ల రద్దీని బట్టి పలు చిన్న పడవలు రెండు పుణ్యక్షేత్రాల మధ్య తిరుగుతాయి.









PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044